సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

సంపుటి: 10
సంచిక: 356

పేజీలు: 16+4+20+40 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹6.00

SUNDAY Special ఆదివారం 18-3-2018

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రతి రైతూ పట్టణ ప్రాంత వ్యక్తితో సమానంగా ఆదాయం పొందాలన్నదే నా అభిమతం'





కోట్ల మెదళ్లను కదిలించిన ఒక్కగళం

కోట్లాది మందిని ఉద్యమ పథాన నడిపిస్తూ... లక్షలాది మంది నిరుద్యోగుల్లో విశ్వాసం నింపుతూ..

హోదా నినాదాన్ని సజీవంగా ఉంచిన ఒకే ఒక్కడు.. పాలకులు కాదన్నా పట్టువదలని విక్రమార్కుడు..

అందరినోటా ప్రత్యేక హోదా మాట పలికిస్తున్న జగన్మోహనుడు

2 లో

రైతన్న ముఖంలో చిరునవ్వే లక్ష్యం

రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

- వైఎస్సార్ జయంతిని రైతు దినోత్సవంగా జరిపేలా గొప్ప పాలన అందిస్తాం
- వైఎస్సార్ బీమాతో రైతులకు అండ
- పెట్టుబడి నిధితో రైతులకు సాయం
- నాలుగేళ్లలో చంద్రబాబుకు తోడుగా వచ్చింది కరువే..

6 లో

టీడీపీపై ఎక్కడా తగ్గొద్దు

బీజేపీ రాష్ట్ర నేతలకు అమిత్ షా ఆదేశం



- కేంద్రంపై జరుగుతున్న విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- హోదాపై మాటమార్చిన చంద్రబాబును తూర్పారపట్టండి
- మాటకు మాట.. విమర్శలకు ప్రతివిమర్శలు
- టీడీపీ మన మిత్రపక్షం కాదు.. ప్రతిపక్షం
- రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

2 లో

అధికారం కోసం నాటకాలు



కాంగ్రెస్ ప్లీనరీలో ప్రసంగిస్తున్న రాహుల్ గాంధీ

- కాంగ్రెస్ ప్లీనరీలో ప్రధాని మోదీపై నిప్పులు చెరిగిన సోనియా గాంధీ
- ప్రధాని తీరుపై ప్రజలు విసిగిపోయారు
- వారు ద్వేషాన్ని పెంచితే.. మేం ప్రేమను పంచుతాం: రాహుల్ గాంధీ

- వివరాలు 8లో



సాగు ఖర్చులన్నీ పెట్టుబడి కిందకే

దానికి ఒకటిన్నర రెట్లు ఉండేలా మద్దతు ధర నిర్ణయిస్తాం: మోదీ

- మండీలు–మార్కెట్ కమిటీల అనుసంధానానికి కృషి చేస్తామని హామీ
- ఢిల్లీలో కృషి ఉన్నతి మేళాలో ప్రసంగం

8 లో

నలుగురిని మింగిన సెప్టిక్ ట్యాంకు

- విశాఖ జిల్లా ఉపమాకలో ఘటన
- వ్యర్థాలు, విషవాయువుల కారణంగా మృత్యువాత

15 లో

● రాష్ట్ర ప్రజలు ప్రత్యేక హోదా కావాలని అడుగుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్యాకేజీ అంటూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని సీపీఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. శనివారం ఒంగోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లు బీజేపీతో చెట్టాపట్టాలేసుకొని తిరిగిన చంద్రబాబు ప్రత్యేక హోదాపై ప్రజాగ్రహాన్ని చూసి ప్యాకేజీ లేదు, హోదా లేదంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.

బీటీ కాటన్ విత్తనాల ధర తగ్గింపు

- 450 గ్రాముల ప్యాకెట్ ధర రూ.740
- వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి అమలు

సాక్షి, అమరావతి: జన్యు మార్పిడి బాసిల్లస్ తురెన్‌జెనిసిస్ (బీటీ) పత్తి విత్తనాల ధరను తగ్గించాలని కేంద్ర వ్యవసాయ శాఖ నిర్ణయించింది. 450 గ్రాముల విత్తనాల ప్యాకెట్‌పై రూ.60 వరకు తగ్గనుంది. ప్రస్తుతం ఉన్న రూ.800 ప్యాకెట్ ధరను రూ.740లకే విక్రయించాలని దేశీయ విత్తన కంపెనీలను ఆదేశించనుంది. అదే సమయంలో దేశీయ విత్తన కంపెనీలు– జన్యు మార్పిడి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే మైకో మోన్‌శాంటో బయోటెక్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు చెల్లించే రాయల్టీని సైతం రూ.10 తగ్గించింది. ప్రస్తుతం ఈ రాయల్టీ రూ.49గా ఉంది. కొత్త ధరలు వచ్చే జూన్‌లో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్ నుంచి అమల్లోకి వస్తాయి. 2002లో కేంద్రం జన్యు మార్పిడి బీటీ కాటన్ సాగుకు అనుమతి ఇచ్చింది. బోల్‌గార్డ్ 1, 2ల పేరిట దేశంలో ఈ విత్తనాలు అమ్ముడవుతున్నాయి. బోల్‌గార్డ్–1 ప్యాకెట్ ధర ప్రస్తుతం రూ.635లుగా ఉంది. బోల్‌గార్డ్–2 ధరను ప్యాకెట్‌కు రూ.60 తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది.

ఏపీలో పరిస్థితి ఇలా: రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లాల్లో సుమారు రెండు లక్షల మంది రైతులు పత్తిని సాగు చేస్తున్నారు. దాదాపు 60 లక్షల ప్యాకెట్లు అమ్ముడవుతున్నాయని అంచనా. బోల్‌గార్డ్ రెండో రకం సైతం చీడపీడల బారిన పడుతుండడంతో రైతులు బీ–3 పేరిట మార్కెట్‌లో అనధికారంగా లభిస్తున్న విత్తనాలను సాగు చేశారు. ఈ విత్తనాలు కలుపును తట్టుకోవడమే కాకుండా చీడపీడలను దరిచేరనివ్వవని కంపెనీలు ప్రచారం చేయడంతో రైతులు వీటిని అధిక ధరలకు కొనుగోలు చేసి చేతులు కాల్చుకున్నారు. ఈ విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఓ కమిటీని నియమించి తూతూ మంత్రంగా ఒకట్రెండు కంపెనీలపై చర్యలకు శ్రీకారం చుట్టింది.

‘ఉపాధి’కి రూ.6,500 కోట్లు అవసరం

కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం

సాక్షి, అమరావతి: వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం అమలుకు రూ.6,500 కోట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రతిపాదనలు పంపారు. ఈ ఏడాది ఏప్రిల్ 1న నుంచి 2019 మార్చి మధ్య కాలంలో రాష్ట్రంలో 22 కోట్ల పనిదినాల పాటు కూలీలకు పనులు కల్పించడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇందుకు రూ.7,216 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రం ఆమోదిస్తే రాష్ట్రంలో పథకం అమలుకయ్యే మొత్తం ఖర్చులో 90 శాతం కేంద్రమే భరించాల్సి ఉంటుంది. ఈ మేరకు రాష్ట్రానికి రూ.6,500 కోట్లను కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉంటుంది. కాగా, 2017–18 ఆర్థిక ఏడాదికి దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.48 వేల కోట్లు ప్రతిపాదించి, ఇప్పటివరకు రూ.52 వేల ఖర్చు పెట్టింది. అందులో మనరాష్ట్రానికి ఇప్పటివరకు ఉపాధి పథకం అమలుకే రూ.5,288 కోట్లు ఇచ్చింది. అయితే, వచ్చే ఆర్థిక ఏడాదికి కేంద్రం దేశవ్యాప్తంగా ఉపాధి పథకం అమలుకు కేవలం రూ.55 వేల కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదించిన నేపథ్యంలో రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయిస్తుందన్న దానిపై అధికారులు స్పష్టత ఇవ్వలేకపోతున్నారు.

సాక్షి

ఆదివారం I మార్చి I 18 I 2018
www.sakshi.com

యోగి ఆదిత్యనాథ్ (యూపీ సీఎం)

రాయని డైరీ 4

మాధవ్ శింగరాజు

మార్చి 14 నుంచి మోదీజీ లైన్‌లోకి రావడం లేదు! గోరఖ్‌పూర్ సీటు పోయిన రోజది. "పోతే పోయిందిలే ఆదిత్యా.. బాధపడకు" అంటాడని చూశాను. అనలేదు! వెంటనే అమిత్ షాకి చేశాను. ఆయనా ఎత్తలేదు! ఇద్దరూ పక్కపక్కనే ఉండి ఉంటారు.

మోదీజీకి ఫోన్ చేసినప్పుడు.. 'ఎవరు చేస్తున్నారో చూడు' అని, ఫోన్‌ని అమిత్ షాకి చూపించి ఉంటారు మోదీజీ. వెంటనే అమిత్ షా కూడా మోదీజీకి తన ఫోన్ చూపించి ఉంటారు.. 'ఇదిగో.. నాక్కూడా చేస్తున్నాడు' అని! ఇద్దరూ పక్కపక్కనే లేకపోతే కనీసం అమిత్‌షా అయినా నా ఫోన్ లిఫ్ట్ చేసేవారేమో!

ఓడిపోయిన రోజు అమిత్ షానే నాకు ఫోన్ చేశారు! "ఇప్పట్లో మోదీజీకి కాల్ చెయ్యకు" అన్నారు! "మీకు చెయ్యొచ్చా అమిత్‌జీ" అన్నాను. "నేనూ, మోదీజీ వేర్వేరు అనుకుంటే చెయ్యొచ్చు" అన్నారు.

"సారీ అమిత్‌జీ" అన్నాను.

"దేనికి 'సారీ' యోగీ.. గెలవలేకపోయినందుకా?!" అన్నారు.

"కాదు అమిత్‌జీ.. మీరూ, మోదీజీ ఒకటి కాదు అనే అర్థం వచ్చేలా 'మీకు ఫోన్ చెయ్యొచ్చా?' అని



నేను అడిగినందుకు" అన్నాను.

"అంటే.. ఓడిపోయినందుకు నువ్వు సారీ చెప్పడం లేదా యోగీ" అన్నారు.

అమిత్ షా మంచి మూడ్‌లో ఉన్నట్లు అర్థమైంది. నాలుగేళ్లుగా చూస్తున్నాను ఆయన్ని. ఎప్పుడూ గెలవని చోట గెలిస్తే డల్‌గా ఉంటాడు. ఎప్పుడూ ఓడిపోని చోట ఓడిపోతే మంచి ఊపులో ఉంటాడు!

"సారీ అమిత్‌జీ" అన్నాను.

"దేనికి సారీ యోగీ? అన్నారు.

"ఓడిపోయినందుకే అమిత్‌జీ" అన్నాను.

"ఓడిపోయినందుకు సారీ చెబుతున్నావా యోగీ! గెలవలేకపోయినందుకు సారీ చెప్పాలనిపించడం లేదా?" అని ఫోన్ పెట్టేశారు! మళ్లీ చేసినా ఎత్తలేదు.

నాలుగు రోజులుగా చేస్తూనే ఉన్నాను. మోదీజీ ఎత్తట్లేదు. అమిత్ షా ఎత్తట్లేదు. ఎత్తకపోవడం కాదు. ఎంగేజ్ వస్తోంది. మోదీజీ ఫోన్ ఎంగేజ్. అమిత్ షా ఫోన్ ఎంగేజ్. ఎత్తకుండా ఉండటానికి ఎంగేజ్‌లో పెట్టుకునే ఆప్షన్ ఏదో ఉన్నట్లుంది!

ఈ రోజు మార్చి 18. మోదీజీ నన్ను సీఎంని చేసిన రోజు. రేపు మార్చి 19. గవర్నర్ చేత మోదీజీ నాకు ప్రమాణస్వీకారం చేయించిన రోజు. థ్యాంక్స్ చెప్దామంటే చాన్స్ ఇవ్వడం లేదు మోదీజీ, అమిత్ షా.

కేశవ్ ప్రసాద్‌కి ఫోన్ చేశాను. ఎంగేజ్! దినేశ్ శర్మకి ఫోన్ చేశాను. ఎంగేజ్! ఇద్దరూ నా డిప్యూటీలు.

"ఎవరితో మాట్లాడుతున్నారయ్యా ఇంతసేపు!" అని అడిగాను లైన్‌లోకి వచ్చినప్పుడు.

"మోదీజీ లైన్‌లో ఉన్నారు ఆదిత్యాజీ" అన్నారు!

కేశవ్ ప్రసాద్ అదే మాట చెప్పాడు. దినేశ్ శర్మా అదే మాట చెప్పాడు!

చక్రబంధంలో చంద్రబాబు

త్రికాలమ్



కె. రామచంద్రమూర్తి

నేషనల్ డెమొక్రాటిక్ అలయెన్స్ (ఎన్‌డీఏ) నుంచి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) అత్యంత లాఘవంగా వైదొలిగిన తీరు బీజేపీ అగ్రనేతలకు ఆశ్చర్యం కలిగించి ఉండవచ్చు. తెలుగువారికి, ముఖ్యంగా నారా చంద్రబాబునాయుడి రాజకీయాలను నలభై సంవత్సరాలుగా గమనిస్తున్నవారికి, ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించ లేదు. రాజకీయాలలో విజయాలు సాధించేందుకే నాయకులందరూ శ్రమిస్తారు. పోటీ రాజకీయంలో, అదను చూసి ప్రత్యర్థిని దెబ్బ తీయడంలో, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విధానాలూ, వ్యూహాలూ, నిర్ణయాలూ మార్చుకొని వేగంగా పావులు కదపడంలో ఆరితేరినవారు కొందరే ఉంటారు. వారిలో అగ్రగణ్యుడు చంద్రబాబు. అవకాశవాదం, తెగింపు, స్వోత్కర్ష, అసత్యాలను పదేపదే వల్లించడం, తనకు అనుకూలంగా ప్రచారం చేయించుకొని విజయం సాధించడం టీడీపీ అధినేతలో ప్రస్ఫుటంగా కనిపించే లక్షణాలు. ఈ క్రీడలో రాజకీయ విలువలకూ, నైతిక విలువలకూ స్థానం లేదు.

నలభై ఏళ్ళ కిందట కాంగ్రెస్ (ఐ) టిక్కెట్టు ఇప్పించిన రాజగోపాలనాయుడూ, అమరనాథరెడ్డి దగ్గరి నుంచీ, పిల్లనిచ్చిన ఎన్‌టి రామారావు, అంజయ్య మంత్రివర్గంలో స్థానం సంపాదించడానికి తోడ్పడిన వైఎస్ రాజశేఖర రెడ్డి, 1999లో కార్గిల్ యుద్ధానంతర సానుకూల పవనాల ఫలితంగా ఎన్నికలలో గెలిచేందుకు సహకరించిన అటల్ బిహారీ వాజ్‌పేయి–లాల్‌కృష్ణ అడ్వాణీ ద్వయం, 2014లో టీడీపీ విజయానికి స్వీయ ప్రాబల్యంతో సాయపడిన నరేంద్ర మోదీ అందరూ చంద్రబాబు దృష్టిలో తిరస్కృతులే. అవసరం ఉన్నంతవరకూ ఉపయోగించుకున్నారు. అక్కర తీరిన తర్వాత తెగతెంపులు చేసుకున్నారు. ఇందులో సెంటిమెంటుకు తావు లేదు. అవకాశవాద రాజకీయాలలో ఇది అనివార్యం. నిష్కర్షగా ఉండాలి. గెలుపు కోసం ఏమి చేయడం అవసరమో అదే చేయాలి. చంద్రబాబులో కనిపిస్తున్న కొన్ని లక్షణాలు నరేంద్ర మోదీలో సైతం కనిపిస్తాయి. మార్గం కంటే లక్ష్య సాధన ప్రధానం.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ప్రత్యేక హోదా ప్రభంజనం వీస్తోంది. ఈ పెనుగాలులను సృష్టించిన వ్యక్తి వైఎస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ప్రత్యేక హోదా కావాలంటూ జగన్‌మోహన్‌రెడ్డి నిరసన ప్రకటించినప్పుడూ, నిరశన దీక్ష చేపట్టినప్పుడు, యువభేరి సమావేశాలలో ప్రసంగాలు చేసినప్పుడూ, పాదయాత్రలో జరిగిన సభలకు హాజరైన జనసందోహాలను ఉద్దేశించి ఉపన్యసించినప్పుడూ ప్రజలలో చైతన్యం రగిలింది. జగన్‌మోహన్‌రెడ్డి, వామపక్ష నాయకులూ, ఉద్యమసంస్థల నేతలూ ప్రత్యేక హోదా ఆవశ్యకతను నొక్కి వక్కాణిస్తూ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్న సమయంలో చంద్రబాబు మోదీ భజన చేస్తున్నారు. ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానంటూ ప్రకటించిన కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీని ఆకాశానికి ఎత్తి పొగడ్తల్లో ముంచెత్తారు. దాన్ని సుసాధ్యం చేసిన నాటి కేంద్రమంత్రి, నేటి ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడికి సన్మానం చేశారు. తాను ఏమి చేసినా ప్రజలను ఒప్పించగలననే ఆత్మవిశ్వాసంతో బాబు ప్రత్యేక హోదా బదులు ప్యాకేజీకి అంగీకరించారు. మీడియా, సామాజిక శక్తులూ, పార్టీ సహచరులూ, కార్యకర్తల ప్రచారం ద్వారా ప్రజలను నమ్మించే శక్తియుక్తులు (మార్కెటింగ్ స్కిల్స్) తనకు దండిగా ఉన్నాయని ఆయన 1995 ఆగస్టులోనే నిరూపించారు. అయితే, రాజకీయాలు ఎప్పటికీ ఒకే రకంగా ఉండవు. అన్ని శక్తులూ అన్ని వేళలా పనిచేయవు. ప్రత్యర్థులు మారుతుంటారు. వ్యూహాలు మారుతుంటాయి. క్షేత్ర వాస్తవికతను చప్పున గ్రహించి అందుకు తగిన చర్యలు వేగంగా తీసుకునే శక్తి వయసు పెరిగిన కొద్దీ ఎంతోకొంత మందగిస్తుంది. ఎన్‌టిఆర్‌ను గద్దె దించి తొమ్మిదేళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకీ, ప్రతిపక్ష నాయకుడిగా పదేళ్ళు పనిచేసిన వ్యక్తికీ తేడా ఉంది. 34 ఏళ్ళ క్రితం టీడీపీ శాసనసభ్యుల శిబిరాలు నిర్వహించి నాదెండ్ల భాస్కరరావు ఆట కట్టించిన బాబుకూ, 23 సంవత్సరాల కిందట అత్యంత ఉత్కంఠ భరితమైన రాజకీయ విన్యాసాలతో ఎన్‌టిఆర్‌ను పదవీచ్యుతుడిని చేసిన గుండెలు తీసిన బంటుకీ, 2014 నుంచి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తికీ అంతరం ఉంది. కడచిన ఆరుమాసాలుగా బాబు వ్యవహరిస్తున్న తీరు ఆయనను ఎరిగిన అనేకమందికి విస్తుకొల్పుతున్నది. ఇదివరకటి వేగం లేదు. ఏకాగ్ర చిత్తం లేదు. సమయస్ఫూర్తి లేదు. కుశాగ్రబుద్ధి లేదు. రణ కౌశలం లేదు. విల్లు సంధించే సమయంలో చేయి వణుకుతోంది. బాణం గురి తప్పుతోంది.

ఏమున్నది గర్వకారణం?

అయిదేళ్ళలో సాధించిన ఘనకార్యాలను చూపి మరో అయిదేళ్ళు తన పార్టీని ఎన్నుకోమని ప్రజలను కోరాలని అందరి కంటే ఎక్కువగా బాబుకు తెలుసు. కానీ గత నాలుగేళ్ళలో సాధించింది ఒక్కటీ లేదు. రాజధాని నిర్మాణం ఇంకా డిజైన్ల దశ దాటలేదు. పోలవరం స్వప్న సాకారం కాలేదు. రైల్వే జోన్ దరిదాపులలో లేదు. కడపలో స్టీలు ఫ్యాక్టరీ లేదు. పట్టిసీమ వంటి వ్యర్థమైన ప్రాజెక్టులూ, తాత్కాలిక శాసనసభా ప్రాంగణం, సచివాలయం మినహా ఏమున్నది? ప్రత్యేక విమానంలో ఎన్ని దేశాలు పర్యటించి వచ్చినా, ఎన్ని సదస్సులు నిర్వహించినా, ఎంత హడావిడి చేసినా ఏమిటి ప్రయోజనం? ఎన్ని పరిశ్రమలు ప్రారంభమైనాయి, ఎంతమందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నది ముఖ్యం. మన అభివృద్ధి రేటు 12 శాతం అని ఊదరకొట్టినా, వ్యాపారం చేయడంలో సౌలభ్యం కలిగిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉన్నదంటూ పదేపదే చెప్పుకున్నా, ఇతరులతో చెప్పించినా ప్రజలకు అర్థం కాదు. స్వానుభవం మాత్రమే వారికి అర్థం అవుతుంది. తనకంటే సీనియర్లు కరుణానిధీ, అడ్వాణీ, ములాయం వంటి నేతలు అనేక మంది ఉన్నారని ఎన్నిసార్లు చెప్పినా తానే సీనియర్‌ని అంటూ పదేపదే చెప్పుకోవడం వల్ల అబద్ధం నిజం అవుతుందా? తాము చదివిన దానికీ, చూసినదానికీ తమ అనుభవానికీ మధ్య సామీప్యం ఉంటేనే ప్రజలు విశ్వసిస్తారు. కేవలం మీడియా ప్రోత్సాహం సరిపోదనీ, ప్రజల సానుకూలత అత్యవసరమనీ దేశంలో 66 సంవత్సరాలుగా జరుగుతున్న ఎన్నికలు ప్రతిసారీ నిరూపించాయి. ప్రజలలో సానుకూలత లేకపోగా ఆగ్రహం ఉన్నదని జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా జరుగుతున్న సభలకు హాజరు అవుతున్న ప్రజల సంఖ్య, వారి హావభావాలు స్పష్టం చేస్తున్నాయి. కాస్త ఆలస్యంగానైనా బాబు ఈ వాస్తవాన్ని గ్రహించారు. ప్రత్యేకహోదా రాబోయే ఎన్నికలలో బలమైన అస్త్రం కాబోతున్నదని గ్రహించారు. ఎన్‌డీఏ సర్కార్ చివరి బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ప్రత్యేకంగా కేటాయించకపోవడాన్ని అవకాశంగా తీసుకొని సంకీర్ణం నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. మునుపు అమలు చేసినంత వేగంగా ఈ నిర్ణయాన్ని అమలు చేయలేకపోయారు. ఏవేవో అనుమానాలూ, భయాలూ. ప్రత్యర్థుల పట్ల మోదీ, అమిత్‌షాల వ్యవహార శైలి ఎట్లా ఉంటుందో నాలుగేళ్ళుగా చూస్తూనే ఉన్నారు. కేంద్ర మాజీమంత్రి చిదంబరం తనయుడు కార్తీ ఎన్ని కష్టాలు పడుతున్నాడో గమనిస్తున్నారు. పైకి ఏమి బుకాయించినా తనకున్న విస్తృతమైన సంబంధాలను వినియోగించి, న్యాయవ్యవస్థలో 'నాట్ బిఫోర్'వంటి నిబంధనలు వాడుకొని అనేక కేసులలో స్టేలు సంపాదించిన బాబుకు భయసందేహాలు ఉండటం సహజం. అందుకే ఎన్‌డీఏ నుంచి నిష్క్రమించాలనే నిర్ణయం తీసుకోవడం కష్టతరమైనది. ఈ విషయం ఆలోచిస్తున్న సమయంలోనే ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ఎజెండా నిర్ణయించడం ప్రారంభించారు. ప్రత్యేక హోదా కోసం ఫలానా తేదీన అవిశ్వాస తీర్మానం పెడతామని ప్రకటించారు. కేంద్రం దిగిరాకపోతే తన పార్టీ లోక్‌సభ సభ్యులు ఏప్రిల్ 6న తమ పదవులకు రాజీనామా చేస్తారని చెప్పారు. అంతవరకూ ప్రత్యేకహోదా సంజీవిని కాదనీ, ఆ హోదా అనుభవిస్తున్న రాష్ట్రాలకు ఒరిగింది ఏమీ లేదనీ, ఉద్యమం చేస్తే పీడీ యాక్ట్ కింద జైల్లో పెడతామనీ హెచ్చిస్తూ వచ్చిన బాబు వెంటనే రూటు మార్చవలసిన అవసరాన్ని గుర్తించారు. మీడియా సహకారం ఎంత ఉన్నప్పటికీ, పవన్‌కల్యాణ్ ఎటువంటి పాత్ర పోషిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్ల ప్రజాగ్రహం వెల్లువెత్తుతున్నదని గ్రహించారు. ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్న నాయకుడిగా జగన్‌మోహన్‌రెడ్డికి గుర్తింపు, జనామోదం నానాటికీ పెరుగుతున్నాయని గమనించారు. అందుకే ప్రత్యేక ప్యాకేజీని తటాలున వదిలేసి ప్రత్యేక హోదా నినాదం అందుకున్నారు.

జగన్ పైచేయి

'మేము పెట్టే అవిశ్వాస తీర్మానాన్ని బలపరిచినా సరే, మీరు పెట్టే అవిశ్వాస తీర్మానానికి మా సహకారం కోరినా సరే' తాము సిద్ధమంటూ వైఎస్‌ఆర్‌సీపీ అధినేత ముందుకు రావడాన్ని చంద్రబాబు అర్థం చేసుకోవడంలో తటపటాయింపు కనిపించింది.




జగన్‌మోహన్‌రెడ్డికి పేరు రాకూడదనే ఉద్దేశంలో అదే డిమాండ్‌పై అశోక్‌గజపతిరాజునూ, సుజనాచౌదరినీ మంత్రిమండలి నుంచి రాజీనామా చేయించారు. అప్పటికీ స్పష్టత రాలేదు. ఎన్‌డీఏ నుంచి వైదొలగడం గురించి నిర్ణయం తీసుకోలేకపోయారు. వివిధ రాష్ట్రాల సభ్యులు తమ డిమాండ్ల సాధన కోసం పార్లమెంటులో నినాదాలు చేస్తూ సభాకార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్న కారణంగా బడ్జెట్ సమావేశాలను కుదించే అవకాశం ఉన్నట్టు అనుమానం రాగానే అవిశ్వాస తీర్మానాన్ని ముందే ప్రవేశపెట్టాలనే కీలక నిర్ణయం వైఎస్‌ఆర్‌సీపీ వేగంగా తీసుకున్నది. పార్టీ విప్ సుబ్బారెడ్డి నోటీసు అందజేశారు. అప్పటివరకూ ఎన్‌డీఏ భాగస్వామిగా ఉన్న టీడీపీ రాష్ట్ర ప్రయోజనాలకోసం ఎవరు పోరాడినా బలపర్చుతామనీ, వైఎస్‌ఆర్‌సీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తామనీ శాసనసభలో ప్రకటించారు. అంతలోనే నిర్ణయం మార్చుకొని తెల్లవారగానే పొలిట్‌బ్యూరో సభ్యులతో సమాలోచన జరిపినట్టు ప్రకటించారు. ఎన్‌డీఏ నుంచి తప్పుకుంటున్నట్టు శుక్రవారం ఉదయం గం. 9.30 కు ప్రకటించి ఒక్క నిమిషం తర్వాత మోదీ ప్రభుత్వంపైన అవిశ్వాస తీర్మానానికి తోట నరసింహం చేత నోటీసు ఇప్పించారు. ప్రత్యేక హోదా ఎందుకంటూ ప్రశ్నించిన వ్యక్తి అదే హోదా కావాలంటూ డిమాండ్ చేయడం, అవిశ్వాసం దండగ అంటూ ప్రబోధించిన నేత అదే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి ఆదరాబాదరాగా ఎన్‌డీఏ నుంచి తప్పుకోవడం ఎందుకు? ఈ నాలుగేళ్ళలో చంద్రబాబు తీసుకున్నన్ని పరస్పర విరుద్ధమైన నిర్ణయాలు ఆయన రాజకీయ జీవితం మొత్తంలో తీసుకోలేదు.

చరిత్ర మారదు

నాలుగేళ్ళు బీజేపీతో అంటకాగి, ఎన్‌డీఏ నుంచి వైదొలిగిన క్షణం నుంచి చాలా ఏళ్ళుగా పోరాటం చేస్తున్న నాయకుడుగా ప్రచారం చేసుకోవడం, అంతవరకూ ప్రశంసిస్తూ వచ్చిన మోదీనే ఘాటుగా విమర్శిస్తున్నట్టు మాట్లాడటం విశేషం. చంద్రబాబుకు రాజకీయం ఒక క్రీడ. విజయ సాధనకు ఏమి చేయడానికైనా వెనుకాడరు. ఇతర ప్రతిపక్షాలు టీడీపీ తీర్మానాన్నే సమర్థిస్తున్నట్టు ప్రచారం కూడా అందుకే. నిజానికి వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు ఒక రోజు ముందే జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖను విపక్ష నేతలందరికీ అందించారు. సోనియాగాంధీ సహా చాలామంది ప్రతిపక్ష నేతలు వైఎస్‌ఆర్‌సీపీ తీర్మానానికి మద్దతు ప్రకటించారు. శుక్రవారం మధ్యాహ్నం లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ఎంపీలు సుబ్బారెడ్డి, నరసింహం ఇచ్చిన నోటీసుల గురించి ప్రస్తావించగానే కాంగ్రెస్ సభ్యులందరూ చటుక్కున లేచి నిలబడ్డారు. సభలో పరిస్థితులు సవ్యంగా లేవు కనుక అవిశ్వాస తీర్మానాలని చర్చకు స్వీకరించే ప్రక్రియను పాటించడం లేదంటూ సభను సోమవారానికి వాయిదా వేశారు. రేపు ఏమి జరుగుతుందో చూడాలి. ఈ మొత్తం వ్యవహారంలో జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు చంద్రబాబు స్పందిస్తూ వచ్చారు. ఎన్‌డీఏ ప్రభుత్వంపైన అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు తొట్టతొలి నోటీసు ఇచ్చిన పార్టీగా వైఎస్‌ఆర్‌సీపీ చరిత్రకు ఎక్కుతుంది. ఇంతకాలం స్తబ్ధుగా ఉన్న ప్రతిపక్షాలను మేల్కొలిపే ప్రక్రియకు ఊతం ఇచ్చిన నాయకుడుగా, ప్రత్యేక హోదాను జాతీయస్థాయిలో చర్చనీయాంశం చేసిన నేతగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోతారు. చంద్రబాబు ఎంత ప్రయత్నించినా సమకాలీన చరిత్రలోని ఈ వాస్తవాలను మాత్రం కప్పిపుచ్చలేరు.

ఈ గిల్లికజ్జాలు బాల్య చేష్టలు కావా..?



కరణ్ థాపర్

భారత్, పాకిస్తాన్ దేశాలు పరస్పరం పోట్లాడుకుంటూ చిన్న పిల్లల్లాగా వ్యవహరించే సమయాలు ఉన్నాయి. మన రెండు దేశాల దౌత్యవేత్తల మధ్య కూడా ఎత్తుకు పైఎత్తు వేస్తూ ప్రయోజనం పొందే ఘటనలు తరచుగానే కనిపిస్తున్నాయి. ఇలాంటి ఘటనను మరోసారి మనం చూస్తున్నాం. నిజాయితీగా చెప్పాలంటే, ఈ తగాదాలు ఎవరు ప్రారంభించారని ప్రశ్నించడం అసంబద్ధమైనది. అది ప్రస్తుతం విషయ విస్తరణగా మాత్రమే ఉంటుంది. వారికి అత్యుత్తమమైన దాన్ని ఇవ్వడానికి నిర్ణయించుకున్నప్పటికీ, తమను నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా, గాయపరుస్తున్నట్లు ఫీలవుతుంటారు. వాస్తవానికి ఆ సందర్భంలో అలాంటిది ఏమీ జరిగి ఉండదు. అలాంటి అభిప్రాయం కలిగిందే తడవుగా చాలా వేగంగా స్పందించి తిరిగి దెబ్బ కొడుతుంటారు. కానీ నిజంగా గమనించాల్సింది ఏమిటంటే ఇలాంటి గొడవల్లో కనిపించే అల్పత్వాన్నే.

ప్రస్తుత ఘటనలో దాగివున్న మూర్ఖత్వానికి సంబంధించి ఒక చిన్న ఉదాహరణ. భారత్ నూతన హై కమిషనర్ అజయ్ బిసారియాకు ఇస్లామాబాద్ క్లబ్ సభ్యత్వం ఇవ్వడంలో పాకిస్తాన్ అలక్ష్యం వహిస్తున్నట్లు కనిపించింది. మన మధ్యతరగతి ప్రజలకు ఇది చాలా తీవ్రమైన అంశమే. ఎందుకంటే ఒక గౌరవనీయమైన వ్యక్తికి క్లబ్ సభ్యత్వం ఎందుకు నిరాకరిస్తారు? అలాంటి ఆలోచనే పరమ హాస్యాస్పదమైనదిగా మధ్యతరగతి భావిస్తుంది.

ఇక పాకిస్తానీయులు కూడా ఈ ఘటనపై తమ వంతు ఆరోపణలకు దిగారు. ఇస్లామాబాద్ క్లబ్‌లో కేవలం 1,500 డాలర్లు మాత్రమే చెల్లించి భారతీయ దౌత్యవేత్తలు అన్ని సౌకర్యాలను ఆస్వాదిస్తుండగా, ఢిల్లీలోని గోల్ఫ్ క్లబ్‌లో మూడేళ్ల సభ్యత్వం తీసుకోవాలంటే పాక్ దౌత్యవేత్తలు 15,000 డాలర్లు చెల్లించాల్సి వస్తోందన్నది వీరి అభియోగం. గోల్ఫ్ కోర్స్, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలకోసం అంత భారీ సొమ్ము చెల్లించాలని డిమాండ్ చేయడం వింత గొలుపుతుందన్నది పాక్ వాదన. అదే ఇస్లామాబాద్ క్లబ్‌ని చూస్తే అక్కడ ఒక బార్ సౌకర్యం మాత్రమే ఉంటోంది.

ఈ సమస్య మరింత ముందుకెళుతోంది. పాక్‌లోని భారతీయ దౌత్యవేత్తలకు తరచుగా విద్యుత్తు, నీటి సౌకర్యాలను నిలిపివేస్తూ వారు బట్టలు శుభ్రం చేసుకోవడానికి కూడా వీలు లేకుండా చేస్తూ, చీకట్లో మునిగేలా చేస్తుంటారు. మనం కూడా భారత్‌లో పాక్ దౌత్యవేత్తల పిల్లలను స్కూలుకు వెళ్లకుండా అడ్డగిస్తూ, వారి వాహనాల డ్రైవర్లను వేధిస్తూ ఉంటాం. పైగా, ఇరు దేశాల్లోనూ, తెల్లవారి 3 గంటల సమయంలో దౌత్యవేత్తల ఇంటి గంటలను పని లేకున్నా మోగిస్తూ నిద్రాభంగం కలిగిస్తుంటారు.

మనం పరస్పరం ఆడుతున్న ఆటలు ఇలాగే ఉన్నాయి. ఇది రెండు దేశాలకూ తెలుసు. పైగా ఇతర దేశాలకు కూడా ఈ విషయం క్షుణ్ణంగా తెలిసేలా చేస్తుంటాం. రెండు దశాబ్దాల క్రితం, భారత్‌లో బెల్జియం మాజీ రాయబారి ఇలాంటి అవివేకపు చర్యల వెనుక ఏం దాగి ఉందన్నది బయటపెట్టారు. తన మాటల్లో చెప్పాలంటే, 'భారత్, పాక్‌ల మధ్య అనూహ్య సంబంధాలు ఉంటున్నాయి. ఈ రెండు దేశాలు పరస్పరం చక్కగా అర్థం చేసుకుంటూనే అదే సమయంలో పరస్పరం ద్వేషించుకోవడాన్ని ప్రేమిస్తుంటాయి. ఒకరు మరొకరిని ఇబ్బంది పెట్టడంలో మహదానందపడుతుంటారు. ఇది మరీ అసంబద్ధంగా కనిపిస్తుంటుంది. 'ఇస్లామాబాద్‌లో పనిచేసిన ఏ భారతీయ దౌత్యవేత్త అయినా, ఢిల్లీలో పనిచేసిన ఏ పాక్ దౌత్యవేత్త అయినా బెల్జియం మాజీ రాయబారి అభిప్రాయంతో విభేదిస్తారంటే నాకు సందేహమే.



ఆదిత్య హృదయం

మీరు భారత్ లేక పాక్ దౌత్యవేత్తలను అడిగి చూడండి. ప్రత్యర్థి దేశపు ప్రవర్తనను పిల్లచేష్ట అని, అల్పమనస్తత్వం అని, అనుచితం అనీ వ్యాఖ్యానించే విషయంలో ఈ దౌత్యవేత్తలు ఏ ఒక్కరూ వెనక్కు తగ్గరు. కానీ మీ వ్యవహారం ఏమిటి అని అడిగి చూడండి. ఆ స్థాయిలో స్పందన రానే రాదు. తనను తాను కరెక్ట్ అని భావించుకునే వ్యక్తి తనను మాత్రమే పక్షపాతంతో చూస్తున్నారని నమ్మడమే కాకుండా దానికి ప్రతీకారం తీర్చుకోవడం సరైందేనని సమర్థించుకుంటూ ఉంటాడు. అంటే, విడిపోయిన దాయాదులు ప్రవర్తించాల్సింది ఇలాగేనా? ఒకప్పుడు మనది ఒకే దేశమని, మనం ఒకే ప్రజ అన్న సత్యానికి అనివార్య ఫలితం ఇదేనా? కావచ్చు. కానీ ఇది సముచితమైన సంజాయిషీ కాదని, చీదరపుట్టించే మన ప్రవర్తనకు ఇది తగిన వివరణ కాదనుకుంటాను. మన వైపు మాత్రమే మనం చూసుకుంటున్నట్లయితే, మనకు ఎదురయ్యే పరిహాసానికి, ఎగతాళికి మనమే కారణం అని మనం ఎన్నడైనా గుర్తించగలమా? మనం కాస్త ఎదగాల్సిన సమయం ఇది.

వాస్తవం ఏమిటంటే, మనం నిజంగా పరస్పరం ఆందోళన చెందాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. మరీ ముఖ్యంగా, ఇలాంటి మూర్ఖత్వపు చేష్టలు సమస్యను వైయక్తికంగా మారుస్తాయని, తద్వారా పరిష్కారం సాధ్యం కాదని మనకు తెలుసు. మన ప్రభుత్వాలు కూడా ఈ విషయంపై మాట్లాడనప్పుడు దౌత్యవేత్తలు గిల్లికజ్జాలు పెట్టుకోవడం సమర్థనీయం కాదు. వారు కనీసం తమ భావ వ్యక్తీకరణ మార్గాలను తెరిచి ఉంచుకోవాల్సి ఉంది. అప్పుడు మాత్రమే, మన ప్రభుత్వాలు చర్చలకు సిద్ధమైనప్పుడు ఆ చర్చా ప్రక్రియ కాస్త సాధ్యపడుతుంది.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు
ఈ–మెయిల్ : karanthapar@itvindia.net

వచ్చే ఎన్నికల్లో 'అయోధ్యే' ప్రధానాంశం?!

జనాన్ని ఆకట్టుకునే రీతిలో ఎన్నికల ప్రచారాన్ని రూపొందించడానికి అడ్వర్టయిజింగ్ ఏజెన్సీలనూ, మార్కెటింగ్ సంస్థలనూ నియమించుకోవడమనే సంప్రదాయానికి మన దేశంలో శ్రీకారం చుట్టినవారు రాజీవ్‌గాంధీ. సార్వత్రిక ఎన్నికల సమయంలో రూపొందించుకునే నినాదాలు జనాన్ని ఆకర్షించగలిగితే పార్టీలు విజయం సాధించగలుగుతాయి. లేనిపక్షంలో పేలవమైన ఫలితాలు వస్తాయి. అయోధ్య విషయంలో సుప్రీంకోర్టు త్వరలో ఇవ్వబోయే తీర్పు ఎలాంటిదైనా వచ్చే ఎన్నికల్లో అదే ప్రధాన ప్రచారాస్త్రంగా మారే అవకాశం ఉంది.

అవలోకనం



ఆకార్ పటేల్

వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఏ అంశంపై హోరాహోరీ పోరు ఉంటుంది? ఇప్పటినుంచి రానున్న నెలల్లో పార్టీలు, కూటములు ఏం చేయాలో, ఎటుండాలో ఖరారు చేసుకుంటాయి. అందరినీ ఆకట్టుకునేలా సందేశాలను రూపొందించి ప్రజలకు అందించేందుకు అడ్వర్టయిజింగ్ ఏజెన్సీలనూ, మార్కెటింగ్ నిపుణులను ఆశ్రయిస్తాయి. ఈ పని కోసం 2014లో బీజేపీ ఓగిల్వీ అండ్ మాథెర్ (ఓ అండ్ ఎం) సంస్థను నియమించుకోగా కాంగ్రెస్ డెంట్సూ సంస్థకు అప్పగించింది. నాకు తెలిసి దేశ రాజకీయాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఒక అడ్వర్టయిజింగ్ ఏజెన్సీకి అప్పగించడం 1985లోనే మొదలైంది. ఆ ఏడాది రాజీవ్ గాంధీ కాంగ్రెస్ ప్రచార బాధ్యతల కోసం రెడీఫ్యూజన్ సంస్థను నియమించుకున్నారు. ఈసారి కూడా రాజకీయ నాయకులు సూటూ బూటుల్లో వచ్చే నిపుణులతో సమావేశమవుతారు. ఆ నిపుణులు ఆకట్టుకునే సందేశాలతో పవర్‌పాయింట్ ప్రజంటేషన్లు ఇస్తారు. 'యే దిల్ మాంగే మోర్', 'యే అందర్ కి బాత్ హై', 'అచ్ఛేదిన్ ఆనేవాలే హై' లాంటి ఆకర్షణీయ నినాదాలను రూపొందిస్తారు. 2014 అనుభవాలతో ఈసారీ సామాజిక మాధ్యమాల్లోనూ, టెక్నాలజీ లోనూ భారీ పెట్టుబడులు పెడతారు. ఈ ఎన్నికల్లో చాలా మంది దండిగా డబ్బు గడిస్తారు.

2014 ఎన్నికల ప్రచారంలో రూ. 714 కోట్లు ఖర్చు చేశామని బీజేపీ ఎన్నికల సంఘానికి తెలిపింది. తాము రూ. 516 కోట్లు వ్యయం చేశామని కాంగ్రెస్ లెక్కలిచ్చింది. శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ రూ. 51 కోట్లు ఖర్చు చేసినట్టు నివేదిక సమర్పించింది. 2019 ఎన్నికల నాటికల్లా ఈ ఖర్చు రెట్టింపు నుంచి మూడురెట్లు పెరుగుతుందని భావించవచ్చు. అభ్యర్థులు చేసే ఖర్చు, పార్టీల తరపున వేర్వేరు కంపెనీలు చేసే ఖర్చు దీనికి అదనం. ఇదంతా మన దేశంలో సాధారణమే. ప్రధాన అభ్యర్థులు ఒక్కొక్కరు రూ. 15 కోట్ల వరకూ సులభంగా ఖర్చుచేస్తారు. పార్టీ టిక్కెట్ రావడానికి వీరు చేసే ఖర్చు అదనం. మొత్తంగా 2019 ఎన్నికల్లోగా రూ. 25,000 కోట్ల వరకూ చేతులు మారుతుంది. ఇది మరీ అతిశయోక్తని మీరనుకుంటే నిరుడు జరిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు రూ. 5,500 కోట్లు ఖర్చయిందని 'ఎకనామిక్ టైమ్స్' ప్రచురించిన అంచనాను గమనించండి. వార్తాపత్రికలు, టీవీ చానెళ్లు రాజకీయ ప్రకటనల రూపంలో అదనపు ఆదాయాన్ని సంపాదించుకుంటాయి. ఇందులో చాలా భాగం వార్తా కథనాల రూపంలో



ఉంటాయి. చాలా లావాదేవీలుంటాయి. నీరవ్ మోదీ కుంభకోణం చూపినట్టు అవినీతి రహిత నేతతో అవినీతి ప్రారంభం కాదు. అక్కడే ముగియదు కూడా. ఏ కూటమివైపు మొగ్గితే గరిష్ట ప్రయోజనం ఉంటుందో ఎలాంటి భావోద్వేగాలకూ తావు లేకుండా రాజకీయ పార్టీలు మదింపు వేసుకుంటాయి. అవసరాన్నిబట్టి కొత్త కూటములకు సిద్ధపడతాయి. కొందరు నేతలు తొందరపడకుండా వేచిచూసే ధోరణి అవలంబించి, చివరిలో మరింత రాబట్టుకోవచ్చునన్న అంచనాలతో ఉంటారు. 2019కి ముందు మధ్యప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. రాహుల్‌కి ఎంత దూరంగా ఉండాలో, లేదా ఎంత దగ్గరగా ఉండాలో ఈ నాలుగు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలూ నిర్ధారించుకోవడానికి ఇవి దోహదపడతాయి. బీజేపీ ఎన్నికల్లో ఎలా విజయం సాధించగలుగుతున్నదో, అందుకు దోహదపడుతున్న కారణాలేమిటో దాని ప్రత్యర్థులు తెలుసుకున్నారు. అందుకు తగ్గట్టుగా తమ వ్యూహాలకు పదును పెట్టుకుంటారు. ఉత్తరప్రదేశ్‌లో ఈమధ్య జరిగిన రెండు ఉప ఎన్నికల కోసం మాయావతి, అఖిలేష్ యాదవ్‌లమధ్య కుదిరిన ఒప్పందాల వంటివి మనం చాలా చూస్తాం. వచ్చే ఎన్నికలు ఏ అంశం ప్రాతిపదికన జరగనున్నాయన్న మొదటి ప్రశ్న దగ్గరకు మళ్లీ వెళ్దాం.

మొత్తం ఆ ఎన్నికల తీరుతెన్నుల్ని ఎవరు నిర్దేశించగలుగుతారన్నదానిపై అది ఆధారపడి ఉంటుంది. 2014లో ప్రతిపక్షానికి చెందిన నాయకుడు ఆ ఎన్నికలను నిర్దేశించారు తప్ప అధికార పక్షం కాదు. బీజేపీ తన సారథికి ఉందంటున్న శక్తిసామర్థ్యాలను ముందుంచి బరిలోకి దిగితే కాంగ్రెస్ పార్టీ తనపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంజాయిషీ ఇచ్చుకోక తప్పని స్థితిలో పడింది. 2009లో బీజేపీ తన ప్రచార సారథి ఎల్కే అద్వానీని పటిష్టమైన నాయకుడిగా చూపేందుకు ఫ్రాంక్ సిమోస్, టాగ్ అండ్ ఉటోపియా అనే రెండు ఏజెన్సీలను ఉపయోగించుకుంది. 'దృఢమైన నేత–నిర్ణయాత్మక ప్రభుత్వం' అనేది అప్పటి నినాదం. మన్మోహన్ సింగ్ నిర్ణయరాహిత్యంతో కొట్టుమిట్టాడుతున్న నేతగా చూపడం ఆ ప్రచారం వెనకున్న ఉద్దేశం. ఆ ఏడాది కాంగ్రెస్ జే వాల్టర్ థాంప్సన్(జే డబ్ల్యూ టీ) అనే ఏజెన్సీ సాయం తీసుకుంది. ఆ సంస్థ 'ఆమ్ ఆద్మీ' నినాదానికి రూపకల్పన చేసింది. అయితే దాన్ని అనంతరకాలంలో అరవింద్ కేజ్రీ వాల్ సొంతం చేసుకున్నారను కోండి. 2004లో వాజపేయి గ్రే వరల్డ్‌వైడ్ సంస్థ రూపొందించిన 'ఇండియా షైనింగ్' నినాదాన్ని స్వీకరించి బరిలోకి దూకారు. ఎవరూ ఊహించని రీతిలో బీజేపీ ఓడిపోయింది. అలా ఓడిపోవడానికి దారితీసిన పరిస్థితులేమిటో ఇప్పటికీ ఎవరికీ పూర్తి అవగాహనకు రాలేదు. 2019లో జరిగే ఎన్నికలు అనుకూలాంశ (పాజిటివ్) ప్రచారంతో ఉండవు. నా ఉద్దేశం ప్రకారం అటు పాలకపక్షం నుంచి గానీ, ప్రతిపక్షం నుంచిగానీ 'అచ్ఛేదిన్' మాదిరి నినాదంతో ప్రచారం ఉండదు. మన ఆర్థిక వ్యవస్థ అంత ప్రత్యేకత చూపే స్థాయిలో ఏమీ పనిచేయలేదు. పౌరులుగా మన బతుకులు 2014కూ, ఇప్పటికీ గమనించే స్థాయిలో ఏం మారలేదు.

కొద్దిరోజుల క్రితం నేను ఒక బీజేపీ నేతతో మాట్లాడాను. 2019నాటికి అయోధ్య అంశాన్ని ప్రధానంగా లేవనెత్తుతామని ఆయన చెప్పారు. ఇప్పటికైతే బీజేపీ దాని జోలికి పోలేదు. కానీ ఇదంతా మారొచ్చు. సుప్రీంకోర్టు అయోధ్య కేసును విచారిస్తోంది. త్వరలో ఆ కేసులో తీర్పు వెలువడొచ్చు. దీన్లో తమను కూడా కక్షిదారులుగా చేర్చాలంటూ సుబ్రహ్మణ్యస్వామి తదితరులు కొద్ది రోజులక్రితం కోరితే సుప్రీంకోర్టు తిరస్కరించింది. సంప్రదింపుల ద్వారా దీనికి పరిష్కారం వెదకాలన్న ప్రతిపాదనను కూడా అది ఒప్పుకోలేదు. 'భూ వివాదంలో మధ్యేవాద పంథా ఎలా సాధ్యమ'ని ప్రశ్నించింది. అదెలాంటి తీర్పయినా ఆ అంశం వచ్చే ఎన్నికల్లో ప్రధానమవుతుంది. అయితే ఆ ప్రచారం ద్వారా జనంలోకెళ్లే సందేశం ఏమిటన్నది ఊహించడానికే నాకు వణుకొస్తోంది.

వ్యాసకర్త కాలమిస్టు, రచయిత

మత్తు మరణాలు

అధిక మోతాదులో మత్తు మందులు తీసుకుని చనిపోతున్న వారి సంఖ్య అమెరికాలో ఒళ్లు గగుర్పొడిచే స్థాయిలో ఉంది. అగ్రరాజ్యంలో 1980 నుంచి 2014 వరకు ఇలాంటి మరణాల సంఖ్య 618.3 శాతం పెరిగింది. వెస్ట్ వర్జీనియా, కెంటకీ ఇందుకు బాగా పేరుగాంచాయి. ఇలాంటి మరణాలు ప్రతి దేశంలోను పెరుగుతున్నాయి. కానీ అగ్రరాజ్యంలో అవి మరిన్ని ఎక్కువ. ఇంకా ఒహియో, ఒక్లహోమా, ఇండియానా కూడా ఇలాంటి మరణాలకు బాగా ప్రసిద్ధి. ఈ అంశం అధ్యయనం కోసం తీసుకున్న ఆ కాల పరిమితిలో కొన్ని చోట్ల 5000 శాతం అధికంగా కూడా మరణాలు నమోదైనాయి. వెస్ట్ వర్జీనియాలో బూనే కౌంటీలో ప్రతి లక్ష మందికి 57.1 మంది మత్తు మందుల కారణంగా మరణించారని సీఎన్ఎన్ తెలిపింది. ఇదే సమయంలో అధిక మోతాదులో మద్యం తీసుకుని చనిపోయేవారి సంఖ్య మాత్రం తగ్గిందట.

గ్రహం అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం వసంత ఋతువు, చైత్రమాసం, తిథి శు. పాడ్యమి రా.6.23 వరకు, తదుపరి విదియ, నక్షత్రం ఉత్తరాభాద్ర రా.8.10 వరకు, తదుపరి రేవతి వర్జ్యం... లేదు, దుర్ముహూర్తం సా.4.29 నుంచి 5.17 వరకు, అమృతఘడియలు ప.3.12 నుంచి 4.33 వరకు, ఉగాది.

నమాజ్ వేళలు



ఫజర్	:	5.10
జొహర్	:	12.24
అసర్	:	4.45
మగ్రీబ్	:	6.27
ఇషా	:	7.39

సూర్యోదయం : 6.10
సూర్యాస్తమయం : 6.06
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు


HONDA
The Power of Dreams
కలలను సాకారం చేస్తాం
ఉగాది
శుభాకాంక్షలు
*T&C Applied. Offer valid till 31st March, 2018. Finance Scheme available through select preferred financiers at their sole discretion.Rs. 3999 down payment on ATSC, Rs. 5999 down payment on Motorcycle and Rs. 9999 down payment on CB Unicorn 160 & CB Hornet are subject to financier policy. Finance Scheme is for limited time period & financier can withdraw scheme any time without giving prior notice. For more details please contact your nearest Honda dealership. *Accessories shown in the picture are not a part of the standard equipment. **Conditions apply.
CLIQ
Dio
Activa 4G
Activa 125
GRAZIA
CB Unicorn 160
CB Hornet 160R
Shine SP
Dream Yuga
HET BS-IV
Automatic Headlamp On 'AHO'
HDFC BANK
We understand your world
IndusInd Bank
L&T Financial Services
SHRIRAM City
MONEY WHEN YOU NEED IT MOST
muthoot CAPITAL
₹ 3,999# డౌన్ పేమెంట్
0 ప్రాసెసింగ్ ఫీజు#
హోండా అంటే HONDA
Honda Motorcycle and Scooter India Pvt. Ltd., Registered Office: Commercial Complex II, Sector - 49-50, Golf Course Extension Road, Gurugram - 122018 (Haryana), India; Website: www.honda2wheelersindia.com; Customer Care: customercare@honda2wheelersindia.com
BEST DEAL HONDA Buy. Sell. Exchange
ALWAYS WEAR HELMET WHILE RIDING
Also available:
Annual Maintenance Contract**
Road Side Assistance**
Engine Health Assurance**
Follow us on
Honda Exclusive Authorized Dealerships: VIJAYAWADA: Anvita Honda - 9225922599, 0866 6628333; Mithra Honda - 2442149, 8297235235; Sri Santosh Honda - 9703123445, 8019669955; GUDIVADA: Pruthvi Honda - 8977185999, 8977803888; JAGGAIAHPET: Mithra Honda - 08297557149/50; MYLAVARAM: Mithra Honda - 8297568888; KAANURU: Sri Santosh Honda - 08666452666, 9618909494; GANNAVARAM: Sri Santosh Honda - 9912195558, 9391935558; VISSANNAPETA: Aishwarya Honda - 08673-272722, 9000866319; TIRUVURU: Sri VenkataSatya Honda - 08673-253446, 8977836666; KAIKALURU: Pruthvi Honda - 08677-225555, 9642854888; MACHILIPATNAM: Nagasai Honda - 9676945616; KANCHIKACHERLA: Sri Spandana Honda - 08678-273066, 8523034242; NANDIGAMA: Apple Honda - 07660867711, 08678-279001; CHALLAPALLI: Annapurna Honda - 8499900065; NUZIVIDU: Srishivani Honda - 7893194444; VUYYURU: Pruthvi Honda - 08676236236, 8142026888; IBRAHIMPATNAM: Leo Honda - 9348686966.
For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com

ప్రజాసంకల్ప యాత్ర 114 వ రోజు

ఇప్పటి వరకూ నడిచిన దూరం **1,528** కి.మీ

114వ రోజు నడిచిన దూరం **13.2** కిలో మీటర్లు

ప్రారంభం ఉ. 7.30 వల్లభరావుపాలెం శివారు

ముగింపు: కాకుమాను శివారు

ముఖ్యాంశాలు

- వల్లభరావుపాలెం శివారు, పెద్దపాలెం, తెలగాయపాలెం, బండ్లవారిపాలెం, గరికపాడు, బి.కె.పాలెంలో ప్రజలతో మమేకం.
- కాకుమాను సమీపంలో రైతులతో ఆత్మీయ సమ్మేళనం

నేడు ప్రజా సంకల్ప యాత్ర శిబిరం వద్ద ఉగాది వేడుకలు

పాదయాత్రకు విరామం



సాక్షి, అమరావతి బ్యూరో: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను సమీపంలోని ప్రజా సంకల్ప యాత్ర శిబిరం వద్ద ఆదివారం ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉగాది వేడుకల్లో పాల్గొననున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురామ్ తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు పంచాంగ శ్రవణం ఉంటుందని చెప్పారు. ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం పాదయాత్రకు విరామం ఇచ్చారని పేర్కొన్నారు. తిరిగి సోమవారం ఉదయం యథాప్రకారం పాదయాత్ర సాగుతుందని తెలిపారు.





కాకుమాను వద్ద రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న వైఎస్ జగన్, వేదికపై పార్టీ నేతలు శివకుమార్, రావి వెంకటరమణ, నాగిరెడ్డి, సుచరిత, లావు శ్రీకృష్ణ దేవరాయలు, జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యే ముస్తఫా తదితరులు

రైతన్న ముఖంలో చిరునవ్వే లక్ష్యం

రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

తెలంగాణ మనకన్నా తక్కువ లెవల్స్‌లోనే ఉన్నా.. కృష్ణా, గోదావరి నదుల నుంచి అక్కడి ప్రభుత్వం లిఫ్ట్‌లు పెట్టి మన వరకు రాకుండా నీటిని తోడేస్తోంది. ఈ పెద్ద మనిషి (చంద్రబాబు) ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నప్పటికీ కనీసం అడగను కూడా అడగలేని పరిస్థితి. కారణం ఏంటో మీకందరికీ తెలుసు. ఓటుకు కోట్లు కేసులో అడ్డగోలుగా ఆడియో, వీడియో టేపులతో దొరికి పోయిన పరిస్థితి. చంద్రబాబు గట్టిగా మాట్లాడితే ఆడియో, వీడియో టేపులు బయటకు తీసి ఆయన్ను జైల్లో పెడతారేమోనన్న భయం.

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి : 'ప్రతి రైతన్న ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే నా లక్ష్యం. అన్నదాతల కోసం దివంగత ముఖ్యమంత్రి, ప్రియతమ నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతగానో కృషి చేశారు. ఆయన కుమారుడిగా నేను మరింతగా కృషి చేస్తాను. చంద్రబాబు నాయుడులాగా కమీషన్లు తీసుకోవాలనే ఆశ నాకు లేదు. నేను చనిపోయాక కూడా అందరి ఇళ్లలో నాన్నగారి ఫొటోతో పాటు నా ఫొటో కూడా ఉండేలా పాలన అందించాలని తపన పడుతున్నా' అని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శనివారం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కాకుమాను శివారులో రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి అయిన జూలై 8వ తేదీన రైతు దినోత్సవం జరిపేలా గొప్ప పాలన అందించాలన్నదే తన లక్ష్యం అని చెప్పారు. ఇన్‌పుట్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, రుణ మాఫీ అమలు కాక రైతులు అవస్థల్లో ఉంటే వ్యవసాయంలో వృద్ధి రేటు పెరిగిందని చంద్రబాబు జిమ్మిక్కులు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో ఆయనకు తోడుగా వచ్చింది ఒక్క కరువేనని చెప్పారు. ఈ సదస్సులో జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..

సాక్షాత్తు ముఖ్యమంత్రే దళారీనా?

''మన కళ్లెదుటే ఇదే జిల్లాలో నాగార్జున సాగర్ కుడి కాలువ పోతోంది. 140 టీఎంసీల నికర జలాలు నాగార్జున సాగర్ కుడి కాలువకు కేటాయించారు. దాదాపుగా 11 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటి కేటాయింపులు ఉన్నా చంద్రబాబు నాయుడు గారి నాలుగేళ్ల పాలనలో వరి వేసుకునే పరిస్థితి ఉందా? పక్కనే నాగార్జున సాగర్ ఎడమ కాలువ అటు వైపు తెలంగాణకు పోతుంది. తెలంగాణాలో వరుసగా వరి వేస్తున్నారు. మరి కేసీఆర్ గారికి ఉన్నదేంటీ? చంద్రబాబు నాయుడుగారికి లేనిదేమిటి? నాకర్థం కావడం లేదు. మనం వరి వేసుకునే పరిస్థితి లేకపోవడంతో ఆరుతడి పంటలైన మిర్చి, కంది, పెసర, మినుము, మొక్కజొన్న వేసుకున్నాం. ఈ పంటలకు కనీసం గిట్టుబాటు ధరలు ఉన్నాయా? ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి.. రైతన్నలకు తోడుగా ఉండాల్సిన తానే.. దళారుల నాయకుడిగా అవతారమెత్తి ఎక్కడ బడితే అక్కడ హెరిటేజ్ షాపులతో సొంత వ్యాపారం పెట్టారు. రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన సరుకును ప్లాస్టిక్ కవర్‌లో నీటుగా ప్యాక్ చేసి మూడింతలు నాలుగింతలు ధర ఎక్కువతో ఆయన షాపుల్లో అమ్ముకునే పరిస్థితి. ఇదే గుంటూరు జిల్లాలో చంద్రబాబు నాయుడు ఇంటికి, గుంటూరు మిర్చి యార్డుకి బహుశా నాకు తెలిసి 20 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అదే మిర్చి యార్డులో రైతన్నలకు మిర్చికి క్వింటాల్‌కు ధర రూ.2500 కూడా దొరక్క అల్లాడుతుంటే పట్టించుకునే నాధుడు కరువయ్యారు. నేనొచ్చి నిరాహార దీక్ష చేయాల్సిన పరిస్థితిలోకి వ్యవస్థ దిగజారిపోయింది. ఈ నాలుగేళ్లల్లో చంద్రబాబుకు తోడుగా వచ్చింది కరువు మాత్రమే. ఖరీఫ్ అయిపోయింది.. రబీ కూడా అయిపోవస్తోంది.. ఇంత వరకు ఖరీఫ్‌కు ప్రభుత్వం తరఫున కట్టాల్సిన ఇన్సూరెన్స్ డబ్బులు కట్టలేదు.



తెలగాయపాలెంలో పాడిరైతుతో జగన్

రుణమాఫీ మోసంతో రైతన్నలు కుదేలు

రైతన్నలకు రుణమాఫీ అని చంద్రబాబు చేసిన మోసం అంతా ఇంతా కాదు. రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలు మొత్తం బేషరతుగా పూర్తిగా మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. బ్యాంకుల్లో బంగారం ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి అన్నారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి రాలేదు కానీ.. బ్యాంకులు పంపిస్తున్న వేలం నోటీసులు మాత్రం ఇంటికొస్తున్నాయి. రుణమాఫీ అన్న పథకం రైతన్నలకు కనీసం వడ్డీలకు కూడా సరిపోని విధంగా ఉంది. గత ప్రభుత్వాలన్నీ రైతులకు వడ్డీ లేకుండా బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించేవి. చంద్రబాబు ఈ పని కూడా చేయలేకపోయారు. ఈ నాలుగేళ్లలో చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులో రేణిగుంట చెక్కర ఫ్యాక్టరీ, చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీ, కొవ్వూరులో చక్కెర ఫ్యాక్టరీ మూత పడింది. చివరకు ఒంగోలులోని డెయిరీ కూడా 80 కోట్ల నష్టాల్లో ఉంది. చంద్రబాబు దగ్గరుండి ఓ పద్ధతి ప్రకారం సహకార రంగంలో ఉన్న ఫ్యాక్టరీలను మూసివేయించే కార్యక్రమం చేస్తున్నారు. డీజిల్ ధరలను భారీగా పెంచేసి.. వ్యవసాయానికి యాంత్రీకీకరణ ఉపయోగించుకోలేని పరిస్థితి తెచ్చారు.

రైతులు ఆనందంగా ఉన్నారట!

ఈ పెద్దమనిషి హయాంలో అన్ని విధాలా నష్టపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వ్యవసాయం అనుబంధ రంగాల వృద్ధి రేటు 2015–16లో 12 శాతం, 2016–17లో 14 శాతం, 2017–18లో 17.7 శాతం పెరిగిందట. నిజంగా ఈ లెక్కలన్నీ చూస్తా ఉంటే ఆశ్చర్యమేస్తోంది. చివరకు రొయ్య పంట కూడా చేతికొచ్చే సరికే ధర తగ్గిపోతోంది. చంద్రబాబు మాత్రం రైతులు చాలా సంతోషంగా ఉన్నారని చెబుతాడు. ఏడాదిలో ఎన్నికలు జరుగుతాయి కాబట్టి మనకు ఎలాంటి పరిపాలన కావాలో ఆలోచించండి. మీ అందరి దీవెనలతో మనందరి ప్రభుత్వం రాగానే జూలై 8వ తారీఖున నాన్నగారి జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకునేంత గొప్ప పాలన అందిస్తా. మీ అందరి ఆశీర్వాదంతో ఆ మంచి పరిపాలన చేయగలిగే భాగ్యాన్ని దేవుడు నాకివ్వాలని కోరుకుంటున్నా'' అని జగన్ అన్నారు. రైతులకు అవసరమైన గుంటూరు చానల్ ఎక్స్‌టెన్షన్ చేపట్టేందుకు కృషి చేయాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహనరావు జగన్‌ను కోరారు.



కాకుమాను శివారులో జగన్ వెంట నడుస్తున్న జనం

మన ప్రభుత్వం రాగానే ఇలా చేస్తాం..

❖ పాడి ఉన్న ఇంట సిరులు దొర్లునట.. కవ్వమాడు ఇంట కరువే ఉండదట.. మన ప్రభుత్వం రాగానే ప్రతి పాడి రైతుకు తోడుగా ఉండేందుకు లీటర్‌కు నాలుగు రూపాయలు సబ్సిడీ ఇస్తాం. అప్పుడు చచ్చినట్టు ప్రైవేటు డెయిరీలు కూడా ఇవ్వాల్సి వస్తుంది. పాడి పశువుల్ని కొనుక్కునేందుకు కూడా సబ్సిడీ ఇప్పిస్తాం. ❖ 9 గంటల పాటు పగటి పూట ఉచిత కరెంటు ఇస్తాం. ❖ రైతులు తీసుకునే పంట రుణాలపై వడ్డీ లేకుండా చూస్తాం. ❖ పెట్టుబడి వ్యయాన్ని తగ్గించేందుకు ఖరీఫ్ సీజన్ మొదలయ్యే జూన్ నెలకు ముందు మే నెలలోనే ప్రతి రైతుకు రూ.12,500 ఇచ్చి తోడుగా ఉంటాం. ❖ పలు చోట్ల రైతులు పదేపదే బోర్లు వేసుకున్నా విఫలమై, అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అలాంటి పరిస్థితి నుంచి కాపాడేందుకు ఉచితంగా బోర్లు వేయిస్తాం. ❖ పంట వేయడానికి ముందే ఏయే పంటలకు ఎంతెంత గిట్టుబాటు ధరకు కొంటామో ప్రకటిస్తాం. ఆదే ధరకు కొనుగోలు చేస్తాం. ఇందుకోసం రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. ఆ డబ్బు అంతా ఖర్చయినా సరే రైతుల ముఖాల్లో చిరునవ్వు చూడడమే లక్ష్యం. ❖ ప్రకృతి విపత్తులు (కరవు, అకాల వర్షాలు) వచ్చి అన్నదాతలు అతలాకుతలం కాకుండా రూ.4 వేల కోట్లతో (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరిస్తాయి) ప్రకృతి వైపరీత్యాల నిధి ఏర్పాటు చేస్తాం. ప్రతి ఏటా దీన్ని ఏర్పాటు చేసి రైతుల్ని ఆదుకుంటాం. ❖ మనందరి ప్రభుత్వం రాగానే పెండింగ్‌లో ఉన్న ప్రతి ప్రాజెక్టు పనులన్నింటినీ పూర్తి చేస్తాం. ❖ ప్రతి మండలంలో గిడ్డంగులు, కోల్డ్‌స్టోరేజీలు, నియోజకవర్గానికొక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు తీసుకొస్తాం.❖ పొరపాటున ఏదైనా జరిగి రైతన్న చనిపోతే ఆ రైతన్న కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.5 లక్షలు వెంటనే ఇచ్చే కార్యక్రమాన్ని చేపడతాం.

భూ రికార్డుల తారుమారుపై దృష్టి

> టెన్త్ పరీక్షలు ఏమిటి? ఎస్ఎస్‌సీ బోర్డు అడిగిన ప్రశ్న ఏమిటి? రాజధాని నిర్మాణం పేరుతో చంద్రబాబు ప్రచారం కోసం పరీక్షలను కూడా వాడకుంటారా? రైతులకు కనీస మద్దతు ధరలు ఇవ్వాలంటూ నాలుగేళ్లలో కేంద్రానికి ఒక్క లెటరు కూడా రాయని ముఖ్యమంత్రి ఎవరు? అనే ప్రశ్నను కూడా అదే టెన్త్ పరీక్షా పేపర్‌లో అడిగి ఉంటే బావుండేది.
>
> – వైఎస్ జగన్

మన ప్రభుత్వం రాగానే భూ కుంభకోణాల పని పడదాం..

- లోపాలు చక్కదిద్ది నిజమైన అర్హులకే భూములు అందిస్తాం
- అన్నదాతలకు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ భరోసా

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: 'మన ప్రభుత్వం రాగానే భూములకు సంబంధించి టీడీపీ ప్రభుత్వం చేసిన ప్రతీ లావాదేవీని బయటకు తీద్దాం. నిజంగా ఎవరికైతే భూములు చెందాలో వారికే అప్పగిస్తాం. రాష్ట్రంలో భూ స్కాముల పనిపడదాం' అని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. గుంటూరు జిల్లా కాకుమానులో శనివారం ఆయన రైతుల ఆత్మీయ సమ్మేళనంలో అన్నదాతలు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. 'టీడీపీ వాళ్లు రాష్ట్రాన్ని స్కాముల మయం చేశారు. ఇష్టమొచ్చినట్లు వారికి అనుకూలంగా భూ రికార్డుల తారుమారు కోసమే వెబ్‌ల్యాండ్ వంటివి పెట్టారనిపిస్తోంది. విశాఖపట్నంలో భూ కుంభకోణం చూసి మనమంతా నివ్వెరపోయేలా చేశారు. నేను కూడా పోయి ధర్నా చేయాల్సి వచ్చింది. మనందరి ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితిని మారుస్తాం. రైతులకు సాగునీటి కష్టాలు తీర్చేందుకు కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ టైల్ ఎండ్‌లు ఆధునికీకరిద్దాం. నాలుగేళ్లలో మద్దతు ధరల కోసం కేంద్రాన్ని కోరని అధ్వాన్నమైన ముఖ్యమంత్రి ఎవరైనా ఉంటారా అంటే అది చంద్రబాబు నాయుడు ఒక్కడే. రైతులకు ఇంకా ఏం చేస్తే బావుంటుందో మీ నుంచి సూచనలు, సలహాలు తీసుకుంటాను' అని జగన్ అన్నారు. ఈ సమ్మేళనంలో రైతులు ఇలా మాట్లాడారు.

రుణ మాఫీ ఎక్కడ?



అన్నా.. నేను బ్యాంకులో లక్షన్నర అప్పు తీసుకున్నా. వడ్డీతో కలిపి మూడు లక్షలు అయ్యింది. నాకు 30 వేలు రుణ మాఫీ ఐదు విడతలుగా పడుతుందని ఇంటికి పేపర్ పంపించారు. తీరా రుణ మాఫీ కాలేదని బ్యాంకు మేనేజర్‌ను కలిసి అడిగితే రైతు సాధికార సంస్థకు వెళ్లమన్నాడు. తీరా గన్నవరం పోతే అక్కడ జాతర.. తిరనాళ్లలా ఉంది. అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు అన్ని జిల్లాల నుంచి రైతులు రుణమాఫీ కాక క్యూకట్టారు. ఇదన్నా ఈ పాలనలో రైతుల దుస్థితి. – శ్రీధర్ చౌదరి, రైతు

ల్యాండ్ పూలింగ్ కాదు.. ల్యాండ్ గ్రాబింగ్..




మొన్న జరిగిన టెన్త్ పరీక్షల తెలుగు, సంస్కృతం ప్రశ్న పేపర్లలో అమరావతి రాజధాని నిర్మాణానికి కృషి చేసిన ముఖ్యమంత్రి ఎవరు? అనే ప్రశ్న ఇవ్వడం దారుణం. సింగపూర్, జపాన్ దేశాల సహకారంతో అనతి కాలంలోనే ఆకాశహర్మ్యాలు, సచివాలయం, శాసనసభ, హైకోర్టు నిర్మించేందుకు, అమరావతి నిర్మాణాన్ని శరవేగంతో పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నట్టు ఆ ప్రశ్నాపత్రం ద్వారా 15 లక్షల మంది మంది టెన్త్ విద్యార్థులకు చెప్పడానికి యత్నించడం ఒక సిస్టమ్‌ను దెబ్బతీయడమే. ఇది దారుణం కాదా? అసలు అది ఎస్ఎస్‌సీ బోర్డా? టీడీపీ బోర్డా? అనుమానం కలుగుతోంది. రాజధానిలో రైతులతోపాటు 70 వేల మంది వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయారు. రాజధాని పేరుతో అన్నపూర్ణగా ఉండే ప్రాంతంలో మూడు పంటలు పండే 33 వేల ఎకరాలను ప్రభుత్వం లాగేసుకుంది. దాన్ని ల్యాండ్ పూలింగ్ అంటున్నారు గానీ నేను ల్యాండ్ గ్రాబింగ్ అంటాను. ఆ భూములను ప్రభుత్వం ఇష్టమొచ్చిన వ్యక్తులకు ఇష్టమొచ్చిన రేటుకు ఇచ్చేస్తోంది. రాజధాని కోసం కేంద్రం నుంచి రూ.2,500 కోట్లు తీసుకుని ఏం చేశారో చెప్పాలి. గట్టిగా వర్షం వస్తే తాత్కాలిక సచివాలయం, రాజధాని ప్రాంతం మునిగిపోతోంది. కానీ అదో గొప్ప అమరావతిగా చెబుతున్నారు. – శివప్రసాద్

పట్టిసీమ సరే.. పులిచింతల ఏదీ?



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మానస పుత్రిక పులిచింతల ఆయన హయాంలోనే దాదాపు పూర్తయింది. ఆ మిగిలిన పనులు పూర్తి చేయడంపై ఈ పాలకులు దృష్టి పెట్టలేదు. అతీగతీలేకుండా చేశారు. పట్టిసీమ తెచ్చాం అంటున్నారే గానీ అసలు పులిచింతల ఏమైందని నేను అడుగుతున్నా. మా ప్రాంతంలో వర్షాలు వస్తే వరదలతో పంటలు మునిగిపోతున్నాయన్నా. నీరులేకపోతే ఆరుతడి పంటలకు కూడా ఇంజిన్లతో తోడుకోవాల్సి పరిస్థితి. నాన్నగారు డెల్టా ఆధునికీకరణ పనులు చేపట్టాలనుకున్నారు. ఆ మహానుబావుడి అకాల మరణంతో ఇబ్బందులు పడుతున్నాము. ప్రత్యేక హోదా కోసం మీరు నాలుగేళ్లుగా చేస్తున్న పోరాటానికి మా మద్దతు ఉంటుందన్నా. – రామచంద్రయ్య

రైతులు వలస పోతున్నారు..



ప్రత్తిపాడు మండలంలో మిరప సాగు ప్రధానమైన పంట. సాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. సాగునీరు ఇవ్వగలిగితే పాతిక నుంచి 30 క్వింటాళ్లు దిగుబడి వస్తుంది. మూడేళ్లుగా ఒక్క తడి నీరు లేకపోవడంతో 8 నుంచి 10 క్వింటాళ్లే దిగుబడి వస్తోంది. దీని వల్ల రైతులు సర్వనాశనం అయిపోయారు. ఒక్క ఛాన్స్ అన్నట్టు ఒక్క తడి కూడా ఇవ్వలేని వాళ్లు రాయలసీమకు నీళ్లు తీసుకెళ్లామంటూ గాంబ్లింగ్ మాటలు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వలస కూలీలు మాదిరిగానే రైతులు కూడా వలసపోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఎడ్లపాడు కాలవకు నాన్నగారు రూ. 800 కోట్లు మంజూరు చేయించి సర్వేకు డబ్బులు కేటాయించారు. ఆయన అకాల మరణంతో ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. టీడీపీ ప్రభుత్వం ఎలాగు నీళ్లు ఇవ్వదు. మీరు ముఖ్యమంత్రి అయ్యాక యడ్లపాడు కాలువ పూర్తి చేయాలన్నది మా కోరిక. – బ్రహ్మానందరెడ్డి

వెట్‌ల్యాండ్ పేరుతో లంచాలు



చంద్రబాబు వచ్చాక వెబ్‌ల్యాండ్ అని పెట్టి నూటికి 80 పర్సెంట్ భూముల వివరాలు కూడా అందులో సక్రమంగా ఎకించలేదు. దీన్ని సరి చేసుకోవాలంటే రైతులు మండలాఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. సర్వే కోసం, రికార్డులు సరిచేయడం కోసం ఎకరాకు రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు లంచాలు గుంజుతున్నారు. – బీవీ శివరావు

కౌలు రైతులకు కూడా పెట్టుబడి నిధి ఇవ్వాలి





రాజశేఖరరెడ్డి గారు కౌలు రైతులకు కూడా మేలు చేసేందుకు చర్యలు తీసుకున్న మహానుభావుడు. అదే రీతిలో మీరు ముఖ్యమంత్రి కాగానే కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద పెట్టుబడి నిధి ఏటా రూ.12,500 ఇచ్చి ఆదుకోవాలి. కాకుమాను మండలంలో 18 గ్రామాల్లో రైతులు బంగారం తాకట్టు పెట్టుకుని బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకున్నారు. చంద్రబాబు రుణమాఫీ చేస్తానని చేయకపోవడంతో బ్యాంకు వాళ్లు అప్పులు కట్టాలని నోటీసులు పంపిస్తున్నారు. చంద్రబాబు రైతులను మోసం చేశారు. ఎలా బతకాలో మాకు తెలియడం లేదు. – బొడ్డు బుల్లియ్య, రత్నం


బంగారం వేలం వేశారన్నా..





బంగారం రుణాలు కూడా తీసెయ్యలేదు. నోటీసులు ఇస్తున్నారన్నా.. తీరా వడ్డీతో లోను కడదామని వెళితే మా బంగారం వేలానికి వేసేశాం అన్నారు. మేం పేదోళ్లమన్నా. మాకేం లేదు. డ్వాక్రా రుణాలు ఎత్తెయ్యకుండా వడ్డీ మీద వడ్డీ వేసి కట్టమని ఒత్తిడి చేస్తున్నారన్నా. నువ్వు రావాలి.. నాన్నగారి మాదిరిగా మాకు కొండంత అండగా ఉండాలి. – నవ్యశ్రీ, శ్రావణి

ప్రకృతి విధ్వంసకుడు చంద్రబాబు




దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రకృతి ప్రేమికుడిగా పేరు తెచ్చుకుంటే చంద్రబాబు మాత్రం ప్రకృతి విధ్వంసకుడిగా మారారు. వైఎస్ హయాంలో పంటలకు మద్దతు ధర పెరిగింది. సహకార సంఘాలను బలపరచడంతో రైతులు ఆనందంగా ఉండేవారు. భారతదేశ చరిత్రలోనే ఒక్క రూపాయి కొత్త పన్ను వేయకుండా రూ.35 వేల కోట్ల బడ్జెట్‌ను లక్ష కోట్లకు తీసుకెళ్లిన మహానుబావుడు రాజశేఖరరెడ్డి. వైఎస్ హయాంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగితే, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక దారుణంగా తగ్గిపోయింది. రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారు. చంద్రబాబు మాత్రం వ్యవసాయంలో వృద్ధిరేటు పెరిగిందంటూ చంకలు గుద్దుకుంటున్నారు. – ఎంవీఎస్ నాగిరెడ్డి

114వ రోజు

17–03–2018, శనివారం

కాకుమాను శివారు, గుంటూరు జిల్లా



మీ నయవంచనకు పరాకాష్ట కాదా?

సామాజిక బాధ్యత నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైదొలగి, గ్రామ పంచాయతీలను అంధకారంలోకి నెట్టివేసిందని.. పాదయాత్రలో నన్ను కలిసిన పలువురు మైనర్ పంచాయతీల సర్పంచులు వాపోయారు. 'సార్.. పంచాయతీలు కరెంటు బిల్లులు చెల్లించలేకపోవడంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిర్దాక్షిణ్యంగా నిలిపేస్తున్నారు. దీనివల్ల తాగునీటి సరఫరా నిలిచిపోయి, వీధిలైట్లు వెలగక గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎప్పుడూ పంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర లేదు' అని సర్పంచులు చెబుతుంటే.. అన్ని వ్యవస్థల్లోనూ, అన్ని వర్గాల ప్రజలకు ఈ పాలకులు చుక్కలు చూపిస్తున్నారనిపించింది.

గతంలో విద్యుత్ బకాయిల చెల్లింపుల్లో ప్రభుత్వాలు మైనర్ పంచాయతీలకు పూర్తి సహకారం అందించేవి. ప్రజలకు తాగునీటి ఇబ్బందులుగానీ, వీధిలైట్ల సమస్యగానీ తలెత్తేది కాదు. పంచాయతీలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా తోడ్పాటునందివ్వకుండా.. వాటి అధికారాలన్నింటినీ పూర్తిగా హరించివేస్తూ.. వాటిని నిర్వీర్యం చేస్తూ.. ప్రాథమిక విధులను కూడా నిర్వహించలేని దుస్థితికి నెట్టివేసిన పాలకుడు.. నేడు బిల్లులు కట్టలేదనే నెపంతో కరెంటు సరఫరా నిలిపివేయడం అత్యంత దారుణం. 'సార్.. మైనర్ పంచాయతీలకు ఆదాయం లేదు. నిధులూ లేవు. మేము విద్యుత్ బకాయిలు ఎలా కట్టాలి? బకాయిలు చెల్లించకపోతే చెక్ పవర్ రద్దు చేస్తామంటూ అధికారులు బెదిరిస్తున్నారు' అని ఆ ప్రతినిధులు చెబుతుంటే.. మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి ప్రభుత్వమే దగ్గరుండి తూట్లు పొడవడం అన్యాయమనిపించింది.

బీకేపాలెంలో ఐదుగురు మహిళలు కలిశారు. నిజంగా వారి జీవితాల్లో విధి నింపిన విషాదమెంత ఉందో.. పాలకుల కర్కశత్వమూ అంతే ఉంది. మరియమ్మ, రత్తమ్మ, సంతోషం, దయమ్మ, సామ్రాజ్యం అనే ఆ ఐదుగురి భర్తలూ వివిధ కారణాలతో చనిపోయారు. వారందరిదీ ఒకే రకమైన వ్యథ. 'అన్నా .. మేమంతా నిరుపేద దళితులం. మాకు వితంతు పింఛన్ అందితే కొంత భరోసా ఉంటుందని ఆశించాం. ప్రతి జన్మభూమిలోనూ అర్జీలు పెడుతున్నాం. వారు తిరస్కరిస్తూనే ఉన్నారు. కారణాలడిగితే చెప్పరు. జన్మభూమి కమిటీలు మాపై కక్షగట్టినట్టు వ్యవహరిస్తున్నాయి' అని వారు చెబుతుంటే నిజంగా చాలా బాధనిపించింది.

ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. రాష్ట్రంలోని మైనర్ పంచాయతీలకు విద్యుత్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని మీ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పారు. కాగా.. నేడు బిల్లులు చెల్లించలేదనే నెపంతో విద్యుత్ సరఫరా నిలిపివేసి.. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం మీ నయవంచనకు పరాకాష్ట కాదా?

వై.యస్. జగన్

ప్రజా సంకల్ప యాత్ర | మరిన్ని చిత్రాలు టాబ్లాయిడ్‌లో

భారీ ప్రయోగాలకు ఇస్రో సిద్ధం

ఇస్రో చైర్మన్ శివన్ వెల్లడి



తిరుమల ఆలయం వద్ద ఇస్రో చైర్మన్ శివన్

సాక్షి, తిరుమల: రానున్న రెండేళ్లలో భారీ ప్రయోగాలకు సిద్ధమవుతున్నామని ఇస్రో చైర్మన్ కైలాసవడివూ శివన్ అన్నారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాక ఆయన తొలిసారిగా శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకోవటం ఆనందంగా ఉందన్నారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) ద్వారా ఈనెల 29న జీఎస్ఎల్‌వీ–ఎఫ్08 రాకెట్ పంపుతున్నామన్నారు. ఇక పీఎస్ఎల్‌వీతోపాటు జీశాట్–11 ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశ పెడతామన్నారు. తుఫాను సమయాల్లో మత్స్యకారుల నావిగేషన్‌కు ఉపయోగపడేలా కొత్తగా మొబైల్ యాప్ సిద్ధం చేశామని, త్వరలోనే దీన్ని కేంద్రప్రభుత్వం ద్వారా విడుదల చేస్తామన్నారు. ఇస్రో ప్రయోగాల ద్వారా ప్రైవేట్ రంగాల్లోనూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరిగాయన్నారు. శాటిలైట్ ఎడ్యుకేషన్ విధానానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధంగా ఉన్నామని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు.

శ్రీశైలంలో ఘనంగా ప్రభోత్సవం



శ్రీశైలంలో భక్తులతో పోటెత్తిన పాతాళగంగ తీరం

శ్రీశైలం: శ్రీశైలంలో ఉగాది మహోత్సవాల్లో భాగంగా శనివారం లక్షలాది మంది భక్తజనం మధ్యన శ్రీశైలేశుని ప్రభోత్సవం ప్రభవిల్లింది. సాయంత్రం 5.30 గంటలకు శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల సాయంకాల పూజల అనంతరం ఆలయప్రాంగణం నుంచి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగిస్తూ రథశాల వద్దకు తీసుకు వచ్చారు. అర్చకులు, వేదపండితులు ప్రభోత్సవ ఆరంభపూజలను నిర్వహించి అత్యంత వైభవంగా ప్రభోత్సవాన్ని ప్రారంభించారు. పవిత్రమైన అమావాస్య ఘడియలు ఉండడంతో పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఉగాది పర్వదినం నాడు జరిగే స్వామివార్ల రథోత్సవానికి ముందు రోజు ప్రభోత్సవం నిర్వహిస్తారు. స్వామి అధిష్ఠించిన రథం సజావుగా సాగి ఉత్సవం నిరాటకంగా సాగడానికి ఈ ప్రభోత్సవాన్ని జరుపుతారని వేదపండితులు తెలిపారు. రాత్రి 8 గంటలకు స్వామి, అమ్మవార్లు నందివాహనంపై దర్శనమివ్వగా, శ్రీభ్రమరాంబాదేవి మహాసరస్వతిగా భక్తులను అభయమిస్తూ కనిపించారు. శివదీక్షా శిబిరాల వద్ద కన్నడిగుల వీరాచార విన్యాసాలు ఆకట్టుకున్నాయి. దాదాపు 3 లక్షలకు పైగా భక్తులు ప్రభోత్సవాన్ని తిలకించినట్లు అధికారుల అంచనా.

హైకోర్టు మాజీ న్యాయమూర్తి ధర్మారావు అంత్యక్రియలు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుమారుడు రాహుల్

ముమ్మిడివరం: రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎలిపే ధర్మారావు భౌతిక కాయానికి శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ధర్మారావు స్వగ్రామం తూర్పు గోదావరి జిల్లా అయినవిల్లి మండలం క్రాపలో అనారోగ్యంతో ఈ నెల 15వ తేదీన మృతి చెందిన విషయం విదితమే. ఆయన భౌతిక కాయానికి సొంత పొలం అయిన ముమ్మిడివరం మండలం అనాతవరం శివారం సావరం కొబ్బరి తోటలో అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ధర్మారావు భౌతిక కాయాన్ని ఉంచి ఊరేగింపుగా అంత్యక్రియల ప్రదేశానికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన కుమారుడు రాహుల్ హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో వరుసకు సోదరుడైన రాష్ట్ర హైకోర్టు జడ్జి నక్కా బాలయోగి, హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పి.వినోద్‌కుమార్, పల్లె నాగేశ్వరరావు, హైకోర్టు న్యాయవాదులు జయప్రకాష్, గెడ్డం సతీష్, కొండలరావు, కె.అరుణ, నిమ్స్ సూపరింటెండెంట్ బి.రవికుమార్, నగరం మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, గ్రామస్తులు పాల్గొన్నారు.

మనకిది కీలక సమయం

టీడీపీ ఎంపీలతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: ఇది టీడీపీకి కీలకమైన సమయమని, పార్టీ ఎంపీలంతా చురుకుగా, ఉత్సాహంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. అవిశ్వాసంపై సరైన సమయంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. శనివారం ఉండవల్లిలోని తన నివాసం నుంచి పార్టీ ఎంపీలు, అసెంబ్లీ వ్యూహ కమిటీ ప్రతినిధులతో ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అవిశ్వాసంపై లోక్‌సభలో సోమవారం ఓటింగ్‌కు పట్టుబట్టాలని, డివిజన్ కోరాలని సూచించారు. ఆరుగురు సభ్యుల ఎంపీల బృందం ఢిల్లీలోనే ఉండి అన్ని పార్టీల నేతలను వ్యక్తిగతంగా కలిసి టీడీపీ ప్రతిపాదించిన అవిశ్వాసానికి మద్దతు కూడగట్టాలని ఆదేశించారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపే చూస్తోందని, జాతీయ స్థాయిలో ఏపీ ప్రజల గొంతు వినిపించామన్నారు. ప్రతిపక్ష నేత జగన్, జనసేన అధ్యక్షుడు పవన కల్యాణ్ కేంద్రాన్ని ప్రశ్నించకుండా తనను విమర్శిస్తున్నారని చెప్పారు. రాజ్యసభలో తాను మాట్లాడుతుండగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అడ్డుకోవాలని చూసినా రాష్ట్ర ప్రజల మనోభావాలను సభ దృష్టికి తెచ్చానని ఎంపీ సుజనా చౌదరి చెప్పారు. ఢిల్లీలో ఇప్పటివరకు తాము కలిసిన పార్టీల నేతలు వెల్లడించిన అభిప్రాయాలను లోక్‌సభా పక్షనేత తోట నరసింహం సీఎంకు వివరించారు. అనేక పార్టీలు ఏపీకి మద్దతుగా ఉన్నాయన్నారు.

గుంటూరు ఘటన శాఖాపరమైన వైఫల్యం

గుంటూరులో అతిసారం ప్రబలి పలువురు మృతి చెందడం శాఖాపరమైన వైఫల్యమని చంద్రబాబు చెప్పారు. ఒక వ్యక్తి వైఫల్యం పది మంది మృతికి కారణం కావడం దురదృష్టకరమన్నారు. శనివారం తన నివాసం నుంచి మున్సిపల్ కమిషనర్లు, పట్టణాభివృద్ధి శాఖాధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఘటనపై వెంటనే నివేదిక పంపాలని ఆదేశించారు. బాధితులను వెంటనే పరామర్శించలేక పోయారని, పరిహారం కూడా అందించలేక పోయారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాలు, నగరాల్లో పైపులైన్ల లీకేజీలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

వైశ్య ద్రోహి చంద్రబాబు

- ఓటు బ్యాంకులా వాడుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ మండిపాటు
- వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని బాబు మొండిచేయి



మాట్లాడుతున్న వెలంపల్లి శ్రీనివాస్, చిత్రంలో ఆతుకూరి ఆంజనేయులు, కుప్పం ప్రసాద్, గుబ్బా చంద్రశేఖర్ తదితరులు

విజయవాడ సిటీ: వైశ్యులను ఓటు బ్యాంకులా వాడుకుంటున్న సీఎం చంద్రబాబు వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించకుండా ద్రోహం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేతలు ధ్వజమెత్తారు. శనివారం విజయవాడలోని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెలంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆతుకూరి ఆంజనేయులు, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, పార్టీ రాజకీయ సలహా కమిటీ సభ్యుడు గుబ్బా చంద్రశేఖర్ తదితరులు విలేకరుల సమావేశం నిర్వహించారు. నంద్యాల ఉప ఎన్నికల సమయంలో వైశ్యుల ఓట్ల కోసం చంద్రబాబు అనేక వాగ్దానాలు చేశారని వెలంపల్లి శ్రీనివాస్ చెప్పారు. వాటిలో ముఖ్యంగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారన్నారు. తీరా అవసరం తీరాక వైశ్యులకు బడ్జెట్‌లో ముష్టి రూ.30 కోట్లు విదిల్చారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైశ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ వైశ్య కుటుంబాలకు చెందిన పలువురు గుమస్తాలుగా, తోపుడు బళ్లు, టిఫిన్ సెంటర్ల ద్వారా పొట్టకూటి కోసం పనిచేస్తున్నారని చెప్పారు. లక్షల మంది పేదలుగా ఉంటే బడ్జెట్‌లో అరకొరగా కేటాయించడం ఏమిటన్నారు. ఈమాత్రం కేటాయింపులకే మంత్రి శిద్దా రాఘవరావు, టీజీ వెంకటేష్‌లు సన్మానాలు చేయించుకోవడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇతర సామాజిక వర్గానికి ఏటా రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తానని చెప్పిన చంద్రబాబు మూడేళ్లలో కేవలం రూ.280 కోట్లు మాత్రమే విడుదల చేశారని గుర్తు చేశారు.

అమరావతిలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలి

త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడంతో పాటు నవంబరు 1వ తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఉత్సవాలు నిర్వహించాలని వెలంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భావితరాలు గుర్తుంచుకునేలా అమరావతిలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జీఎస్టీని పేరుతో వాణిజ్యపన్నుల విభాగం వైశ్యులను వేధింపులకు గురి చేయటాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. వైశ్యుల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చకుంటే టీడీపీ సర్కారు వైశ్యుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. సేల్స్ టాక్స్ అధికారుల వేధింపులు పెరిగాయని, భారీ జరిమానాలు విధిస్తున్నారని ఆతుకూరి ఆంజనేయులు పేర్కొన్నారు. అడ్డగోలు జరిమానాలను కట్టవద్దని సూచించారు.

ఆర్యవైశ్యులపై బాబు చిన్నచూపు

రాష్ట్రంలో 40 లక్షల మంది ఓటర్లు ఉన్న వైశ్యులకు రూ.30 కోట్లు కేటాయించడం వారిని అవమానించడమేనని గుబ్బాచంద్రశేఖర్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో వచ్చాక వైశ్యుల న్యాయమైన కోర్కెలను వంద రోజుల్లోనే అమలు చేసేలా వైఎస్ జగన్ హామీ ఇచ్చారన్నారు. ఆర్యవైశ్యులను చంద్రబాబు మొదటి నుంచి చిన్నచూపు చూస్తున్నారని కుప్పం ప్రసాద్ ధ్వజమెత్తారు. విలేజ్ మాల్స్‌ను నెలకొల్పి వ్యాపారాలను దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు.

మీ కుమారుడి అవినీతిని ఆపండి

- స్పీకర్ కోడెలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి హితవు
- ట్రాక్టర్‌కు రూ.50 వేలు చొప్పున వసూలు చేస్తున్నారని ఆరోపణ
- యార్డులో తోపులాట ఘటన రైతుల ఆవేదనకు నిదర్శనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట: నీతులు చెప్పడం మాని.. రొంపిచర్ల మార్కెట్ యార్డులో మీ కుమారుడు, టీడీపీ నాయకులు చేస్తున్న అవినీతిపై విచారణ జరిపించాలని స్పీకర్ కోడెలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గుంటూరు జిల్లా నరసరావుపేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులకు ఇచ్చే మార్కెట్ యార్డు పరికరాలపై కూడా మీ కుమారుడు లంచాలు తీసుకున్నది నిజం కాదా అని కోడెలను ప్రశ్నించారు. ట్రాక్టర్‌కు రూ.50 వేలు, తైవాన్ స్ప్రేయర్‌కు రూ.వెయ్యి చొప్పున రైతుల నుంచి వసూలు చేస్తున్నారని.. ఈ విషయాన్ని టీడీపీకి చెందిన వ్యక్తులే చెప్పారన్నారు. కాగా, రొంపిచర్ల యార్డులో జరిగిన ఘటన రైతుల ఆవేదనకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల వ్యాఖ్యలను గోపిరెడ్డి ఖండించారు. యార్డు ఉద్యోగి చెప్పిన నిర్లక్ష్యపు సమాధానం వల్ల రైతులు స్వల్ప ఆగ్రహానికి గురవ్వడంతో.. తోపులాట జరిగిందే తప్ప మరొకటి కాదన్నారు. అధికారులపై దౌర్జన్యం గురించి స్పీకర్ కోడెల మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. ఆయన గతంలో ఎంతోమంది అధికారులపై దౌర్జన్యం చేశారని గుర్తు చేశారు. ఏఎస్పీ ఆర్పీ మీనా, డీఎస్పీలు మురళీ, వెంకటరామిరెడ్డిపై దౌర్జన్యం చేసిన ఘటనలను గుర్తు తెచ్చుకోవాలననారు. గోగులపాడులో రిగ్గింగ్‌ను అడ్డుకున్న ఓ ఎస్ఐపై చేయిచేసుకున్న చరిత్ర కూడా కోడెలకు ఉందన్నారు.

● తెలంగాణ

విదేశాల్లో ఎంబీబీఎస్‌కూ ‘నీట్’పై.. విద్యార్థుల అభ్యంతరం

- దేశీయ పరీక్షను విదేశాల్లోనూ వర్తింపజేయడం ఏమిటని వాదన
- దీనిపై కేంద్రం, ఎంసీఐకి పలువురు విద్యార్థుల ఫిర్యాదు

సాక్షి, హైదరాబాద్: విదేశాల్లో వైద్య విద్య చదివే విద్యార్థులు సైతం నీట్‌లో ఉత్తీర్ణత సాధించాలనే నిబంధన కొత్త మలుపు తిరుగుతోంది. 2018 మే తర్వాత విదేశాల్లో ఎంబీబీఎస్ అభ్యసించేవారు కచ్చితంగా నీట్ అర్హత సాధించాలని భారత వైద్య మండలి (ఎంసీఐ) ఇటీవల నిర్ణయించింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసి మన దేశంలో ప్రాక్టీస్ చేయాలనుకునే వారు ఎంసీఐ నిర్వహించే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ (ఎఫ్ఎంజీఈ) ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ పరీక్ష పేరును ఎంసీఐ తాజాగా నేషనల్ ఎగ్జిట్ టెస్ట్ (ఎన్ఈటీ) మార్చింది. 2018లో ఎంబీబీఎస్ పూర్తి చేసే ప్రతి విద్యార్థి ఎన్ఈటీలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. దేశ, విదేశాల్లో ఎక్కడ ఎంబీబీఎస్ పూర్తి చేసినా ఎన్ఈటీ ఉత్తీర్ణత సాధిస్తేనే మెడికల్ ప్రాక్టీస్ చేసే అర్హత ఉంటుంది. ప్రస్తుత ఎఫ్ఎంజీఈ కంటే మరింత పకడ్బందీగా ఎన్ఈటీ నిర్వహించేందుకు ఎంసీఐ ఏర్పాట్లు చేసింది. ఇలాంటి తరుణంలో విదేశాలకు వెళ్లే వారికి ముందుగానే నీట్ ఉత్తీర్ణత సాధించాలనే నిబంధన వర్తింపజేయడం విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. విదేశాలలోనే ఎంబీబీఎస్ పూర్తి చేసి, అక్కడే స్థిరపడాలనుకునే వారు ‘నీట్’లో అర్హత సాధించడం ఎందుకనే ప్రశ్న తలెత్తుతోంది. ఈ అంశంపై పలువురు విద్యార్థులు ఇప్పటికే ఎంసీఐకి ఫిర్యాదు చేశారు. దేశంలో ఎంబీబీఎస్ కోర్సు ఐదేళ్లు ఉండగా చైనాలో ఆరేళ్లు, ఫిలిప్పీన్స్‌లో నాలుగున్నరేళ్లు ఉంది. అయితే ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్ కోర్సులో చేరాలంటే అక్కడ ప్రీ మెడికల్ కోర్సు పూర్తి చేయాలి. తాజా నిబంధన ప్రకారం వీరు కూడా నీట్ ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. గతేడాది వెళ్లిన వారు సైతం ఇప్పుడు నీట్ రాయాలనే అంశంపై పలువురు తెలుగు విద్యార్థులు ఇటీవల ఢిల్లీలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జె.పి.నడ్డా, ఎంసీఐ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఢిల్లీ హైకోర్టులో ఈ అంశంపై పిటిషన్ వేశారు. గతేడాది ఫిలిప్పీన్స్‌కు వెళ్లిన వారిలో కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, మంచిర్యాల జిల్లాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు.

పోలవరంపై సమగ్ర ప్రణాళిక

- జలవనరుల శాఖ అధికారులకు నిపుణుల కమిటీ ఆదేశం
- గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు
- అధికారులతో కమిటీ సమీక్షా సమావేశం

సాక్షి, అమరావతి/కోటగుమ్మం(రాజమహేంద్రవరం): పోలవరం ప్రాజెక్టును 2019 మే నెల నాటికి పూర్తి చేయడానికి ‘సమగ్ర కార్యాచరణ ప్రణాళిక’ రూపొందించాలని రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులను కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) చైర్మన్ మసూద్ హుస్సేన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఆదేశించింది. స్పిల్‌వే, స్పిల్ ఛానల్ పూర్తయిన తర్వాతే నదీ ప్రవాహాన్ని మళ్లించి, వర్షాకాలం పూర్తయిన తర్వాత ఒకే సీజన్‌లో ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను నిర్మించి, ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్(ప్రధాన డ్యామ్) పనులను చేపట్టాలని సూచించింది. కుడి, ఎడమ కాలువల పనులతోపాటు నిర్వాసితులకు పునరావాసం, జీవనోపాధిని మెరుగుపర్చడానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించింది. సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనలపై సందేహాలను నివృత్తి చేస్తూ నివేదిక పంపాలని పేర్కొంది. వారం రోజుల్లోగా ఢిల్లీలో డీడీఆర్‌పీ(డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానల్)తో కలిసి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి.. పోలవరం ప్రాజెక్టును గడువులోగా పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తామని స్పష్టం చేసింది.

ఒకే సీజన్‌లో కాఫర్ డ్యామ్‌లు

పోలవరం ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేయడానికి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ హుస్సేన్ నేతృత్వంలో సీఈ పటౌడి, డైరెక్టర్లు అనిల్ జైన్, జీఎల్ బన్సల్‌లు సభ్యులుగా ఉన్న కమిటీ శుక్రవారం ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. పైడిపాక వద్ద పునరావాస కాలనీని సందర్శించింది. రాజమహేంద్రవరంలో శనివారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించింది. కుడి కాలువ పనులు 91 శాతం, ఎడమ కాలువ పనులు 59.6 శాతం, హెడ్ వర్క్స్ 41.2 శాతం.. వెరసి ప్రాజెక్టు పనులు 54.4 శాతం పూర్తయినట్లు పేర్కొన్నారు. దీనిపై నిపుణుల కమిటీ స్పందిస్తూ.. వర్షాకాలం పూర్తయిన తర్వాత ఒకే సీజన్‌లో ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను నిర్మించి, స్పిల్ వే మీదుగా వరదను మళ్లిస్తేనే గడువులోగా పోలవరం జలాశయం పనులు పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని, ఇందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పంపాలని ఆదేశించింది.

అభ్యంతరాలను నివృత్తి చేయాలి

పోలవరం అంచనా వ్యయాన్ని 2013–14 ధరల ప్రకారం రూ.58,319.06 కోట్లకు సవరిస్తూ పంపిన ప్రతిపాదనలను ఆమోదించి, నిధులు విడుదల చేస్తే గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని అధికారులు నిపుణుల కమిటీకి వివరించారు. సీడబ్ల్యూసీ లేవనెత్తిన అభ్యంతరాలను నివృత్తి చేసేలా నివేదిక పంపితే, దాన్ని పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని కమిటీ పేర్కొంది. ఆ నివేదికను మంగళవారం పంపుతామని అధికారులు చెప్పారు. నివేదిక పంపితే కేంద్ర ప్రభుత్వానికి వివరించి వర్క్ స్టాఫ్ ఆర్డర్ అమలును ఎత్తేసేందుకు ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చింది. భూసేకరణను వేగవంతం చేసి, నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో జాప్యం జరగకుండా చూస్తేనే ప్రాజెక్టు గడువులోగా పూర్తవడానికి అవకాశం ఉంటుందని తేల్చిచెప్పింది.

నిధుల విడుదలకు చర్యలు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటివరకూ రూ.13,053.91 కోట్లు ఖర్చు చేశామని నిపుణుల కమిటీకి అధికారులు వివరించారు. ఇందులో ఏప్రిల్ 1, 2014 నుంచి ఇప్పటివరకూ రూ.7918.04 కోట్లు ఖర్చు చేయగా.. కేంద్రం రూ.5,595 కోట్లు విడుదల చేసిందని, 2010–11 నాటి అంచనాల ప్రకారమైతే రూ.1600 కోట్లను కేంద్రం ఇంకా విడుదల చేయాల్సి ఉందని, 2013–14 ధరల ప్రకారమైతే రూ.2,400 కోట్లకుపైగా విడుదల చేయాల్సి ఉంటుందని చెప్పారు. వాటిని రీయింబర్స్ చేస్తే పనుల్లో జాప్యం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై కమిటీ స్పందిస్తూ... బకాయిపడిన నిధులను విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

పోలవరం పనులు 54.4 శాతం పూర్తి

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటివరకూ 54.4 శాతం పనులు పూర్తయ్యాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ప్రాజెక్టులె పనుల పురోగతి పట్ల నిపుణుల కమిటీ సంతృప్తి వ్యక్తం చేసిందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శనివారం పోలవరం ప్రాజెక్టుపై నిర్వహించిన సమీక్ష అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టును 2019 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రాజెక్టుకు రూ.2,723 కోట్ల నిధులు రావాల్సి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల్లో పురోగతి గతం కంటే మెరుగ్గా ఉందని సీడబ్ల్యూసీ చైర్మన్ సయ్యద్ మసూద్ హుస్సేన్ పేర్కొన్నారు. గత అక్టోబరులో నిపుణుల కమిటీ పర్యటించిందని, ఇప్పుడు పనుల్లో పురోగతి కనిపిస్తోందన్నారు.

● తెలంగాణ

భువనగిరి టూ ఆస్ట్రేలియా

- భువనగిరి ఖిలాపై శిక్షణ పొంది ఆస్ట్రేలియాలో పర్వతారోహణ
- ఏడుగురు సభ్యుల బృందంలో నలుగురు రాష్ట్ర యువకులు
- ఏపీ నుంచి ఇద్దరు




ఆస్ట్రేలియాలోని కోసియాజుకో పర్వతంపై జాతీయ జెండా ఎగరవేస్తున్న యువకులు

భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఖిలాపై శిక్షణ పొందిన ఏడుగురు యువకులు ఈనెల 14న ఆస్ట్రేలియాలో 2,228 మీటర్ల ఎత్తున్న కోసియాజుకో పర్వతాన్ని అధిరోహించారు. ఈ పర్వతంపై భారత పతాకాన్ని ఎగురవేసి దేశ ఖ్యాతిని చాటారు. ఎవరెస్టు పర్వతారోహకుడు బచేనపల్లి శేఖర్‌బాబు ఆధ్వర్యంలో వీరు ఈ నెల 8వ తేదీన హైదరాబాద్ నుంచి బయలుదేరి 10వ తేదీన ఆస్ట్రేలియాలోని సిడ్నీకి చేరుకున్నారు. అనంతరం ఈ యువకుల బృందం కేవలం మూడు రోజుల్లో ఆస్ట్రేలియాలో ఉన్న సుమారు 10 పర్వతాలను అధిరోహించింది. ఇందులో న్యూ సౌత్‌వేల్స్ రాష్ట్రంలో ఉన్న అత్యంత ఎత్తయిన కోసియాజుకో పర్వతాన్ని కూడా అధిరోహించారు. వీరిలో తెలంగాణకు చెందిన ఆనంద్, అలీ అహ్మద్, బి.రాఘవేంద్ర, తిరుపతిరెడ్డి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సత్యారావు, రఘునాథ్‌రెడ్డితో పాటు పశ్చిమ బెంగాల్‌కు చెందిన కృష్ణ ఉన్నారు.

నానో.. నథింగ్ ఇంపాజిబుల్

- కార్బన్ నానో ట్యూబ్‌లతో భారీ ఫిల్టర్ రూపొందించిన ‘మ్యాటర్‌షిఫ్ట్’
- ఫిల్టర్‌లో ఒక చదరపు మీటర్‌కు 250 లక్షల కోట్ల నానో ట్యూబ్‌లు!
- దీనితో అసాధ్యాలన్నీ సుసాధ్యమంటున్న అమెరికా కంపెనీ
- అతి చవకగా ఉప్పు నీటిని మంచినీటిగా మార్చుకోవచ్చు
- గాల్లోని కార్బన్‌డైయాక్సైడ్‌ను పెట్రోలు, డీజిల్‌గా మార్చుకోవచ్చు
- మ్యాటర్‌షిఫ్ట్ ఆవిష్కరణతో ఇంకెన్నో ప్రయోజనాలు: నిపుణులు



గాల్లోని కార్బన్‌డైయాక్సైడ్.. పెట్రోలు, డీజిల్‌గా మారిపోతే.. సముద్రపు ఉప్పునీరు చిటికెలో మంచినీరైపోతే.. మందుల ఫ్యాక్టరీ మొత్తం చిన్న పెట్టెలో ఇమిడిపోతే.. ఇవన్నీ అతి తక్కువ ఖర్చుతో ఏ మాత్రం శ్రమ లేకుండా జరిగిపోతే.. అంతా బాగానే ఉందిగానీ ఇదంతా జరిగేపనేనా అనుకుంటున్నారా.. ఇంకొన్నేళ్లు ఆగండి.. నానో టెక్నాలజీతో జరిగే ఆ అద్భుతాలు చూసి ‘వావ్’.. అనక మానరు!

ఒకప్పుడు అసాధ్యమనుకున్న పనులు ఇకపై చాలా సింపుల్‌గా జరుగుతాయని చెబుతోంది అమెరికా కంపెనీ మ్యాటర్‌షిఫ్ట్!. ఈ మధ్యే వీళ్లు కార్బన్ నానో ట్యూబ్‌లతో ఓ ఫిల్టర్ తయారు చేశారు. దీన్నిగాని వాడారంటే.. ఈ భూమ్మీద పరిష్కరించలేని సమస్య అంటూ ఉండదని చెబుతున్నారు. అబ్బో.. అంతగొప్పదా ఈ ఫిల్టర్.. అనుకుంటున్నారా? వివరంగా తెలుసుకోండి.. తర్వాత మీరే అంటారు.. ‘అబ్బో’ అని!!

ఏమిటీ కార్బన్ నానో ట్యూబ్!

కార్బన్ నానో ట్యూబ్.. క్లుప్తంగా చెప్పుకుంటే అతి సూక్ష్మమైన గొట్టం. ఎంత సూక్ష్మమంటే.. వెంట్రుకలో యాభై వేల నానో ట్యూబ్‌లు ఇమిడిపోతాయి. వజ్రాల మాదిరి కార్బన్‌తో తయారవుతుంది కాబట్టి ఈ గొట్టాలు దృఢంగా ఉంటాయి. సూక్ష్మాతి సూక్ష్మం కాబట్టి వీటి ద్వారా నిర్దిష్ట పరిమాణంలోని అణువులే ప్రయాణించగలవు. ఇన్ని మంచి లక్షణాలు ఉన్నా ఈ ట్యూబ్‌ల తయారీలో ప్రధానమైన చిక్కుంది. భారీ సైజులో తయారు చేయడం చాలా కష్టం. అందుకే ఇప్పటివరకూ చాలా మంది శాస్త్రవేత్తలు పరిమిత స్థాయిలోనే తయారు చేసి.. వాటితో చేయగల అద్భుతాల గురించి చెబుతూ వచ్చారు. మ్యాటర్‌షిఫ్ట్ కంపెనీ మాత్రం ఈ ఇబ్బందులన్నీ అధిగమించింది. ఫలితంగా కార్బన్ నానో ట్యూబుల ఫిల్టర్లను భారీ సైజులో తయారు చేయడం మొదలుపెట్టింది. ఇళ్లల్లో నీటి శుద్ధి కోసం రివర్స్ ఆస్మాసిస్ ఫిల్టర్లు వాడుతూంటాం కదా.. కార్బన్ నానో ట్యూబ్ ఫిల్టర్లూ అచ్చం ఇలాగే ఉంటాయి.

పిసరంత స్థలంలో కోట్లకు కోట్లు

మ్యాటర్ షిఫ్ట్ తయారు చేస్తున్న ఫిల్టర్లలో ఎన్ని కార్బన్ నానో ట్యూబ్‌లు ఉంటాయో తెలుసా? ఒక్కో చదరపు మీటర్‌లో 250 లక్షల కోట్లు! కార్బన్ నానో ట్యూబ్‌లను మనకు కావల్సిన విధంగా డిజైన్ చేసుకోవచ్చు. ఈ డిజైన్ల ద్వారా ఉప్పు నీటిని మంచినీటిగా మార్చుకోవడం మొదలు ఎక్కడికక్కడ మందులు తయారు చేసుకోవడం వరకూ అనేక రకాల పనులకు వాడుకోవచ్చు. ఈ గొట్టాల చివర ఇతర పరమాణువులు అతికించి ఇతర ప్రయోజనాలూ పొందొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. నానో టెక్నాలజీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేందుకు మ్యాటర్ షిఫ్ట్ ఆవిష్కరణ ఉపయోగపడుతుందని చెబుతున్నారు. కార్బన్ నానో ట్యూబ్‌ల ఫిల్టర్లు అణుస్థాయిలో ఫ్యాక్టరీలుగా పనిచేస్తూ కొత్త, వినూత్న పదార్థాలను తయారు చేయగలవంటున్నారు.

ఏమేం చేయొచ్చంటే..

కార్బన్ నానో ట్యూబ్ ఫిల్టర్లతో సాధ్యం కాని పనంటూ ఏదీ లేదని ముందే చెప్పుకున్నాం. ప్రస్తుతానికి మాత్రం గాల్లోంచి కార్బన్‌డైయాక్సైడ్ పీల్చుకొని పెట్రోలు, డీజిల్ లాంటి ఇంధనాలుగా మార్చేందుకు మ్యాటర్‌షిఫ్ట్ ప్రయత్నాలు మొదలెట్టింది. ఇంకో ఆసక్తికర విషయమేంటంటే.. పీల్చుకున్న కార్బన్‌డైయాక్సైడ్, ఇతర లవణాలను త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ సాయంతో భవనాల నిర్మాణానికి పనికొచ్చే పదార్థాలుగా కూడా మార్చవచ్చు. ఆస్పత్రులు, ఇతర అవసరమైన ప్రదేశాల్లో గాల్లోంచే ఆక్సిజన్‌ను వేరుచేసి వాడుకునేందుకు వీలవుతుంది. భారీ లోహాలు, ప్రమాదకర రసాయనాలున్న మట్టినీ సులువుగా శుద్ధి చేయొచ్చు. ముఖ్యంగా అత్యంత చవకగా సముద్రపు నీటిని మంచినీటిగా మార్చేయొచ్చు. ‘నిర్లవణీకరణ’ అనే ఈ ప్రక్రియ చవకగా జరిగితే ప్రపంచవ్యాప్తంగా అనేక వివాదాలు పరిష్కారమవుతాయని తెలిసిందే. ప్రస్తుత పద్ధతుల కంటే కనీసం 4 రెట్లు తక్కువ ఖర్చు నిర్లవణీకరణకు అవుతుందని అంచనా.

చవకైన, మెరుగైన వైద్యానికి..

కార్బన్ నానో ట్యూబ్ ఫిల్టర్లను చవకైన, మెరుగైన వైద్యానికి ఉపయోగించుకోవచ్చు. యాంటీబాడీలను వేరు చేయడం మొదలు ఎక్కడికక్కడ మందుల తయారీకి వీటిని వాడుకోవచ్చు. ఒక్కో కార్బన్ నానో ట్యూబ్‌లో సూక్ష్మస్థాయిలో ముందులు నింపి అవసరమైన చోటే విడుదలయ్యేలా చేయొచ్చు. ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న లిథియం అయాన్ బ్యాటరీలతో మరింత ఎక్కువ ప్రయోజనం పొందేందుకూ వీటిని వాడుకోవచ్చు. మనిషి ఇతర గ్రహాలపై జీవించాల్సి వస్తే అక్కడ కూడా ఈ టెక్నాలజీ అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. – సాక్షి హైదరాబాద్

ఆన్‌లైన్‌లో సేవలు పొందే వారు ఆధార్ తదితర వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని యూఐడీఏఐ సూచించింది. గూగుల్‌లో మేరా ఆధార్, మేరీ పెహ్‌చాన్ పేరుతో సెర్చ్ చేస్తే ఆధార్ పీడీఎఫ్ తేలికగా దొరుకుతోందంటూ వచ్చిన వార్తలను ఖండించింది.



అధికారం కోసం నాటకాలు

బూటకపు వాగ్దానాలతో మోదీ మోసగించారు

- కాంగ్రెస్ ప్లీనరీలో ప్రధానిపై నిప్పులు చెరిగిన సోనియా
- ప్రధాని తీరుపై ప్రజలు విసిగిపోయారు
- వారు ద్వేషాన్ని పెంచితే.. మేం ప్రేమను పంచుతాం: రాహుల్
- ఈవీఎంల రద్దు, పొత్తులు, రుణమాఫీపై తీర్మానాలు

న్యూఢిల్లీ

సమగ్రాభివృద్ధి, అవినీతిపై పోరాటం అంటూ బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను మోసం చేశారని యూపీఏ చైర్‌పర్సన్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆరోపించారు. అధికారాన్ని అందుకునేందుకు నాటకాలు ఆడారని విమర్శించారు. ఢిల్లీలో ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ 84వ ప్లీనరీని ఉద్దేశించి శనివారం సోనియా ప్రసంగించారు. తన ప్రసంగంలో ప్రధాని మోదీని లక్ష్యంగా తీవ్రమైన విమర్శలు చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశానికి వివక్ష, అహంకార,కుట్రపూరిత రాజకీయాలనుంచి విముక్తి కల్పించాలన్నారు. మోదీ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని.. ఎన్డీయే ప్రభుత్వం విద్వేషాలను రెచ్చగొడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ విమర్శించారు. ఉపాధి కల్పనలో మోదీ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్లీనరీలో పార్టీ లక్ష్యాలను నిర్దేశిస్తూ వ్యవసాయం, రాజకీయ పరిస్థితులపై పోరాటం, యువత, ఉపాధికల్పన, పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం తదితర అంశాలపై రూపొందించిన తీర్మానాలను ఆమోదించారు.

కుట్రపూరితంగా అధికారంలోకి..

'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, నా ఖావూంగా – నా ఖానేదూంగా అంటూ మోదీ ఇచ్చిన నినాదాలన్నీ నాటకాలే. అధికారాన్ని అందుకునేందుకు పన్నిన కుట్రలే' అని మోదీపై ఘాటుగా విమర్శలు చేశారు. నిరంకుశ మోదీ ప్రభుత్వంతో కాంగ్రెస్ పోరాడుతోందని పేర్కొన్న సోనియా.. 2014లో అధికారంలోకి వచ్చేందుకు మోదీ చేసిన వాగ్దానాలన్నీ బూటకమేనని ప్రజలు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. 'మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ వర్ధిల్లింది. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో కోట్ల మంది పేదరికం నుంచి బయటకువచ్చారు. కానీ నేటి మోదీ ప్రభుత్వం ఆ విధానాలను బలహీనపరిచింది. అధికారంలో ఉండేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. కానీ కాంగ్రెస్ ఇలాంటి రాజకీయాల ముందు మోకరిల్లదు' అని సోనియా విమర్శించారు. మోదీ ప్రభుత్వ అవినీతిని ఆధారాలతో సహా బయటపెడతామన్నారు. 'పార్టీని బలోపేతం చేయటమే మన మొదటి ప్రాధాన్యం కావాలి. కాంగ్రెస్ ఒక పార్టీ కాదు. ఒక ఆలోచన. కొత్త అధ్యక్షుడు రాహుల్ గాంధీకి కార్యకర్తలు, నాయకులు సంపూర్ణ మద్దతు తెలపాలి' అని సోనియా కోరారు.



కాంగ్రెస్ ప్లీనరీలో రాహుల్ గాంధీ, సోనియా, మన్మోహన్, ఆంటోనీ, ఆజాద్, ఖర్గే

రాహులే ప్రధాని: సిద్దరామయ్య

త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు లౌకికవాదం, మతతత్వం మధ్య జరుగుతున్న పోరాటమని ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య పేర్కొన్నారు. 2019 ఎన్నికలకు ఈ ఎన్నికల ఫలితాలే తొలి అడుగన్నారు. '2019లో రాహుల్ గాంధీ ప్రధాని కాకుండా ఎవరూ అడ్డుకోలేరు. భారీ మెజారిటీతో మళ్లీ కర్ణాటకలో అధికారంలోకి వస్తాం' అని సిద్దరామయ్య తెలిపారు.

ప్లీనరీ తీర్మానాలు

భావసారూప్య పార్టీలను కలుపుకుని సహకారాత్మక విపక్షాన్ని రూపొందించాలన్న తీర్మానానికి ప్లీనరీలో కాంగ్రెస్ పార్టీ ఆమోదం తెలిపింది. పొత్తులతో 2019లో బీజేపీ–ఆరెస్సెస్ కూటమిని ఓడించేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్లాలని నిర్ణయించింది. 'దేశానికి స్వాతంత్య్రాన్ని అందించిన నేతల మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ముందుకు నడిపిస్తుంది. బీజేపీ నేతృత్వంలో దేశంలో నెలకొన్న రాజకీయ అస్థిరతను కాంగ్రెస్ మాత్రమే రూపుమాపగలదు' అని ఈ రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. గణతంత్ర, ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలను కాపాడేందుకు పార్టీ కార్యకర్తలంతా సిద్ధమవ్వాలని తీర్మానంలో పేర్కొన్నారు. దీంతోపాటుగా ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ పేపర్లతో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని కూడా తీర్మానించారు. ఈవీఎంలు దుర్వినియోగం అవుతున్నాయని.. తద్వారా ఎన్నికల వ్యవస్థపై నమ్మకం పోకుండా బ్యాలెట్ పేపర్లతో ఓటింగ్ సరైనదని తీర్మానంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో దేశంలో సమతుల్యత నెలకొనేలా మీడియా వ్యవహరించాలని కోరారు. అంతర్గత భద్రత, యువత, మహిళల సాధికారత, సామాజిక న్యాయం తదితర అంశాలనూ తీర్మానంలో ప్రస్తావించారు.

రుణమాఫీ చేస్తాం..

తాము అధికారంలోకి వస్తే చిన్న, సన్నకారు రైతుల రుణాలన్నీ మాఫీచేస్తామని పార్టీ తీర్మానంలో పేర్కొంది. 2009లో యూపీఏ ప్రభుత్వం చేసినట్లుగానే ఈసారీ మాఫీ చేస్తామని వెల్లడించింది. 'వ్యవసాయం, ఉపాధికల్పన, పేదరిక నిర్మూలన' పేరుతో పంజాబ్ సీఎం అమరీందర్‌సింగ్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 2022 కల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ మోదీ ప్రభుత్వం బూటకపు ప్రచారం చేస్తోందని ఆయన విమర్శించారు. రైతులకు మద్దతు ధరను పెంచటం, అటవీ ఉత్పత్తులపై గిరిజనులకే అధికారాన్ని కల్పించటం తమ పార్టీ లక్ష్యాలని పేర్కొన్నారు. పేదలకు జరిగే లబ్ధిని ఆధార్ ద్వారా అడ్డుకోకుండా కాంగ్రెస్ భరోసా ఇస్తుందని తీర్మానంలో పేర్కొన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రాగానే.. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని సమీక్షిస్తామని వెల్లడించారు. అధికారంలోకి రాగానే దేశంలో ఉన్న ఒక శాతం అత్యంత ధనికుల నుంచి 5 శాతం సెస్ వసూలుచేసి 'పేదరిక నిర్మూలన నిధి' ఏర్పాటుచేస్తామన్నారు.



తల్లి సోనియాకు రాహుల్ గాంధీ ఆత్మీయ ఆలింగనం

దేశం విసిగిపోయింది: రాహుల్

నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనతో దేశం విసిగిపోయిందని.. అందుకే ప్రత్యామ్నాయం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఉపాధికల్పన, రైతు సమస్యల పరిష్కారంలో దారుణంగా విఫలమైందన్నారు. 'కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశాన్ని ఏకం చేసి.. ముందుకు తీసుకెళ్తుంది. అధికార పార్టీ విద్వేషాన్ని రెచ్చగొడుతోంది. కానీ మేం.. సోదరభావాన్ని, ప్రేమను పంచుతాం. అదే మాకు, వారికి ఉన్న తేడా' అని రాహుల్ తెలిపారు. తన నాయకత్వంలో పార్టీ అనుభవజ్ఞులైన సీనియర్లు, యువరక్తం కలయికతో.. సరికొత్త దిశలో ముందుకెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 'మోదీ పాలనలో ఉద్యోగాల్లేక యువకులు దీనంగా ప్రధాని మోదీవైపు చూస్తున్నారు. తమ పంటలకు సరైన గిట్టుబాటు ధరలేక రైతులు ఆవేదన చెందుతున్నారు. దేశం అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం తీరుతో విసిగి వేసారిపోయింది. అలాంటి వారందరికీ మేం సరైన దారిచూపిస్తామని భరోసా ఇస్తున్నా' అని రాహుల్ తెలిపారు. దేశ ప్రజలందరినీ ఏకం చేసి ముందుకు నడిపించే శక్తి తమ పార్టీ గుర్తు 'హస్తం'కే ఉందన్నారు. 'హిందుత్వతో హిందూయిజానికి సంబంధం లేదు. బీజేపీకి ఉన్న హిందూ ఓటుకు తలవంచాల్సిన పనిలేదు'ని కాంగ్రెస్ సీనియర్‌నేత శశిథరూర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.




అఫ్గాన్‌లో 'ట్రంప్'కు కష్టాలు

కాబూల్: సాధారణంగా తల్లిదండ్రులు తమకు ఇష్టమైన, నచ్చిన పేర్లను పిల్లలకు పెడుతుంటారు. అయితే ఆ పేర్లు కొంచెం విచిత్రంగా ఉంటేమాత్రం అనవసర విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అఫ్గానిస్తాన్‌కు చెందిన సయ్యద్ అసదుల్లాహ్, జమీలా దంపతులకు ఇదే ఇబ్బంది ఎదురైంది. ఎందుకంటే 2016లో పుట్టిన తమ రెండో కుమారుడికి వీరు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టారు. అయితే చిన్నారి ట్రంప్‌కు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల్ని గుర్తుతెలియని వ్యక్తులెవరో ఫేస్‌బుక్‌లో పోస్ట్‌చేయడంతో అసలు వివాదం రాజుకుంది. ముస్లింపేరు పెట్టకపోవడంతో అసదుల్లాహ్‌ను చంపేస్తామని కొంత మంది ఫేస్‌బుక్‌లో హెచ్చరించగా.. మరికొందరు తీవ్ర అభ్యంతరకరమైన కామెంట్లు పెట్టేవారు. ఈ బాధ తట్టుకోలేక ఆయన ఫేస్‌బుక్ ఖాతాను క్లోజ్ చేశారు. ఇరుగుపొరుగువారు కూడా వెంటనే అక్కడ్నుంచి వెళ్లిపోవాలని అసదుల్లాహ్‌ను బెదిరించసాగారు. దీంతో ఆయన స్వస్థలమైన డైకుండీ ప్రావిన్సును వదిలి కాబూల్‌కు వలస వచ్చారు. ఈ విషయమై అసదుల్లాహ్ మీడియాతో మాట్లాడుతూ.. ట్రంప్ రాసిన 'హౌ టు గెట్ రిచ్' పర్షియన్ అనువాదాన్ని చదవడంతో పాటు చాలా పరిశోధన చేసిన తర్వాతే తన కుమారుడికి ట్రంప్ అని పేరుపెట్టినట్లు తెలిపారు.

ఎఫ్‌బీఐ అధికారిపై ట్రంప్ వేటు

వాషింగ్టన్: కీలక సమాచారాన్ని అనధికారికంగా మీడియాకు అందిస్తున్నారనే ఆరోపణలపై ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్‌బీఐ)లో రెండో ర్యాంకు అధికారిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేటు వేశారు. ఆదివారం పదవీ విరమణ చేయనున్న ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్ ఆండ్రూ మెక్‌కాబెపై శుక్రవారం అర్ధరాత్రి ట్రంప్ యంత్రాంగం వేటు వేసింది. 2016 అధ్యక్ష ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై విచారణకు సంబంధించిన కీలక సమాచారాన్ని మీడియాకు వెల్లడిస్తున్నందువల్లే మెక్‌కాబెపై వేటు వేస్తున్నట్టు అటార్నీ జనరల్ జెఫ్ సెషన్స్ శుక్రవారం ప్రకటించారు.

అవసరమైతే 'హద్దు' దాటుతాం: రాజ్‌నాథ్



న్యూఢిల్లీ: దేశ సమైక్యతను కాపాడుకునేందుకు.. అవసరమైతే భద్రతా దళాలు నియంత్రణ రేఖను దాటి ముందుకు వెళ్తాయని హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. జమ్మూకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందని స్పష్టం చేశారు. పాక్ ఎన్ని కుయుక్తులకు పాల్పడినా కశ్మీర్‌ను భారత్ నుంచి వేరు చేయలేదన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన న్యూస్ 18 రైజింగ్ ఇండియా సమిట్‌లో ఆయన ప్రసంగించారు. 'భారత్‌ను అంతర్గతంగా భద్రంగా ఉంచుకుంటాం. అంతేకాదు అవసరమైతే.. దేశాన్ని రక్షించుకునేందుకు సరిహద్దులు దాటి ముందుకు వెళ్తాం' అని వ్యాఖ్యానించారు.

డబ్ల్యూటీవో సమావేశానికి పాక్ దూరం

ఇస్లామాబాద్: వచ్చే వారం ఢిల్లీలో జరిగే ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) సమావేశానికి తాము వెళ్లటం లేదని పాకిస్తాన్ తెలిపింది. తమ రాయబార కార్యాలయం అధికారులను భారత్ వేధిస్తున్నందుకు నిరసనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈనెల 19, 20వ తేదీల్లో ఢిల్లీలో డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి అనధికారిక సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి అమెరికా, చైనా తదితర 50కి పైగా దేశాల ప్రతినిధులు హాజరై వ్యవసాయం, సేవల రంగాలకు సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశానికి వాణిజ్య మంత్రి పర్వేజ్ మాలిక్‌ను పంపరాదని నిర్ణయించినట్లు పాక్ తెలిపింది. దీంతోపాటు ఢిల్లీలోని రాయబారి సొహైల్ మహ్మూద్‌ను పాక్ వెనక్కి పిలిపించుకున్న విషయం తెలిసిందే.

నెహ్రూ విగ్రహంపై నల్లరంగు



బుర్ద్వాన్: పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు బుర్ద్వాన్ జిల్లా కట్వా పట్టణంలో దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి దుండగులు నలుపు రంగు పూశారు. శనివారం ఉదయం ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమివ్వడంతో వారు విచారణ ప్రారంభించారు. బీజేపీ కార్యకర్తలే ఈ చర్యకు పాల్పడ్డారని కాంగ్రెస్ నేతలు ఆరోపించగా, దీంతో తమకు సంబంధమే లేదని బీజేపీ స్పష్టం చేసింది.

బ్రిటిష్ దౌత్యాధికారుల్ని బహిష్కరించిన రష్యా

మాస్కో: రష్యాకు చెందిన 23 మంది దౌత్యాధికారుల్ని బ్రిటన్ బహిష్కరించడంపై పుతిన్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఇందుకు ప్రతిగా మాస్కోలోని 23 మంది బ్రిటిష్ దౌత్యాధికారుల్ని రష్యా బహిష్కరించింది. వీరంతా వారం రోజుల్లోగా మాస్కో నుంచి వెళ్లిపోవాలని రష్యా విదేశాంగశాఖ శనివారం ఓ ప్రకటన జారీచేసింది. అంతేకాకుండా సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని బ్రిటిష్ కాన్సులేట్‌ను మూసివేయాలని రష్యా ఆదేశించింది. ఈ మేరకు మాస్కోలోని బ్రిటిష్ రాయబారి లౌరీ బ్రిస్టోను పిలిపించుకున్న రష్యా విదేశాంగశాఖ.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెల్లడించింది.

లాలూకు అస్వస్థత.. ఆస్పత్రిలో చేరిక

రాంచీ: బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్(69) శనివారం తీవ్ర అస్వస్థతకు లోనుకావడంతో ఆయన్ను ఇక్కడి రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్) ఆస్పత్రిలో చేర్చారు. దాణా కుంభకోణం కేసులో దోషిగా తేలడంతో లాలూ డిసెంబర్ 23 నుంచి రాంచీలోని బిర్సాముండా జైలులో శిక్ష అనుభవిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం లాలూ ఆరోగ్యస్థితిని కార్డియాలజీ విభాగం వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు దాణా కుంభకోణంలో దుమ్కా ట్రెజరీ నుంచి రూ.3.13 కోట్లను అక్రమంగా విత్‌డ్రా చేసిన కేసులో తీర్పును సీబీఐ ప్రత్యేక కోర్టు ఈనెల 19కి వాయిదా వేసింది.

సాగు ఖర్చులన్నీ పెట్టుబడి కిందకే..

దానికి ఒకటిన్నర రెట్లు ఉండేలా మద్దతు ధరను నిర్ణయిస్తాం

- ప్రతిపక్షాలు కావాలని గందరగోళం సృష్టిస్తున్నాయి
- ఢిల్లీలో కృషి ఉన్నతి మేళాలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: పంట పెట్టుబడి కంటే మద్దతు ధర కనీసం ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఉండేలా చేస్తామన్న తమ ప్రభుత్వ హామీపై ప్రతిపక్ష పార్టీల నేతలు కావాలని గందరగోళం సృష్టిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మండిపడ్డారు. పంట పండించడానికి అయ్యే అన్ని ప్రధాన ఖర్చులనూ పెట్టుబడి కింద లెక్కలోకి తీసుకుంటామని ఆయన భరోసానిచ్చారు. మూడు రోజులపాటు ఢిల్లీలో జరుగుతున్న వ్యవసాయ సదస్సు 'కృషి ఉన్నతి మేళా–2018'ని మోదీ శనివారం సందర్శించి అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులు పంట వ్యర్థాలను తగులబెట్టకుండా కాలుష్యాన్ని తగ్గించడంలో తోడ్పడాలన్నారు. 'మద్దతు ధర పెట్టుబడి కంటే కనీసం ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఉండేలా చూస్తామని 2018–19 బడ్జెట్‌లో హామీనిచ్చాం. పెట్టుబడి కిందకు ఏయే ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటారో స్పష్టత లేదంటూ కొందరు గందరగోళం సృష్టిస్తున్నారు. కౌలు డబ్బు, మూలధనంగా తీసుకొచ్చిన డబ్బుకు అయ్యే వడ్డీ, విత్తనాలు, ఎరువులు, రైతు కుటుంబం శారీరక శ్రమకు పరిహారం, కూలీలు, సొంత లేదా అద్దెకు తెచ్చుకున్న ట్రాక్టర్ల వంటి యంత్రాలు, ఎద్దులు, సాగునీటికి అయ్యే ఖర్చు, ప్రభుత్వానికి చెల్లించే డబ్బు తదితరాలన్నింటినీ పెట్టుబడి కింద పరిగణిస్తాం. దీనికి కనీసం ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఉండేలా మద్దతు ధరను నిర్ణయిస్తాం' అని మోదీ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మండీలను వ్యవసాయ మార్కెట్ కమిటీలతో అనుసంధానించేందుకు కృషి చేస్తున్నామనీ, పల్లెల్లోని 22 వేల సంతల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని ఇదివరకే బడ్జెట్‌లో పేర్కొన్న విషయాన్ని మోదీ గుర్తు చేశారు. రైతు ఉత్పత్తి సంఘాలు (ఎఫ్‌పీవో) ద్వారా రైతులు తమ పంటను మరింత మెరుగైన పద్ధతుల్లో విక్రయించి అధిక ఆదాయాన్ని పొందొచ్చని మోదీ సూచించారు. సేంద్రియ విధానంలో పండించిన ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం 'జైవిక్ ఖేతీ' అనే ఓ ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా ఆయన ప్రారంభించారు. 2022 కల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనీ, ఆ దిశగా చకచకా అడుగులు వేస్తోందని మోదీ తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కేంద్రం ఎన్నో ఆదర్శ చట్టాలను రూపొందించిందనీ, వాటిని రాష్ట్రాలు అమలు చేయాలని ఆయన కోరారు. కృషి ఉన్నతి మేళాలో దాదాపు 800 స్టాళ్లు ఏర్పాటు చేసి వ్యవసాయ ఉత్పత్తులు, నూతన విధానాలపై అవగాహన కల్పించారు. ఆదివారంతో ఈ కార్యక్రమం ముగియనుంది.



'కృషి ఉన్నతి మేళా'లో ఏర్పాటైన ఓ స్టాల్‌ను పరిశీలిస్తున్న మోదీ

ఉపయోగమో కాదో చూడండి

కృషి ఉన్నతి మేళా వంటి అవగాహన కార్యక్రమాలు రైతులకు ఏ మేరకు మేలు చేస్తున్నాయో పరిశీలించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్‌ను మోదీ కోరారు. ఆధునిక వ్యవసాయ విధానాలను, ప్రభుత్వ కార్యక్రమాలను రైతుల వద్దకు చేర్చాలంటే ఇలాంటి మేళాలను మారుమూల ప్రాంతాల్లో నిర్వహించాలన్నారు. అవగాహన సదస్సుల్లో రైతులు కొత్త పద్ధతులను క్షుణ్నంగా తెలుసుకోవాలని మోదీ సూచించారు. ఢిల్లీలో కృషి ఉన్నతి మేళాను సందర్శించేందుకు వేలాది మంది రైతులు తరలివస్తున్నారు.

రజనీతో అభిప్రాయభేదాలు: కమల్



సాక్షి ప్రతినిధి, చెన్నై: రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత సహ నటుడు రజనీకాంత్‌తో తనకు అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయని మక్కల్ నీది మయ్యం పార్టీ చీఫ్ కమల్‌హాసన్ చెప్పారు. సినిమాల్లో ఉన్నప్పుడు రజనీతో తనకున్న స్నేహానికి రాజకీయాలు చెక్ పెట్టాయని స్పష్టం చేశారు. ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కమల్ మాట్లాడుతూ.. 'రజనీ రాజకీయాలతో నా రాజకీయ పయనాన్ని పోల్చిచూడవద్దు. రజనీ ఆధ్యాత్మిక రాజకీయాలపై నాకు నమ్మకం లేదు. నాకు ఎలాంటి మతాలు లేవు. అన్ని మతాలు సమ్మతమే. రజనీది ఆధ్యాత్మిక పార్టీ. నా పార్టీది లౌకిక సిద్ధాంతం.. సినిమాల సమయంలో కొనసాగిన స్నేహాన్ని రాజకీయాల్లో ఆశించలేం. రాజకీయాల్లో మా ఇద్దరి మధ్య నెలకొన్న అభిప్రాయభేదాలను తలచుకుంటే బాధగా ఉంది. ఒకరినొకరం విమర్శించుకోకుండా గౌరవప్రదమైన రాజకీయాలు సాగించాలని ఇద్దరం కోరుకుంటున్నాం' అని తెలిపారు. మరోవైపు హిమాలయాల పర్యటనలో ఉన్న రజనీకాంత్ సంపూర్ణ ఆరోగ్య పరీక్షల నిమిత్తం అక్కడి నుంచి నేరుగా అమెరికా వెళ్లనున్నారు.

ఫ్లడ్‌లైట్ల వెలుతురుతో విద్యార్థులకు అస్వస్థత

సాక్షి ప్రతినిధి, చెన్నై: తమిళనాడులోని తిరునెల్వేలి జిల్లా ఏర్వాడి పొత్తయడిలోని ఒక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లడ్‌లైట్ల వెలుగులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. ఫ్లడ్‌లైట్ల వెలుగుల వల్ల కళ్లు తెరవలేని స్థితిలో 60 మంది విద్యార్థులు, 30 మంది తల్లిదండ్రులు సహా 96 మంది ఆస్పత్రి పాలయ్యారు. అయితే బాధితులకు ఎటువంటి ప్రమాదం లేదని, రెండు మూడు రోజుల్లో సాధారణ స్థితికి చేరుకుంటారని వైద్యులు తెలిపారు.

చైనా శాశ్వత అధ్యక్షుడిగా జిన్‌పింగ్



బీజింగ్: చైనా అధ్యక్షుడిగా షి జిన్‌పింగ్ రెండోసారి మళ్లీ ఎన్నికయ్యారు. ఆ దేశ రాజ్యాంగంలో అధ్యక్షుడు రెండు సార్లు మాత్రమే పదవిలో ఉండే నిబంధనను ఎత్తివేస్తూ ఇటీవల చైనా పార్లమెంటు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో రెండో పర్యాయం అధ్యక్షుడిగా ఎన్నికైన జిన్‌పింగ్ (64) అయిదేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత కూడా జీవితకాలం అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవకాశం లభించింది. చైనా సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎంసీ) అధినేతగా కూడా జిన్‌పింగ్ ఎంపికయ్యారు. ఇప్పటికే ఆయన అధికార చైనా కమ్యూనిస్టు పార్టీ (సీపీసీ) ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. జిన్‌పింగ్ విధేయుడు, సన్నిహితుడు వాంగ్ క్విషాన్ (69) చైనా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వాంగ్ ఎన్నికపై పలు విమర్శలు వస్తున్నాయి. 68 ఏళ్లు నిండిన వారు పదవీ విరమణ చేయడం సంప్రదాయం. 69 ఏళ్ల వాంగ్ పదవిలో కొనసాగడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు.

చరిత్రలో అవిశ్వాస తీర్మానాలు..

ప్రస్తుతం దేశంలో అవిశ్వాస తీర్మానాలపై చర్చ జరుగుతోంది. ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇవ్వడమే అందుకు కారణం. ఈ నేపథ్యంలో గతంలో పార్లమెంటులో వివిధ ప్రభుత్వాలు ఎదుర్కొన్న విశ్వాస పరీక్షలు, అవిశ్వాస తీర్మానాలను ఓసారి పరిశీలిద్దాం.

తొలి పదేళ్లలో అవిశ్వాసం రాలేదు..

పార్లమెంటు 66 ఏళ్ల చరిత్రలో లోక్‌సభలో ఇప్పటి వరకు అనేక విశ్వాస, అవిశ్వాస తీర్మానాలపై చర్చ జరిగింది. మెజారిటీ సభ్యుల మద్దతు ఉందని నిరూపించుకోలేకపోయిన ఐదుగురు ప్రధానులు రాజీనామా చేశారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం మొదటి పదేళ్లలో(1952–62) ప్రతిపక్షాల నుంచి ఎటువంటి అవిశ్వాస తీర్మానాలనూ ఎదుర్కొనలేదు. 1963 ఆగస్ట్‌లో మొదటిసారి నెహ్రూ సర్కారుపై లోక్‌సభలో సోషలిస్ట్ నేత జేబీ కృపలానీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. లాల్‌బహదూర్ శాస్త్రి ప్రధానిగా ఉన్న ఏడాదిన్నర కాలంలో ఆయన ప్రభుత్వంపై ఏకంగా మూడు అవిశ్వాస తీర్మానాలను (1964లో ఒకటి, 65లో రెండు) ప్రతిపక్షాలు ప్రవేశపెట్టాయి. అయితే నెహ్రూ, శాస్త్రిల హయాంలో కాంగ్రెస్‌కు పార్లమెంటులో భారీ మెజారిటీ ఉన్న కారణంగా ఆ అవిశ్వాసాలన్నీ వీగిపోయాయి. ఇందిరాగాంధీ ప్రభుత్వంపై రికార్డు స్థాయిలో 15 అవిశ్వాస తీర్మానాలను ప్రతిపక్షాలు ప్రవేశపెట్టాయి.



ఓడి రాజీనామా చేసిన వాజ్‌పేయి

1999 ఏప్రిల్‌లో బీజేపీ నేతృత్వంలోని కూటమి నుంచి అన్నాడీఎంకే బయటకు వెళ్లిపోవడంతో బలాన్ని నిరూపించుకోవాల్సిందిగా వాజ్‌పేయిని రాష్ట్రపతి ఆదేశించారు. ఈ విశ్వాస పరీక్షలో ఒక్క ఓటు తేడాతో వాజ్‌పేయి ప్రభుత్వం ఓడిపోయింది. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై 1987లో తెలుగుదేశం నేత సి.మాధవరెడ్డి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా అది మూజువాణి ఓటుతో వీగిపోయింది. పీవీ నరసింహారావు నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం (1991–96) మూడు అవిశ్వాస తీర్మానాలు ఎదుర్కొని ఐదేళ్లు నిలబడగలిగింది. చివరగా 2003లో వాజ్‌పేయి ప్రభుత్వంపై లోక్‌సభలో కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా వీగిపోయింది.

– సాక్షి నాలెడ్జ్ సెంటర్

ఇప్పుడు రెండు తీర్మానాలు

ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని, హోదా కోసం ఎందాకైనా అనే నినాదంతో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ నాలుగేళ్లుగా సాగిస్తోన్న పోరాటానికి చివరికి అధికార తెలుగుదేశం తలొగ్గక తప్పలేదు. 'హోదా సంజీవని కాదు, ప్యాకేజీ మిన్న' అని ఇప్పటి వరకూ వాదిస్తూ వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చివరికి కేంద్ర సర్కారుపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రజాభిప్రాయానికి భయపడి తొలుత వైసీపీ ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తానని ప్రకటించి చివరి నిమిషంలో విడిగా నోటీసు ఇచ్చారు. ఒకే అంశంపై మోదీ సర్కారుకు వ్యతిరేకంగా రెండు అవిశ్వాస తీర్మానాల నోటీసులు వచ్చాయి. కాంగ్రెస్ సహా అనేక ప్రతిపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ప్రకటించాయి.

సాక్షి పెళ్ళిచూపులు

ఆదివారం 18-3-2018

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కాపు 28Y/5'10"H/B.Tech/ Andhra Bank/ Asst Mngr / 55,000/-pm/ వెల్‌సెటిల్డ్ అయిన వరుడుకి వధువు కావలెను. Ph: 8142220475 [HA-457]

కుల పట్టింపులేదు/ రెండవ సంబంధం 28Y/5'10"H/B.Tech/ SBI / Asst Mngr / 55,000/-pm/ వెల్‌సెటిల్డ్ అయిన వరుడుకి వధువు కావలెను. Ph: 8142220817 [HA-457]

కుల పట్టింపులేదు/ 28Y/5'8"H/B.Tech/ SWE/1.2/- PM/ వెల్‌సెటిల్డ్ అయిన వరుడుకి వధువు కావలెను. Ph: 8142220817 [HA-457]

వెలమ/50 Cr (Hyd) 2వ పెళ్ళి / వెల్ సెటిల్డ్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్/ వరుడుకి 1వ, 2వ, డైవర్సీ, విడోస్, CNB వధువు కావలెను. Ph: 9393939962 [H-675326]

బలిజ నాయుడు/31/5'9"/B.Com. Comp/ Manager/MNC/6.75Lac.PA/Hyd అబ్బాయికి బలిజ/కాపు/ ము.కాపు వధువు కావలెను. సం॥ 'శుభమస్తు' Hyd. Ph: 8790690309. [H-675564]

క్రిస్టియన్ మాదిగ/M.Tech IIT/C. Govt. ఇంజినీర్ (రైల్వే)/55,000/-PM/ 5'9" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9885055185. [H-675564]

బ్రాహ్మణ/ఆ రామ ద్రావిడులు/38/MCA/ స్వాతి 3వ పాదం/వాలాఖిలస్య గోత్రం/ 35,000/- జీతం/6 అడుగుల వరుడికి డిగ్రీ చదివిన బ్రాహ్మణ వధువు కావలెను. సంప్రదించండి: 9441564895. [H-675326]

కాపు: 2.వ.పెళ్ళి విడోవర్ 54సం॥లు H.5'7" C.Govt (ONGC) P.M. 1.లక్ష, పిల్లలు ఇద్దరు, (పిల్లలు లేని) హిందు కులం వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర : వాట్సప్ : 9491068035, 9441102936, కొట్టు త్రినాథరావు విద్యా నగర్, ఏలూరు, ప॥గో॥జిల్లా, నో బ్రోకర్స్. [P- 926389]

★★

రెడ్డీస్ ఒంటరి D/B-1979/ చామన ఛాయ/5'.10"/Diploma/క్యాస్ట్ నో బార్, డైరెక్ట్ కాంటాక్ట్. ✆ 9676187360. [T-0941747]

వైశ్య,34 Yrs, 5.10, నెలకు 30 వేలు, స్థలము, ఇల్లు గల అందమైన ఏకైక వరునికి కట్న ప్రసక్తిలేని సాంప్రదాయమైన వధువు కావలెను✆ 77310 16509, 81795 27126 (w) [B-556970]

క్రైస్తవ మాల, 33, 5.3, MBBS, MS. OBG గైనిక్ Rs. 70000/- PM అందమైన వధువు ✆ 83096 92353 [B-0938726]

మాల/క్రిష్టియన్/28/5'6", M.Tech Asst. Professor PVT Engg. College 35,000/- PM 3 crores Property గల అబ్బాయికి వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ అమ్మాయి కావలెను. డైరెక్ట్ Contact : 70136 70100. [V- 681552]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015 Email: kcreddy43@gmail.com

వధువు కావలెను

Reddy/ V. Big Business / B.Tech/MS /200 Cr+V. Smart/27/6 Feet * Cont: K.C. Reddy Mar Bur, B. Hills, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ Divercee / MBA/32/5'7"/125 Cr * 38/5'9"/ 60 Cr * MS-USA/ 38/5'8"/30 Cr * Cont: K.C. Reddy Mar Bur, B. Hills, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ Business / B.Tech / MBA/ 29/5'10"/ 200 Cr * 31/5'10"/150 Cr * 29/6'/200 Cr * 28/5'8"/200 Cr *31/5'9"/200 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ IIT/B. Tech /BITS/MS/USA * 32/ 6'/ 300 K * 30/5'11"/200K *32/6'/150K / 30 Cr * 29/5'10"/105K * 30/5'7"/150 K / 70 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309

Reddy/ MBBS / Res-Doc-USA *30/5'10" * 27/5'7" * 30/5'7" * 31/5'7"* 31/6' * 28/6'/ 50 Cr* Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MBBS / PG/ Doc * 29/5'11"/Gen - Med /Both Govt/ Seats * Ortho/28/5'11" * Eye/31/5'10" * Med 27/5'7 1/2" * Cont: K.C. Reddy. Ph: 9347807015

Reddy/ B.Tech / MS / H1/USA/100Cr / 27/ 5'11" /100K * 25/6'/150 Cr/27/5'10"/75 Cr * 28/ 5'8"/30 Cr * 28/5'11"60 Cr* Cont: K.C. Reddy,Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ USA - Citizen/ * 27/5'8"/50 Cr * 30 /5'11" * BS/MS * 28/5'11" * Doc/ 28/6'/50 Cr * Doc- Div. 36/5'8"/20 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ IIT/B.Tech / M.Tech / India Job * 30/ 5'7"/35L/Yr /15 Cr *30/5'9" /16L/Yr *31 /5'10"/ 22L/ Yr * 28/6'12/ Yr/ 50 Cr* Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ Govt / Very Big Officer/M.Tech (IIT) / Asst Director (Scientific Operations) / 27/6'* Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/ B.Tech / Most Beautiful/ 25 /5'6"/ 50 Cr+Need - India- Well Settled * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/ Rich / Beautiful/ B.Tech / 24/5'3"/ 50Cr *26/5'3 1/2"/ 40 Cr * 30/5' 2 1/2" /100 Cr * 27/5'3"/40 Cr * 28/5'6"/100 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309

Reddy/B.Tech /MS/H1/USA / 26/5'3 / 50 Cr *26/5'7"/30 Cr * 26/5'3"/40 Cr *Cont: K.C. Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/IIT/ BITS/ USA *30/5'5"/200 K * 29/5'4"/200K * 28/5'4" * 26/5'7"*27/5'2"/ 110K * 27/5'5" * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/MBBS/PG * 22/5'5"/30 Cr * MD (Radiology) / 26/5'5"/10 Cr * DER/27/5'5"/ 5 Cr Gynec/29/5'4"* Cont: K.C. Reddy Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/MBBS / Res-Doc-USA * 26/5'7"/ 50 Cr *29/5'5" *28/5'6" *26/5'5"/100 Cr * Cont: K.C. Reddy Marriage Bureau, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/Divercee/ Most Beautiful & Rich / B.Tech / 28/5'6"/25 Cr * 31/5'2 1/2"/ 10 Cr * Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/ (Catholic) Most Beautiful / B.Tech/ SWE / Hyd/ 45K/m 29/5'7" * B.Tech / 24/5'7"/25 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9347807015

Reddy/ B.Tech / MBA / Own Business/ Hyd/ Most Beautiful / 28/5'3"/20 Cr * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Sc / MBA / Most Beautiful / 28/5'3"/ 40 Cr / Royal Family * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

[D-061]

కులప్రసక్తి లేదు 39.y/5'5"/Fair/ Job/ 5Cr గల వరుడుకి 5'3"/ 5'4" వైట్/రెడ్ కలర్ గల అందమైన వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర : 62813 38593. [P- 926390]

కమ్మ 2వ పెళ్ళి విడోవర్/52 సం॥/H.5'7" C.Govt (BSNL) PM 60,000/- (పిల్లలు లేని కమ్మ వధువుకావలెను) డైరెక్ట్ వాట్సప్ : 9441598689. గంటా శ్రీనివాసరావు విద్యానగర్, ఏలూరు ప॥గో॥ జిల్లా, నో బ్రోకర్స్. [P- 926391]

కాపు/65 సం॥/ విడో / ప్రైవేట్ జాబ్ / ఒంటరి వరునికి ఏ బాదరబందీలేని / డైవర్సీ/ విడో/ అనాథ వధువు కావలెను. సంప్ర॥ 8297211014 [H-684548]

బ్రాహ్మిన్/29/ ఆరువేల N/BE/ SW/ 70 వేలు / ఆర్థికంగా OK గల వరుడికి వధువు కావలెను.& ST /నాయక్/Govt/ 40 వేలు / Govt ఉద్యోగి వధువు కావలెను. 9490570029/9154969331 [H-684844]

Padmashali / 31/ 5'8"/PG/ Hyd / Seeks Suitable Bride / Direct / Contact: 9966123649 [HA-6599]

వరుడు కావలెను



పద్మశాలి/1st మ్యారేజ్/ 28y/5'3"/ గైనకాలజిస్ట్ /12 కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9121598208 [H-675467]

గౌడ్స్/డైవర్సీ/30y/5'4"/C.C. కెమెరా డిస్ట్రిబ్యూటర్/12 కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 8897055133 [H-675467]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, 29, 6', 100 K, SWE, 10 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Pune, 28, 5'10, MS, 25 L P/A, Handsome, 15 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Ongole, 26, 5'10", BE, MS (USA), Rich, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Nalgonda, BE, MS, USA, 26, 5'10", 120 K, Rich, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Residency Doctor, 29, 5'3", 3 Crores, USA, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Nizamabad, BE, MBA, 10 Crores, 23, 5'6", Fair, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS USA, 26, 5'4", Software, H1, Rich, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5'4", 85 K, H 1, USA, 4 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, H1, 27, 5'9", 70 K, USA, 4 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Rayalseema, BE, MS USA, 28, 5'11", Software USA Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి (Now-Hyd), BE, MBA, USA, 28, 5'11" 140 K, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, USA, 27, 6', 3 Crores, Software, H1, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Nellore 23, 5'4", BE Software Engineer, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, 28, 5'2", BE,MBA, Software 8.5 L P/A , Fair , Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818

రెడ్డి BE, MBA, 27, 5'3", 24 L P/A, Rich, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, (MS), 24, 5'5", Rich Family, Fair, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

కమ్మ/డైవర్సీ/42y/5'0"/MA/ఆస్తి కల్గిన పిల్లలు లేని వధువుకు ఆర్థికంగా స్థిరపడిన పిల్లలు లేని Any OC /BC వరుడు కావలెను. Hyd లో స్థిరపడిన వారికి ప్రాధాన్యత Ph: 9246331689, 9398880714 [H-675467]

ముదిరాజ్/26Y/5'4"/MSc/ Govt Teacher/ 50,000/-pm/ వెల్‌సెటిల్డ్ అయిన వధువుకు వరుడు కావలెను. Ph: 8142220475 [HA-457]

అన్నపూర్ణ మ్యారేజెస్

అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు కుదర్చబడును www.annapurnamarriages.com గుంటూరు హెడ్ ఆఫీస్ - 8297547666 విజయవాడ ఆఫీస్-8367255599, ఒంగోలు బ్రాంచ్ ఆఫీస్-8886943666 తెనాలి బ్రాంచ్ ఆఫీస్-8297747666, నెల్లూరు బ్రాంచ్ ఆఫీస్-9397979770 పెళ్ళి కావలసిన వరుడు, వధువు, మీ ఫోటో, మీ పూర్తి వివరములను FREEగా ఇచ్చి IDగా రిజిష్టర్ చేసుకోనగలరు. మన తెలుగు ప్రజలకు శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు...

వధువు కావలెను

రెడ్డి(30256),A-31,5.10, MBBS DNB (Ortho) వెల్‌సెటిల్డ్ Doctor వరుడుకు MBBSచదివిన సాంప్రదాయమైన అందమైన Doctor వధువు కావలెను. 8367255599

రెడ్డి (32364),A-32, 6.3, MBA Business ఆదాయం-50LA/PA ఆస్తిOwnHouse ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8367244499

Hindu Mala (28056),A-30, 5.5, M.Tech, HDFC Bank(Asst.Manager)ఆదాయం-7LA/PAఆస్తిOwn House ప్రాపర్టీ కలిగిన వరుడుకు BTech చదివిన సాంప్రదాయమైన అందమైనవధువుకావలెను. 8297547666

Christian Mala (31550),A-32, 5.9, BTech, Govt Job ఆదాయం-10 LA/PA House & land ప్రాపర్టీ కలిగిన వరుడుకు చక్కటి చదువు కలిగిన అందమైన వధువు కావలెను. 8367244499

Hindu Madiga (28781),A-31, 6.0, BTech, Business ఆదాయం-30 LA ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైనవధువు కావలెను. 8297547666

Christian Madiga (AM29954),A-37, 6.0, B.Sc (Science), Own Manufacturing Company at USA ఆదాయం-41.56 LA/PA ఉన్న వెల్ సెటిల్డ్ వరుడుకు డిగ్రీచదివినఅందమైనవధువుకావలెను8297747666

కమ్మ(32212),A-29, 5.11, MSc(Eng) SWE at USA ఆదాయం-64 LA/PA ఉన్న వెల్‌సెటిల్డ్ వరుడుకు BTech చదివిన సాంప్ర దాయమైన వధువు కావలెను. 8297547666

కాపు(31498),A-33, 5.11, BTech SWE ఆదాయం-12LA/PAఆస్తి-20Lakhsప్రాపర్టీ కలిగినవరుడుకు Degree చదివిన సాంప్రదాయమైన వధువు కావలెను. 8367055599

ఆర్యవైశ్య(25349),A-28, 5.5, BTech SWEఆదాయం-15LA/PA ఉన్న వెల్ సెటిల్డ్ వరుడుకు BTech చదివిన సాంప్ర దాయమైన వధువు కావలెను. 8297747666

బ్రాహ్మణ(07207),A-28, 5.8, MS(Eng) SWE at USA ఆదాయం-80LA/PA ఆస్తి 6Crores ప్రాపర్టీ కలిగినవెల్‌సెటిల్డ్ వరుడుకు BTech చదివిన సాంప్రదాయమైనఅందమైనవధువుకావలెను.8886943666

వరుడు కావలెను

రెడ్డి(11184)A-30 5.3, MD/MS Medical Doctor,(2sites+1flat)1.5Cr ఆస్తికలిగి డాక్టర్ చదివినఅందమైనవధువుకు MD/MS Medical Doctor, వరుడు కావలెను. 8297547666

రెడ్డి(31201)A-26,5.4,MS(Eng),SWE at USA ఆదాయం-52L/Pa,ఆస్తి-1CrLandప్రాపర్టీకలిగిన సాంప్రదాయమైనవధువుకు,MS(Eng)చేసిUSA లోజాబ్‌చేసేవరుడుకావలెను.8367255599

కమ్మ(27554) A-25,5.3, MD/MS (Medical)చదివి,15Crఆస్తికలిగిసాంప్రదాయమైన అందమైన వధువుకు,MD/MS Medical Doctor, వరుడు కావలెను. 8297547666

కమ్మ(33015)A-26, 5.6, MS(Eng), SWE at USA ఆదాయం-47La/Pa, ఆస్తి-3Crప్రాపర్టీ కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు,MS(Eng), SWE at USA లో జాబ్ చేసే చక్కని వరుడు కావలెను. 8367255599

కాపు (32511) A-32, 5.4, B.Tech చదివి, SWEఆదాయం15La/Pa, కలిగిన సాంప్రదాయ మైన వధువుకు SWE జాబ్ చేసే చక్కనివరుడు కావలెను. 8297547666

కాపు (07431) A-28,5.4,MS(Eng),USA ఆదాయం - 60 La/Pa, కలిగిన సాంప్రదాయమైన వధువుకు,MS(Engg)SWEజాబ్ చేసే చక్కని వెల్‌సెటిల్డ్‌వరుడుకావలెను. 8886943666

Christian Mala (25326)A-31, 5.4, M.Pharm: USAలోజాబ్ ఆదాయం-15La/Pa, అందమైన వధువుకు, MS(Engg)చేసి USAలో జాబ్ చేసే చక్కని వరుడు కావలెను. 9397979770

Christian Madiga (16533) A-31, 5.0, B.Sc చదివి Govt.Job ఆదాయం 6 La/Pa, సాంప్రదాయమైనఅందమైన వధువుకు, Govt Job చేసే వరుడు కావలెను. 8297747666

హిందూమాల (31840)A-32,5.4,MS(Eng) at USAఆదాయం-73La/Pa, కలిగిన సాంప్రదాయమైన వధువుకు,MS(Eng) చేసి USA లో జాబ్ చేసే చక్కని వరుడు కావలెను. 8886943666

Hindu Madiga(11912)A-29,5.4, BTech, SWEఆదాయం-9.6La/Pa,ఆస్తి-20 Lakhs, కలిగినసాంప్రదాయమైన వధువుకు BTech చదివి SWEజాబ్‌చేసేవరుడు కావలెను. 9397979770

[G-809334]

మాదిగ / 26Y/ 5'4"H/ B.Tech / SWE/ 60,000/-pm/ వెల్‌సెటిల్డ్ అయిన వధువుకు వరుడు కావలెను. Ph: 8142220475 [HA-457]

కుల పట్టింపులేదు/ రెండవ సంబంధం 26Y /5'4"H/ MBA /Pvt. Job/ 30,000/-pm/ (3 Cr ప్రాపర్టీ & ఇల్లరికం) వెల్ సెటిల్డ్ అయిన వధువుకి వరుడు కావలెను. Ph: 8142220817 [HA-457]

కాపు/విడో/5'5"/28/B.Com,B.Ed/Govt.టీచర్ /50,000/-PM/బిజినెస్/8Cr.ప్రాపర్టీ/ఈ మధ్యనే భర్తను కోల్పోయిన వధువుకు కుల/ఆస్తి ప్రసక్తిలేని ఇల్లరికం వరుడు కావలెను. Ph: 7794925344. [H-675564]

క్షత్రియ/విడో/42/5'4"/రియల్ ఎస్టేట్ బిజినెస్/50,000/-PM గల వధువుకు కుల/ఆస్తి ప్రసక్తిలేని ఇల్లరికం వరుడు కూడా OK. Ph: 7095922464. [H-675564]

రెడ్డి/డైవర్సీ/32/5'4"/MCA/Java Trainer/2L PM/Gunturలో 5 ఎ॥ల్యాండ్ Hydలో ఫ్లాట్లు వెల్ సెటిల్డ్ అందమైన వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9603059815. [H-675564]

క్షత్రియ/లేట్ మ్యారేజ్/37/5'5"/MA సైకాలజీ/MNC కం॥/15L PA/Own House/ 10Cr ప్రాపర్టీ గల ఏకైక వధువుకు కుల ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 8340826530 [H-675564]

SC మాల హిందు/B.Tech/25Yrs/ 5'4"/SWE/Hyd/Infosys\40KPM చాలా అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9705960270. [H-675326]

కాపు/45/5'3"/Govt.గెజిటెడ్ హెడ్ మాస్టర్/విడో పిల్లలు లేరు/సొంత ఇల్లు/23 ఎకరాల పొలం గల మహిళకి వరుడు కావలెను. 9985768035. [H-675326]

రెడ్డి/విడో/కుల, ఆస్తి పట్టింపు లేదు/8 కోట్ల ఆస్తి/29/5'2"/డిగ్రీ/నెలకు మంచి సంపాదన కలిగిన అందమైన వధువుకి ఇల్లరి కపు వరుడు కావలెను. Ph: 9581690158. [H-675326]

★★

కాపు/30/5'5",ప్రమాదంలో ఫ్యామిలీని కోల్పోయిన ఒంటరి వధువుకు కుల, ధన (9 కోట్ల ఆస్తి) ఆసక్తి లేని సంప్రదాయ వరుడు కావలెను. ఫోన్ : 76749 96736. [V- 1850]

వేదికలు



ఫాస్ట్ సెటిల్‌మెంట్ CNOB, I, II అన్ని కులాల వారికి సాఫ్ట్‌వేర్, డాక్టర్, గవర్నమెంట్ బిజినెస్ సంబంధాలకై సంప్రదించగలరు. డ్రీమ్ వెడ్డింగ్ బజార్ 6301621607 [H-675467]

Specially Doct (3000 ప్రొఫైల్స్) MBBS / MD/ MS/DM/BDS/MDS & డా॥కి మాత్రమే 1వ/2వ/లేటు/ దేశ / విదేశ సంబంధాలు అన్ని కులములకు కుదుర్చబడును.9963632698 [H-675467]

కుల పట్టింపు లేనివారికి 2వ, లేట్ సంబంధాలకు ప్రతి ఆదివారం 2 PM-5 PM పరిచయవేదిక జరుగును. 1000 మంది వధూవరుల లిస్ట్ ఇవ్వబడును. కుదర్చబడును. 6301526564 [H-675467]

వెల్‌సెటిల్డ్ & రిచ్ SC మాల, మాదిగ & క్రిస్టియన్స్. అందమైన వధూవరుల సంబంధాలు వెంటనే కుదర్చ బడును. Govt. Pvt, SWE, Dr's, USA, UK, Any Job హోల్డర్స్ & (గ్రూప్స్) సంబంధాలకై సంప్ర॥ 8328398670. [H-675326]

25/3/18న క్రైస్తవ వివాహవేదిక 30 వేలు ప్రొఫైల్స్‌తో 100 మంది Assioats తో అన్ని కులాలు వారికి www.jiomatrimony.in. 8885410555, 8555800692. event@jiomatrimony.in [R-857984]

కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్/ అన్ని కులముల వారికి డైవర్సీస్/ విడోస్/ విడోవర్స్, పెన్షనర్స్‌కు సంబంధములు త్వరగా కుదర్చబడును. స్త్రీలకు ఫ్రీ రిజి॥ 7286931144 [H-675511]

గంగపుత్రుల పెళ్ళి సంబంధాలకై శ్రీ గంగ భావాని గంగపుత్రుల వివాహ పరిచయాలు (అగ్ని కుల, క్షత్రియ, బెస్త, గూండ్ల, జాలరి, వాడ బలిజ & ఇతరత్రా) అంబర్‌పేట్. Hyd. 9000541008 [H- 684872]

అన్ని కుల కులాంతర దేశ, విదేశ 1వ, 2వ, లేట్ ఉన్నత మధ్య తరగతి కుటుంబ సంబంధాలకై సంప్రదించండి. హేమ 7032252439 [HA-704707]

సుజిత్ మ్యారేజ్ బ్యూరో అన్ని కులాలవారికి వయస్సుతో నిమిత్తం లేకుండా వ్యక్తిగత శ్రద్ధతో సర్వీస్ చేస్తూ 1 నెలలో సంబంధం కుదర్చబడును. స్త్రీలకు ఫ్రీ. పు॥ సర్వీస్ చార్జ్ ఓన్లీ. 7893688483 [H-684995]

ఫ్రీ రిజిస్ట్రేషన్ బ్రాహ్మణ మరియు అన్ని కులాల వధూవరులకు సువర్ణ అవకాశం. Just Call : bhavanimatrimony.com/ Ph: 9704656103, 9533608887 [HA-20093]

15 రోజులలో అన్ని కులములకు 1వ, 2వ, లేట్, దేశ, విదేశ సంబంధాలకై వ్యక్తిగతంగా శ్రద్ధతో "పెళ్ళి పుస్తకం" వివాహ వేదిక సంప్ర॥ M. శ్రీనివాస్ రెడ్డి (రిటైర్డ్ ఇంజినీర్) 9133550429 [H-675756]


★★

డి.పద్మశాలి వెల్‌ఫేర్ సొసైటి తెనాలి (గుంటూరు జిల్లా)వారు గత 6 సం॥గా అత్యధిక ప్రొఫైల్స్‌తో ఘనంగా వివాహ పరిచయ వేదిక కార్యక్రమము మా సప్తమ వివాహ పరిచయ వేదిక. 29-04-2018 ఆదివారం ఉ.9 గం-సా. 5గం.వరకు నిర్వహించబడును. Cont: 9963924665, 7207057000 [G-702474]

Mus Saudi Rtd engineer 6.'3, 5.'6', young Excelent health Exceptionally well settle family in Deen Duniya in AP, TS, MAH, Seek bride all sons doctor working soudi Ministry. 8446536665. [C-690539]

అందరి మద్దతు కూడగట్టింది మేమే

- అవిశ్వాస తీర్మానంపై సంతకాల పేరుతో టీడీపీ డ్రామాలు: వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి
- అన్ని పార్టీలను తొలుత సంప్రదించింది మేమే, తీర్మానమూ మాదే
- మేం కలిసేవరకు టీడీపీ నేతలు ఎవరి వద్దకూ వెళ్లలేదు



సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన కోసం పట్టువదలకుండా పోరాడుతున్న తాము అన్ని పార్టీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ అవిశ్వాస తీర్మానానికి మద్దతు కూడగడుతున్నట్లు వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై తాము ప్రవేశపెడుతున్న అవిశ్వాస తీర్మానానికి మద్దతివ్వాలని కోరుతూ పార్లమెంట్‌లో నోటీసులు ఇచ్చిన తొలిరోజైన గురువారమే అన్ని పార్టీల నేతలను కలిసినట్లు 'సాక్షి'తో పేర్కొన్నారు. అంతకుముందు నుంచే దీనిపై అన్ని పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నామని, అసలు తాము కలిసేంతవరకు టీడీపీ వారు ఎవరినీ కలవలేదని వెల్లడించారు. అన్ని పార్టీలను తొలుత సంప్రదించింది తామేనని, పార్లమెంట్ సాక్షిగా ఇది నిరూపణ అయిందని చెప్పారు.

సంతకాల పేరుతో టీడీపీ డ్రామాలు

'అవిశ్వాస తీర్మానంపై నోటీసు అందిందని సభాపతి ప్రకటించగానే మాకు మద్దతుగా అందరూ లేచి నిలబడ్డారు. కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, ఖర్గే సహా ఆ పార్టీ నేతలంతా నిలుచున్నారు. సీపీఎం ఎంపీలతోపాటు సమాజ్‌వాదీ పార్టీ నేత ములాయం, ఆ పార్టీ ఎంపీలంతా మద్దతుగా నిలబడ్డారు. సంతకాలు పెట్టించామని, తామే మద్దతు కూడగట్టామని టీడీపీ నేతలు డ్రామాలు ఆడారు. అవిశ్వాసంపై మల్లికార్జున ఖర్గేను మేం సంప్రదించినప్పుడు "మేం నిలబడతాం.. సంతకాలు ఎందుకు?" అని ఆయన స్పష్టంగా చెప్పారు. సోనియాగాంధీ, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ దినేశ్ త్రివేది కూడా పక్కనే ఉన్నారు. త్రివేది కూడా ఆ మాటే చెప్పారు. సభాపతి సభ సజావుగా లేదని వాయిదా వేసిన అనంతరం నేను వెళ్లి అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా నిలబడిన నేతలందరికీ కృతజ్ఞతలు చెప్పా. సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, ములాయంసింగ్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపా. అప్పుడు ఖర్గే ఏమన్నారంటే "మీరు నిన్న లేఖ ఇచ్చారు. పొద్దున వచ్చి అడిగారు కూడా. ఏపీకి హోదా ఇవ్వాలని మేం అవిశ్వాసానికి మద్దతు తెలపడానికి సిద్ధమయ్యాం. ఈరోజు (శుక్రవారం) పొద్దున 9.30కి టీడీపీ నేతలు మేమూ తీర్మానం పెడుతున్నాం, మద్దతు ఇవ్వాలని కోరారు. అయితే ముందుగా వైఎస్సార్ సీపీ మా మద్దతు కోరినందున వారు పెట్టే తీర్మానానికే మద్దతుగా మేం లేచి నిలబడతామని టీడీపీ వాళ్లకు చెప్పా.. గుర్తు పెట్టుకోండి" అని ఖర్గే నాతో అన్నారు. ఖర్గే ఈ మాటలు అన్నప్పుడు సోనియాగాంధీ, ములాయంసింగ్ యాదవ్ అక్కడే ఉన్నారు. ముందు మేం తీర్మానం ఇచ్చాం కాబట్టి అన్ని పక్షాలను కలిశాం. సంతకాలు పెట్టాలని రూల్ లేదు. 50 మంది లేరన్న అనుమానం ఉన్నప్పుడు సంతకాలు అవసరమవుతాయేమోగానీ లేచి నిలబడడానికి 100 మంది ఉన్నప్పుడు సంతకాలు ఎందుకు? టీడీపీ నేతలు సంతకాలు అని డ్రామాలు ఆడుతున్నారు. హడావుడి చేయడానికి..' అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఏఐఏడీఎంకే, టీఆర్‌ఎస్‌తో కూడా సంప్రదింపులు జరిపినట్లు వెల్లడించారు. 'అవిశ్వాస తీర్మానం చేపట్టేందుకు వీలుగా శుక్రవారం రోజు వెల్‌లోకి వెళ్లొద్దని వారిని కోరాం. కానీ తమ రాష్ట్ర సమస్యలపై పోరాడుతున్నామని వారు చెప్పారు...' అని సుబ్బారెడ్డి తెలిపారు. తాము ఇప్పటికీ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని వైవీ చెప్పారు.

బాబు ఎన్నిసార్లయినా యూటర్న్ తీసుకుంటారు: ఎంపీ మేకపాటి



అవిశ్వాసానికి వివిధ పక్షాల మద్దతు అంశంపై వైఎస్సార్ సీపీ లోక్‌సభాపక్ష నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డిని సంప్రదించగా 'ఇప్పటికే అన్ని పార్టీల నేతలతో సంప్రదింపులు జరిపాం. మద్దతు కూడగట్టాం. మళ్లీ కూడగడతాం. పార్లమెంట్‌లో జరిగింది ప్రజలంతా చూశారు. సీఎం చంద్రబాబునాయుడు ఇప్పుడు మేల్కొని అంతా తామే చేశామన్నట్టుగా పత్రికల్లో రాయించుకుంటున్నారు. ఆయనకు నైతిక విలువలు లేవు. ఉన్నట్టుండి యూటర్న్ తీసుకుని తానే పోరాడుతున్నట్టు మభ్యపెడుతున్నారు. మీదగ్గర ప్రసార సాధనాలు ఉండొచ్చు. పత్రికలు ఉండొచ్చు.. కానీ ప్రజలంతా గమనిస్తున్నారు.. మేం మద్దతు కోరినప్పుడు ఏ పార్టీ కాదనలేదు. చంద్రబాబును ఎవరు నమ్ముతారు? ఆయన్ను దేశంలో ఎవరూ నమ్మరు. పరమ మోసగాడని తేలిపోయింది.. బాబు విశ్వసనీయత లేని వ్యక్తి అని అందరికీ తెలుసు. ఎవరన్నా ఒకరో ఇద్దరు ఉండొచ్చు గానీ అందరూ తెలుసుకుంటారు. బీజేపీ గ్రాఫ్ పెరిగినప్పుడు చంద్రబాబు బతిమలాడుకుని అక్కడ చేరారు. ఇప్పుడు గ్రాఫ్ పడిపోతోందని విడిపోయారు. మళ్లీ పెరిగితే మళ్లీ కలుస్తారు. ఇలా ఎన్నిసార్లయినా యూటర్న్ తీసుకుంటారు. ఆయన్ను నమ్మి అప్పటికప్పుడు మద్దతు ఇచ్చారని అనడం హాస్యాస్పదం.. ఒకరోజు అవిశ్వాసానికి మేమెందుకు సపోర్ట్ చేస్తామంటాడు. మరోరోజు సపోర్ట్ చేస్తామంటాడు. మరో రోజు మేమే పెడతామంటాడు. ఇన్ని విన్యాసాలు చేస్తుంటే ప్రజలకు అర్థం కాదా? ప్రజలు అమాయకంగా ఉన్నారా?' అని పేర్కొన్నారు.



శుక్రవారం లోక్‌సభలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటన చేస్తున్న సమయంలో అవిశ్వాసానికి మద్దతుగా నిలబడిన సోనియా గాంధీ(వృత్తంలో), ఇతర కాంగ్రెస్ ఎంపీలు

హోదాకు మద్దతుగా కాంగ్రెస్ ప్లీనరీలో తీర్మానం

ఏపీకి ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటన



మీడియాతో మాట్లాడుతున్న రఘువీరా తదితరులు

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్లీనరీలో రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. పార్టీ లోక్‌సభాపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 'అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రధాన పార్టీల ఏకాభిప్రాయం తరువాతే యూపీఏ ప్రభుత్వం తెచ్చిన ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టం ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఏర్పడ్డాయి. 2014 ఫిబ్రవరి 20న పార్లమెంట్‌లో నాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఏపీకి ఇతర అంశాలతోపాటు ప్రత్యేక హోదాను ప్రకటించారు. కానీ ఇప్పటివరకు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడమే కాకుండా విభజన చట్టంలోని అనేక హామీలను అమలు చేయకపోవడంపై కాంగ్రెస్ ఆందోళన చెందుతోంది. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని, ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేయడాన్ని పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రధాని ఇచ్చిన హామీలను, ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలు, ఏపీకి ప్రత్యేక హోదాను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు కాంగ్రెస్ పునరుద్ఘాటిస్తోంది..' అని తీర్మానంలో పేర్కొన్నారు.

'ఏదో ఒక సందర్భంలో కలవాల్సి వస్తుందని ఆనాడే చెప్పా..'

ప్లీనరీలో ఖర్గే ప్రసంగిస్తూ ఏపీ అంశాలను ప్రస్తావించారు. 'రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సమయంలో నేను మాట్లాడుతుండగా నా ముందు వెల్‌లో టీడీపీ వారున్నారు. మరోవైపు టీఆర్‌ఎస్ వారున్నారు. తొలి వరసలో ఉన్న నాకు మాట్లాడే అవకాశమివ్వాలని స్పీకర్‌ను కోరా. ఆ సందర్భంగా నేనో కవిత చదివా. 'మాతో శత్రుత్వం పెట్టుకోండి.. కానీ కొంత అంతరాన్ని పెట్టుకోండి..' అని చెప్పా.. ఎందుకంటే రేపు మనం ఎప్పుడైనా దోస్తులమైతే మీరు సిగ్గుపడకూడదు.. ఈ కవితను నేను టీడీపీనుద్దేశించి అన్నా, వైఎస్సార్‌సీపీ వారినుద్దేశించి అన్నా. ఎందుకంటే వాళ్లు ఇప్పుడు మాముందుకు వస్తున్నారు. నిన్న వారు అవిశ్వాస తీర్మానంపై మద్దతుకోసం నా వద్దకు వచ్చారు. అందరి వద్దకు తిరిగారు. అప్పుడు నాకు నాడు చదివిన కవిత గుర్తుకొచ్చింది.. టీడీపీ మిత్రులకు, వైఎస్సార్‌సీపీ మిత్రులకు నేను ఆనాడే చెప్పా. రేపు ఎక్కడో ఒకచోట మనం కలుస్తాం.. ఏదో ఒక అంశం మీద కలుస్తాం.. అనుకున్నట్టుగానే నిన్న వారు వచ్చారు. మా అధ్యక్షుడిని కలిశారు. సోనియాగాంధీని కలిశారు. ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని సోనియాగాంధీ చెప్పారు. ఈ మేరకు రాహుల్ కూడా స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఆమేరకు మేం నిలబడ్డాం. ఇప్పుడు వీరు కూడా మిత్రులయ్యారు. అందుకే నేను ఆరోజు కొంత అంతరాన్ని పెట్టుకోండి అని చెప్పా..'' అని పేర్కొన్నారు.


84 ప్లీనరీల్లో ప్రతి తీర్మానం అమలైంది: రఘువీరా

ఏపీకి ప్రత్యేక హోదా అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ప్లీనరీకి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక హోదాపై ప్లీనరీలో రాజకీయ తీర్మానం చేయటం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గత 84 ప్లీనరీల్లో చేసిన ప్రతి తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు. దేశంలో యువత, యువశక్తికి రాహుల్‌గాంధీ ప్రతీకగా నిలుస్తున్నారని ఎంపీ కేవీపీ రామచంద్రరావు పేర్కొన్నారు. ప్రత్యేక హోదాపై ప్లీనరీలో తీర్మానం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఏపీ భవన్ వద్ద మిఠాయిలు పంచారు.

ఆర్చరీ వరల్డ్ కప్‌కు జ్యోతి సురేఖ

అంతర్జాతీయ వేదికలపై నిలకడగా రాణిస్తూ సత్తా చాటుతోన్న తెలుగు తేజం వి. జ్యోతి సురేఖ వరుసగా ఎనిమిదోసారి ప్రపంచకప్ ఆర్చరీ టోర్నీకి అర్హత సాధించింది. ఈ మెగా టోర్నీకి అర్హతగా సోనెపట్‌లో నిర్వహించిన కాంపౌండ్ విభాగం క్వాలిఫయింగ్ పోటీల్లో జ్యోతి సురేఖ నిర్ణీత 9 పాయింట్లకుగానూ 7 పాయింట్లు స్కోరు చేసి బెర్త్ దక్కించుకుంది. ఏప్రిల్ 23 నుంచి 29 వరకు షాంఘైలో (చైనా) వరల్డ్‌కప్ స్టేజ్-1, మే 20 నుంచి 26 వరకు అంటాల్యాలో (టర్కీ) వరల్డ్ కప్ స్టేజ్-2 పోటీలు జరుగుతాయి.





ఆశలు ఆవిరి

'ఆల్ ఇంగ్లండ్' సెమీస్‌లో సింధు ఓటమి ● కీలక సమయంలో అనవసర తప్పిదాలు

మరో సుదీర్ఘ సమరం... కానీ ఫలితమే ప్రతికూలం... తొలి మూడు మ్యాచ్‌ల్లో మూడు గేమ్‌లపాటు ఆడి గెలుపొందిన సింధు కీలక సెమీఫైనల్లో మాత్రం ఒత్తిడికి తలొగ్గింది. పాయింట్లు సాధించాల్సిన సమయంలో అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది.

బర్మింగ్‌హామ్: ఆఖరి క్షణం వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన సమరంలో భారత బ్యాడ్మింటన్ స్టార్ పూసర్ల వెంకట (పీవీ) సింధు ఫినిషింగ్ టచ్ ఇవ్వలేకపోయింది. ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో తెలుగు తేజం పోరాటం సెమీఫైనల్లోనే ముగిసింది. శనివారం 79 నిమిషాలపాటు జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ప్రపంచ మూడో ర్యాంకర్ సింధు 21–19, 19–21, 18–21తో ప్రపంచ రెండో ర్యాంకర్ అకానె యామగుచి (జపాన్) చేతిలో ఓడిపోయింది. క్వార్టర్ ఫైనల్లో జపాన్‌కే చెందిన ప్రపంచ చాంపియన్ ఒకుహారాపై అద్భుత విజయం సాధించిన సింధు అదే ఫలితాన్ని సెమీస్‌లో పునరావృతం చేయలేకపోయింది. యామగుచితో ముఖాముఖి రికార్డులో 6–3తో ఆధిక్యంలో ఉన్న సింధు ఈ మ్యాచ్‌లో తొలి గేమ్‌లో 5–0తో ఆధిక్యంలోకి వెళ్లి శుభారంభం చేసింది. ఆ తర్వాత ఇదే జోరు కొనసాగించి 17–10తో ముందంజ వేసింది. ఈ దశలో సింధు ఆటతీరు గతి తప్పింది. వరుసగా ఏడు పాయింట్లు కోల్పోయింది. దాంతో స్కోరు 17–17తో సమమైంది. ఈ సమయంలో సింధు వరుసగా రెండు పాయింట్లు నెగ్గి 19–17తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ ఆధిక్యాన్ని కాపాడుకొని తొలి గేమ్‌ను 20 నిమిషాల్లో సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో యామగుచి తేరుకుంది. సింధు వ్యూహాత్మక ఆటతీరుకు సరైన సమాధానమిస్తూ నిలకడగా పాయింట్లు సాధించింది. సుదీర్ఘంగా సాగిన ర్యాలీలను సింధు పాయింట్లుగా మల్చుకోలేకపోయింది. ఆమె కొట్టిన షాట్‌లు నెట్‌కు తగలడమో లేదా బయటకు వెళ్లడమో జరిగాయి. ఫలితంగా యామగుచి రెండో గేమ్‌ను 21–19తో నెగ్గి మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణాయక మూడో గేమ్‌లో ఇద్దరూ నువ్వా నేనా అన్నట్లు పోరాడారు. పలుమార్లు సుదీర్ఘ ర్యాలీలు కనిపించాయి. ఒకదశలో సింధు 13–7తో ఆరు పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించి విజయం దిశగా సాగింది. అయితే పట్టువదలని యామగుచి పోరాడింది. స్కోరు సమం చేసింది. సింధు 18–17తో ఒక పాయింట్ ఆధిక్యంలో ఉన్న దశలో యామగుచి ఒక్కసారిగా చెలరేగింది. వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి గేమ్‌తోపాటు మ్యాచ్‌ను సొంతం చేసుకొని సింధు ఆశలపై నీళ్లు చల్లింది.

ప్రణయ్‌కు నిరాశ: శుక్రవారం రాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రణయ్ 22–20, 16–21, 21–23తో హువాంగ్ యుజియాంగ్ (చైనా) చేతిలో ఓడిపోయాడు.

నిదహాస్ నీదా... నాదా?

నేడు ముక్కోణపు టి20 టోర్నీ ఫైనల్
బంగ్లాదేశ్‌తో భారత్ అమీతుమీ
జోరుమీదున్న రోహిత్ సేన
నూతనోత్సాహంతో షకీబ్ బృందం



రాత్రి గం.7 నుంచి డి స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

కీలక ఆటగాళ్లు లేకుండానే బరిలో దిగిన యువ టీమిండియా... 'నిదహాస్' ట్రోఫీని ఒడిసి పట్టేందుకు మరొక్క విజయం చాలు. అనవసర ఒత్తిడికి గురికాకుండా మన ఆట మనం ఆడుకుంటే ప్రత్యర్థి బంగ్లాదేశ్‌ను మట్టికరిపించడం ఏమంత పెద్ద కష్టం కాదు. లీగ్ దశలో ఇదే జట్టుపై సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన రోహిత్ బృందం ఆత్మవిశ్వాసం తోడుగా చెలరేగితే సగర్వంగా టైటిల్ అందుకోవడం ఖాయం. అయితే ఆతిథ్య శ్రీలంకపై రెండు లీగ్ మ్యాచ్‌ల్లోనూ సూపర్ ఛేజింగ్ చేసిన బంగ్లాదేశ్ అంతిమ సమరంలో అద్భుతం చేయాలనే పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో టైటిల్ పోరు రసవత్తరంగా సాగే అవకాశముంది.

కొలంబో: టోర్నీ ప్రారంభంలో ఇరు జట్లు తడబడ్డాయి. ఇటు తొలి మ్యాచ్‌లో ఓడిన భారత్ తర్వాత ఘనంగా పుంజుకుంది. అటు బంగ్లాదేశ్ క్రమక్రమంగా ఆట తీరు మెరుగుపర్చుకుంటూ వచ్చింది. స్థాయికి తగ్గ ఆటతో రోహిత్ సేన, పోరాటపటిమతో షకీబ్ బృందం నిదహాస్ ట్రోఫీ ముక్కోణపు టి20 టోర్నీ ఫైనల్ చేరాయి. శక్తిసామర్థ్యాలు, గత రికార్డు చూస్తే టీమిండియాదే పైచేయిగా కనిపిస్తున్నా, సంచలనాల ప్రత్యర్థిని తక్కువ అంచనా వేయలేం. రెండు జట్లలో లోతైన బ్యాటింగ్ లైనప్, ఆల్ రౌండర్లు, నాణ్యమైన స్పిన్నర్లు ఉండటంతో ఆదివారం జరగనున్న తుది సమరం అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది.

టీమిండియాకు 'ఒక్క' లోటు...

మొన్నటివరకు కెప్టెన్ రోహిత్‌శర్మ ఫామ్ భారత్‌కు పెద్ద ఆందోళనగా ఉండేది. ఎట్టకేలకు గత మ్యాచ్‌లో బంగ్లాపైనే అతడు టచ్‌లోకి వచ్చి బెంగతీర్చాడు. ఓపెనర్ ధావన్ సహా రైనా, మనీశ్ పాండే, దినేశ్ కార్తీక్ అందరూ ఈ టోర్నీలో సత్తాచాటారు. దీంతో బ్యాటింగ్ పరంగా ఇబ్బందులేమీ లేవు. యువ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ పవర్ ప్లేలో పొదుపుగా బౌలింగ్ చేస్తూనే వికెట్లు తీస్తున్నాడు. చహల్ గాడిన పడ్డాడు. అయితే... ఉనాద్కట్, సిరాజ్ ఇద్దరూ విఫలమవడంతో రెండో ప్రధాన పేసర్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో పేస్ ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ ఉన్నందున సిరాజ్ స్థానంలో దీపక్ హుడా, అక్షర్ పటేల్‌లలో ఒకరిని తీసుకునే అవకాశం కనిపిస్తోంది. తొలుత బ్యాటింగ్‌కు దిగితే 200పైగా పరుగులు సాధించి ప్రత్యర్థిని మానసికంగా ఒత్తిడిలోకి నెట్టాలి. బౌలింగ్ చేయాల్సి వచ్చినా 160లోపు కట్టడి చేస్తే ఛేదనలో ఇబ్బందులు ఎదురవవు.

బంగ్లాతో పారాహుషార్...

భారత్ స్థాయిలో ఆటగాళ్లు లేకున్నా బంగ్లాదేశ్‌ను తక్కువ అంచనా వేయలేని పరిస్థితి. ఆతిథ్య శ్రీలంకపై రెండు మ్యాచ్‌ల్లోనూ వారి పోరాటం విస్మరించలేనిది. తమీమ్ ఇక్బాల్, లిటన్ దాస్, సౌమ్య సర్కార్, ముష్ఫికర్‌లకు తోడు కెప్టెన్ షకీబుల్ హసన్ రాకతో బ్యాటింగ్ బలం మరింత పెరిగింది. సారథ్య బాధ్యతల ఒత్తిడి లేకపోవడంతో గత మ్యాచ్‌లో మహ్ముదుల్లా అద్వితీయంగా ఆడాడు. ముస్తఫిజుర్, రూబెల్ పదునైన పేసర్లు. స్పిన్‌లో మెహదీ హసన్‌కు షకీబ్ తోడయ్యాడు. వీరంతా సమష్టిగా ఆడితే భారత్‌కు కష్టాలు తప్పవు. గత మ్యాచ్‌లో ఆడిన జట్టునే బంగ్లా ఫైనల్‌కు బరిలో దించే అవకాశాలు ఉన్నాయి.

తుది జట్లు (అంచనా)

భారత్: రోహిత్‌శర్మ (కెప్టెన్), ధావన్, రైనా, రాహుల్, పాండే, కార్తీక్, విజయ్‌శంకర్, వాషింగ్టన్ సుందర్, శార్దుల్, చహల్, దీపక్ హుడా/అక్షర్ పటేల్/సిరాజ్.

బంగ్లాదేశ్: షకీబుల్ హసన్ (కెప్టెన్), తమీమ్ ఇక్బాల్, లిటన్ దాస్, సౌమ్య సర్కార్, ముష్ఫికర్ రహీమ్, మహ్ముదుల్లా, షబ్బీర్, మెహదీ హసన్, రూబెల్ హుస్సేన్, ముస్తఫిజుర్, నజ్ముల్ ఇస్లాం.

పిచ్, వాతావరణం

మరోసారి పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. రాత్రి వేళలో ఆకాశం మేఘావృతంగా ఉంటుంది. వర్షంతో మ్యాచ్‌కు ఆటంకం లేదు.

7 భారత్, బంగ్లాదేశ్ జట్లు టి20 ఫార్మాట్‌లో ఇప్పటి వరకు 7 సార్లు తలపడ్డాయి. ఏడింటిలోనూ భారత్‌నే విజయం వరించింది.




'శ్రీలంకతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టి20ల్లో ఉండాల్సిన నాటకీయత, ఉద్వేగాలు అన్నీ కనిపించాయి. విజేతగా నిలిచినందుకు మేం అదృష్టవంతులం. స్ట్రైక్ రొటేట్ చేసి మహ్ముదుల్లాకు బ్యాటింగ్ వచ్చేలా చూడాలనుకున్నా. ఫైనల్లో భారత్ కఠిన ప్రత్యర్థే. కానీ మా జోరు కొనసాగిస్తాం.'

–బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్

షకీబ్, నూరుల్ మ్యాచ్ ఫీజులో కోత

కొలంబో: శ్రీలంకతో శుక్రవారం చివరి లీగ్ మ్యాచ్ సందర్భంగా అంపైర్ నిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కిన బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబుల్ హసన్... క్రీడా స్ఫూర్తిని దెబ్బతీసేలా ప్రవర్తించాడని పేర్కొంటూ అతడి మ్యాచ్ ఫీజులో ఐసీసీ 25 శాతం కోత విధించి, ఒక డి మెరిట్ పాయింట్ ఇచ్చింది. దీంతోపాటు మ్యాచ్‌కు అప్రతిష్ఠ తెచ్చేలా వ్యవహరించినందుకు బంగ్లాదేశ్ సబ్‌స్టిట్యూట్ నూరుల్ హసన్ మ్యాచ్ ఫీజులోనూ 25 శాతం కోత పెడుతూ, ఒక డి మెరిట్ పాయింట్ కేటాయించింది. శనివారం ఈ ఆటగాళ్లిద్దరూ ఐసీసీ రిఫరీ క్రిస్ బ్రాడ్ ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా వాదనలేమీ లేకుండానే వారిపై నిర్ణయం తీసుకున్నారు. 'మ్యాచ్ ఎంత ఉత్కంఠగా ఉన్నా శుక్రవారం ఘటన ఏ స్థాయి క్రికెట్‌లోనూ సహించరానిది. షకీబ్‌ను నాలుగో అంపైర్ అదుపు చేయలేకపోయినా, ఫీల్డ్ అంపైర్లు నూరుల్–తిసారా మధ్య కలుగజేసుకోకపోయినా పరిస్థితులు దారుణంగా మారేవి. ఈ ఇద్దరు ఆటగాళ్లు పరిధిని అతిక్రమించారు' అని క్రిస్ బ్రాడ్ స్పష్టం చేశాడు.

విదర్భ 800/7 డిక్లేర్డ్



నాగ్‌పూర్: రెస్టాఫ్ ఇండియాతో జరుగుతోన్న ఇరానీ కప్ మ్యాచ్‌లో విదర్భ పట్టు బిగించింది. 800/7 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన ఆ జట్టు అనంతరం ప్రత్యర్థి కీలక వికెట్లు తీసి ఆధిపత్యం కొనసాగించింది. నాలుగో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి రెస్టాఫ్ ఇండియా 6 వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసింది. ప్రస్తుతం నాలుగు వికెట్లు చేతిలో ఉన్న ఆ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 564 పరుగులు వెనుకబడి ఉంది. పేస్ బౌలర్ రజనీశ్ గుర్బానీ (4/46) ధాటికి 98 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన ఆ జట్టును ఆంధ్ర ఆటగాడు హనుమ విహారి (171 బంతుల్లో 81 బ్యాటింగ్; 10 ఫోర్లు), జయంత్ యాదవ్ (62 బ్యాటింగ్; 9 ఫోర్లు) ఆదుకున్నారు. వీరిద్దరు అభేద్యమైన ఏడో వికెట్‌కు 139 పరుగులు జోడించారు. ఓపెనర్ పృథ్వీ షా (51; 7 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించగా... ఈ సీజన్‌లో పరుగుల వరద పారిస్తున్న సమర్థ్ (0), మయాంక్ అగర్వాల్ (11)లతో పాటు కెప్టెన్ కరుణ్ నాయర్ (21), మరో ఆంధ్ర ఆటగాడు శ్రీకర్ భరత్ (0), అశ్విన్ (8) విఫలమయ్యారు. అంతకుముందు 702/5తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన విదర్భ అపూర్వ్ వాంఖడే (157; 16 ఫోర్లు, 6 సిక్స్‌లు) అద్భుత శతకంతో భారీ స్కోరు చేయగలిగింది.

ఐఎస్ఎల్ చాంప్ చెన్నైయిన్

ఫైనల్లో బెంగళూరు ఎఫ్‌సీపై గెలుపు ● 'హీరో ఆఫ్ ద లీగ్' సునీల్ చెత్రి



ఐఎస్ఎల్ ట్రోఫీతో చెన్నైయిన్ ఆటగాళ్ల సంబరం

బెంగళూరు: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) ఫుట్‌బాల్ టోర్నీలో భారత క్రికెటర్ ధోని, బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ టీమ్ చెన్నైయిన్ ఎఫ్‌సీ మళ్లీ మెరిసింది. ఈ లీగ్‌లో రెండోసారి టైటిల్ సాధించింది. శనివారం జరిగిన ఫైనల్లో చెన్నయిన్ 3–2 గోల్స్ తేడాతో బెంగళూరు ఎఫ్‌సీపై విజయం సాధించింది. బ్రెజిలియన్ ఆటగాళ్లు మెల్సన్ అల్వెస్ రెండు గోల్స్, రాఫెల్ ఆగస్టో ఒక గోల్ చేసి చెన్నైయిన్‌ను గెలిపించారు. డిఫెండర్ మెల్సన్ అల్వెస్ (17వ ని., 45వ ని.) అసాధారణ ప్రదర్శనతో చెలరేగాడు. ఆట ఆరంభంలోనే భారత స్టార్ సునీల్ చెత్రి (9వ ని.) గోల్ చేసి బెంగళూరును ఆధిక్యంలో నిలబెట్టగా... ఎనిమిది నిమిషాల వ్యవధిలోనే మెల్సన్ గోల్ చేసి స్కోరు సమం చేశాడు. ద్వితీయార్ధంలో మిడ్‌ఫీల్డర్ రాఫెల్ ఆగస్టో (67వ ని.) కీలకమైన గోల్ చేయడంతో... ప్రత్యర్థి జట్టు బెంగళూరు తరపున మికు (ఇంజూరి టైమ్ 90+2) చివరి నిమిషాల్లో గోల్ చేసినా లాభం లేకపోయింది. ఈ మ్యాచ్‌లో నమోదైన ఐదు గోల్స్‌లో నాలుగు హెడర్ ద్వారానే వచ్చాయి. చెన్నైయిన్ జట్టు 2015 సీజన్‌లోనూ టైటిల్ గెలిచింది. లీగ్‌లో రెండుసార్లు విజేతగా నిలిచిన అట్లెటికో డి కోల్‌కతా (2014, 2016) సరసన చేరింది. మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో బెంగళూరు ఎఫ్‌సీ స్టార్ సునీల్ చెత్రి 'హీరో ఆఫ్ ద లీగ్', గోవా ఫార్వర్డ్ ఆటగాడు ఫెర్రాన్ కొరొమినస్‌కు 'గోల్డెన్ బూట్', ఉదంత (బెంగళూరు) 'పాస్ ఆఫ్ ద సీజన్', కాల్డరన్ (చెన్నైయిన్) 'ఫిటెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద లీగ్', లాల్‌రుతర (కేరళ బ్లాస్టర్స్) 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ద లీగ్' అవార్డులు అందుకున్నారు.

హైదరాబాద్‌లో డేనైట్ టెస్టు?

బీసీసీఐ, సీఓఏ పరిశీలన ● విండీస్, ఆసీస్ సిరీస్‌లకు వేదికలు ఖరారు



న్యూఢిల్లీ: హైదరాబాద్ క్రికెట్ అభిమానులకు ఇది కచ్చితంగా శుభవార్తే. నెలల వ్యవధిలోనే ఇక్కడ టెస్టు, వన్డే జరగనుంది. పైగా ఆ టెస్టును డేనైట్‌గా నిర్వహించే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది. హైదరాబాద్ లేదంటే రాజ్‌కోట్‌లో డేనైట్ మ్యాచ్ నిర్వహణకు బోర్డు పరిపాలక కమిటీ (సీఓఏ) ఆమోదిస్తే భారత్‌లో తొలి డేనైట్ టెస్టుకు రంగం సిద్ధమవుతుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్వదేశంలో వెస్టిండీస్, ఆస్ట్రేలియా సిరీస్‌లకు వేదికలు ఖరారు చేసింది. హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో వెస్టిండీస్‌తో అక్టోబర్‌లో ఒక టెస్టు, వచ్చే ఏడాది ఫిబ్రవరి 27న ఆస్ట్రేలియాతో వన్డే మ్యాచ్ జరగనుంది. టెస్టులతో పాటు కొన్ని మ్యాచ్‌లకు సంబంధించి తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. బీసీసీఐ ప్రతిపాదిత షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది భారత్‌లో కేవలం మూడు టెస్టులే జరగనున్నాయి. అఫ్గానిస్తాన్‌తో ఏకైక టెస్టు మ్యాచ్ జూన్‌లో జరుగుతుంది. అనంతరం అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో రెండు టెస్టులు హైదరాబాద్, రాజ్‌కోట్‌ల్లో జరుగుతాయి. తర్వాత నవంబర్‌లో ఐదు వన్డేల సిరీస్‌ను ముంబై, గువాహటి, కొచ్చి, ఇండోర్, పుణే వేదికల్లో నిర్వహిస్తారు. మూడు టి20లు కోల్‌కతా, చెన్నై, కాన్పూర్‌లలో జరుగుతాయి. కోల్‌కతా మ్యాచ్ నవంబర్ 4న జరుగుతుంది. శనివారం జరిగిన బీసీసీఐ పర్యటనల ఖరారు కమిటీ సమావేశానికి బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) అధ్యక్షుడు గంగూలీ ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యాడు. దుబాయ్‌లో ఉన్న సీఈఓ రాహుల్ జోహ్రి, వ్యక్తిగత కారణాలతో బీసీసీఐ తాత్కాలిక అధ్యక్షుడు సీకే ఖన్నా ఈ మీటింగ్‌కు గైర్హాజరయ్యారు. వచ్చే ఏడాది భారత్ పర్యటనకు రానున్న ఆస్ట్రేలియా ఇక్కడ ఐదు వన్డేలు, రెండు టి20లు ఆడుతుంది. మొహాలీ (ఫిబ్రవరి 24), హైదరాబాద్ (ఫిబ్రవరి 27), నాగ్‌పూర్ (మార్చి 2), ఢిల్లీ (మార్చి 5), రాంచీ (మార్చి 8)లో వన్డేలు, బెంగళూరు (మార్చి 10), విశాఖపట్నం (మార్చి 13) వేదికల్లో రెండు టి20లు జరుగుతాయి.

పరువు నిలబెట్టుకోవాలని...

నేడు ఆస్ట్రేలియాతో భారత మహిళల మూడో వన్డే



ఉదయం గం. 9.00 నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

వడోదర: ఐసీసీ మహిళల చాంపియన్‌షిప్‌లో భాగంగా ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరుగుతోన్న వన్డే సిరీస్‌లో చివరిదైన మూడో మ్యాచ్‌కు భారత జట్టు సిద్ధమైంది. ఇప్పటికే 0–2తో సిరీస్ కోల్పోయిన మిథాలీ బృందం ఆదివారం జరిగే చివరి వన్డేలోనైనా గెలిచి పరువు దక్కించుకోవాలని భావిస్తోంది. అన్ని రంగాల్లో ఆధిపత్యం చలాయిస్తున్న ఆసీస్‌ను నిలువరించాలంటే భారత్ సర్వశక్తులు ఒడ్డాల్సిందే. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాటింగ్‌లో స్మృతి మంధాన మెరుపులు మినహా మిగతావారు ఆకట్టుకోలేకపోయారు. ఆమెకు తోడు కెప్టెన్ మిథాలీ రాజ్, హర్మన్‌ప్రీత్ కౌర్, వేద కృష్ణమూర్తి, దీప్తి శర్మ, పూనమ్ రౌత్ రాణిస్తే భారత్‌కు తిరుగుండదు. మరోవైపు సీనియర్ పేసర్ జులన్ గోస్వామి గైర్హాజరీలో శిఖా పాండే, పూజ వస్త్రకర్ ప్రభావం చూపలేకపోతున్నారు. స్పిన్నర్లు ఏక్తా బిష్త్, పూనమ్ యాదవ్ కూడా ఫామ్‌లోకి రావాల్సిన అవసరం ఉంది. మరోవైపు టాపార్డర్ రాణించడంతో రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన ఆసీస్ ఆదివారం జరిగే పోరులోనూ గెలవాలని చూస్తోంది. రెండు వన్డేల్లో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచిన బోల్టన్‌తో పాటు పెర్రీ, మూనీ, కెప్టెన్ మెగ్ లానింగ్ ఫామ్‌లో ఉండటం కంగారూలకు కలిసొచ్చే అంశం.

విజేత అంకిత రైనా

ఐటీఎఫ్ మహిళల టోర్నమెంట్



గ్వాలియర్: భారత టెన్నిస్ ఆశాకిరణం అంకిత రైనా మూడేళ్ల తర్వాత అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) టైటిల్ నెగ్గింది. శనివారం గ్వాలియర్‌లో ముగిసిన ఐటీఎఫ్ మహిళల టోర్నమెంట్ ఫైనల్లో అంకిత 6–2, 7–5తో సెకండ్ సీడ్ అమాన్‌డైన్ హెసీ (ఫ్రాన్స్)పై విజయం సాధించింది. గంటా 25 నిమిషాల పాటు సాగిన పోరులో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన అంకిత వరుస సెట్లలో ప్రత్యర్థిని మట్టికరిపించింది. రెండో సెట్‌లో హెసీ నుంచి ప్రతిఘటన ఎదురైనా తుదికంటా పోరాడిన అంకిత విజేతగా నిలిచింది. 2014 డిసెంబర్‌లో చివరిసారి అంకిత పుణే ఐటీఎఫ్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. ప్రస్తుతం ఆమె ఖాతాలో ఆరు సింగిల్స్, 12 డబుల్స్ టైటిళ్లు ఉన్నాయి.

ఒసాకా మరో సంచలనం

సెమీస్‌లో టాప్ సీడ్ హలెప్‌పై విజయం





కాలిఫోర్నియా: ఇండియన్ వెల్స్ డబ్ల్యూటీఏ ప్రీమియర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో జపాన్ యువతార నయోమి ఒసాకా తన సంచలన ప్రదర్శన కొనసాగిస్తోంది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో 20 ఏళ్ల ఒసాకా 6–3, 6–0తో ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్ సిమోనా హలెప్ (రొమేనియా)ను బోల్తా కొట్టించింది. తద్వారా ఈ టోర్నీ చరిత్రలో ఫైనల్‌కు చేరిన తొలి జపాన్ క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. తొలి రౌండ్‌లో మాజీ నంబర్‌వన్ షరపోవా (రష్యా)పై, రెండో రౌండ్‌లో 31వ ర్యాంకర్ అగ్నెస్కా రద్వాన్‌స్కా (పోలాండ్)పై, క్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్)పై నెగ్గిన ఒసాకా కెరీర్‌లో అతి పెద్ద టైటిల్‌కు మరో విజయం దూరంలో ఉంది. మరో సెమీఫైనల్లో దరియా కసత్కినా (రష్యా) 4–6, 6–4, 7–5తో మాజీ నంబర్‌వన్ వీనస్ విలియమ్స్ (అమెరికా)ను ఓడించి ఒసాకాతో టైటిల్ పోరుకు సిద్ధమైంది.

సాక్షి
విజయవాడ
ఆదివారం | మార్చి | 18 | 2018
www.sakshi.com
11

అమెరికాలో సంప్రదాయం ప్రకారం వేసవికాలంలో, ఎవరైనా చనిపోయినప్పుడు, కార్మిక దినోత్సవం నాడు మాత్రమే తెల్ల ప్యాంట్లు ధరించాలి.



దేశంలో డాక్టర్ల కొరత తీవ్రం!

- 1,600 మందికి ఒకే వైద్యుడు
- తెలుగు రాష్ట్రాల్లో 1,450 మందికి ఒకరు
- మెజార్టీ స్పెషలిస్టులు పట్టణ, నగరాలకే పరిమితం
- భారతీయ వైద్యమండలి, డబ్ల్యూహెచ్ఓ నిర్ధారణ

వివిధ రాష్ట్రాల్లో నమోదు చేసుకున్న వైద్యులు



రాష్ట్రం	వైద్యుల సంఖ్య
ఆంధ్రప్రదేశ్	86,129
అస్సాం	22,532
బీహార్	40,043
గుజరాత్	53,954
జమ్ముకాశ్మీర్	14,326
కర్నాటక	1,53,513
మధ్యప్రదేశ్	34,347
ఒడిశా	21,681
పంజాబ్	44,682
రాజస్థాన్	40,559
తమిళనాడు	1,26,399
ఉత్తరప్రదేశ్	71,480
పశ్చిమబెంగాల్	66,974

సాక్షి, అమరావతి: దేశంలో జనాభా ప్రాతిపదికన చూస్తే అత్యధిక స్థాయిలో డాక్టర్ల కొరత ఉన్నట్టు భారతీయ వైద్యమండలి, ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) నిర్ధారించాయి. దీనివల్ల సామాన్యులకు సరైన వైద్యసేవలు అందడం లేదని తేలింది. అభివృద్ధి చెందిన దేశాల్లో మాత్రం ఇలాంటి పరిస్థితి లేదు. భారతదేశంలో తాజా లెక్కల ప్రకారం 1.33 బిలియన్‌ల మంది(133 కోట్ల మంది) జనాభా ఉండగా వైద్యులు మాత్రం 10,41,395 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో కూడా ప్రస్తుతం వైద్యవృత్తిలో కొనసాగుతున్నది కేవలం 8.33 లక్షల మందే. ఈ లెక్కన దేశంలో సుమారు 1,596 మందికి అంటే రమారమి 1,600 మందికి ఒక డాక్టరు మాత్రమే ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల మేరకు ప్రతి వెయ్యి మందికీ ఒక డాక్టరు ఉండాలి.

తెలుగు రాష్ట్రాల్లో 88,483 మంది వైద్యులు..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కలిపి 88,483 మంది వైద్యులు ఉన్నట్టు ఏపీ, తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌ల వివరాలను బట్టి తేలింది. ఏపీ మెడికల్ కౌన్సిల్‌లో 86,129 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, కొత్తగా ఏర్పడిన తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో కేవలం 2,354 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం వైద్యం చేస్తున్న వారు కేవలం 60 వేల మందికి లోపే ఉన్నట్టు వైద్య వర్గాలు పేర్కొన్నాయి. అంటే తెలుగు రాష్ట్రాల్లో 1,450 మంది జనానికి ఒక డాక్టరు మాత్రమే ఉన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలో వైద్యులున్నట్టు వెల్లడైంది. ఆ రాష్ట్రంలో కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న వారు 1,53,513 మంది ఉన్నట్టు వెల్లడైంది.

స్పెషలిస్టు సేవలు పట్టణాలకే..

తెలుగు రాష్ట్రాల్లో 70 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తుండగా 80 శాతం మంది స్పెషలిస్టు వైద్యులు పట్టణాలకే పరిమితమై ఉన్నారు. దీంతో చాలామందికి స్పెషాలిటీ సేవలు అందడం లేదు. గైనకాలజిస్టులు మాత్రమే అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాల్లో 19.7 శాతం మంది ఉన్నారు. ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, నెఫ్రాలజీ, న్యూరాలజీ, ఆంకాలజీ(క్యాన్సర్) వంటి ప్రధాన విభాగాల వైద్యులు మెజారిటీ పట్టణాలు, నగరాలకే పరిమితమై ఉన్నారు. స్పెషాలిటీ సేవల కోసం 70 శాతం మంది గ్రామీణులు జిల్లా కేంద్రాలకు వెళ్లి రవాణా చార్జీల కింద తమ ఆదాయంలో 15 నుంచి 20 శాతం ఖర్చు చేయాల్సి వస్తున్నట్టు వెల్లడైంది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో డాక్టర్లతో పాటు స్టాఫ్‌నర్సులు, ఏఎన్ఎంలు, ఫార్మసీ అభ్యర్థుల కొరత కూడా తీవ్రంగా ఉంది. దీంతో రోగులకు సకాలంలో వైద్యం లభించడం గానీ, సేవలు అందడం గానీ జరగడం లేదని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్యాన్సర్ నిపుణుల కొరత కారణంగా ఎక్కువగా రోగులు మృతి చెందుతున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది.



బీజేపీతో కలిసే వాళ్లమైతే అవిశ్వాసం పెడతామా?

- వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి
- కాంగ్రెస్‌కు పట్టిన గతే టీడీపీకి పడుతుంది
- చంద్రబాబును మించిన మోసగాడు ప్రపంచంలోనే లేరు



మాట్లాడుతున్న అంబటి రాంబాబు

సత్తెనపల్లి: మాయమాటలతో ప్రజలను మోసగించడంలో చంద్రబాబును మించిన మోసగాడు ప్రపంచంలోనే ఎవరూ లేరని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామని గత ఎన్నికల సమయంలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాన్ని చెత్తబుట్టలో పడేశాయన్నారు. ప్రత్యేక ప్యాకేజీ అని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రత్యేక ప్యాకేజీ దగా.. హోదా రాష్ట్రానికి సంజీవని అని వైఎస్సార్ సీపీ మొదటి నుంచి చెబుతోందన్నారు. ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్‌సీపీ ఎంపీలు రాజీనామా చేస్తారని ప్రకటించడంతో చంద్రబాబు ప్లేటు ఫిరాయించారని విమర్శించారు. అవిశ్వాసానికి మద్దతు ఇవ్వనన్నది చంద్రబాబేనని, చివరికి గత్యంతరం లేని పరిస్థితుల్లో మద్దతు ఇస్తానని మాటలు మార్చారన్నారు. పూటకోమాట మాట్లాడుతూ చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఎంపీ పీఎంవోకు వెళ్తే తప్పేంటి..


రానున్న ఎన్నికల్లో బీజేపీతో వైఎస్సార్ సీపీ కలిసి పోటీ చేస్తుందా అని విలేకరులు ప్రశ్నించగా మోదీతో కలిసేవాళ్లం అయితే అవిశ్వాసం పెడతామా అని అంబటి అన్నారు. ఎన్నికల అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇస్తానని రాహుల్‌గాంధీ ముందుకు వచ్చినా, మనస్సు మార్చుకుని మోదీ వచ్చినా మద్దతు ఇస్తామన్నారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నానంటున్న చంద్రబాబు ప్రధానిగా వచ్చి హోదా ఇస్తామన్నా మద్దతు ఉంటుందన్నారు. ప్రధాని కార్యాలయం (పీఎంవో) చుట్టూ ఎంపీ విజయసాయిరెడ్డి తిరుగుతున్నారని చంద్రబాబు విమర్శలు చేయడాన్ని అంబటి తప్పుపట్టారు. ఎంపీగా ప్రధాని కార్యాలయానికి వెళితే తప్పేంటని ప్రశ్నించారు. ఆర్థిక నేరగాడికి ఎలా అపాయింట్‌మెంట్ ఇస్తారని ప్రశ్నిస్తున్న చంద్రబాబు ప్రజాస్వామ్య పద్ధతిలో మాట్లాడటం తెలుసుకోవాలని హితవు పలికారు.

హోదా చర్చకు వచ్చేవరకు అవిశ్వాసం పెడతాం

పార్లమెంట్‌లో ప్రత్యేక హోదాపై చర్చ జరిగే వరకు వైఎస్సార్ సీపీ అవిశ్వాసం తీర్మానం పెడుతూనే ఉంటుందని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ అవిశ్వాస తీర్మానంతో దేశం మొత్తం పార్లమెంట్ వైపు చూస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందనేది అందరికీ తెలియాలన్నారు. ప్రత్యేక హోదాతో లాభం లేదన్న చంద్రబాబుతో హోదానే దిక్కు అని అనిపించిన ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. వైఎస్సార్ సీపీ వెనుకే టీడీపీ నేతలు వస్తున్నారన్నారు. ఏప్రిల్ 6న వైఎస్సార్ సీపీ ఎంపీలు రాజీనామా చేస్తారని, టీడీపీ ఎంపీలు కూడా రాజీనామా చేసి తమ వెనుక రావాల్సిందేనన్నారు. దిగజారుడు, ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్న చంద్రబాబుకు కాంగ్రెస్ పట్టినగతే పడుతుందన్నారు.

టీడీపీని తస్కరించిన
బందిపోటు చంద్రబాబు

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి ధ్వజం
- చట్టాన్ని ఖూనీ చేసిన దుర్మార్గుడు చంద్రబాబు
- రోజులు దగ్గర పడ్డాయని తెలిసే హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నాడు



విజయవాడ సిటీ: సొంత మామకు వెన్నుపోటు పొడిచి అధికారాన్ని, పార్టీని, జెండా గుర్తును, నిధులను దొంగిలించింది చంద్రబాబు కాదా? అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి నిలదీశారు. మనది కాని వస్తువును అనుమతి, అంగీకారం లేకుండా తీసుకుంటే దొంగ అంటారని చెప్పారు. ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని వెన్నుపోటుతో బందిపోటు దొంగలా చంద్రబాబు తస్కరించాడని ఆరోపించారు. ఇప్పుడున్న టీడీపీ చంద్రబాబుకు చెందిన తెలుగు దొంగల పార్టీ అని స్పష్టం చేశారు. నాలుగేళ్లుగా రాష్ట్రానికి అన్యాయం చేసిన వ్యక్తే ఇప్పుడు న్యాయం.. న్యాయం అంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పార్థసారథి శనివారం విజయవాడలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కాంక్షించే ప్రజలంతా వైఎస్సార్‌సీపీ సోమవారం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ప్రజాసంకల్ప మానవ హారంలో పాల్గొనాలని కోరారు. నాలుగేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ప్రత్యేక హోదా కోసం మొదటి నుంచీ పోరాడుతున్న వైఎస్సార్‌సీపీని విమర్శించే నైతిక హక్కు టీడీపీకి లేదన్నారు. టీడీపీ నాలుగేళ్లుగా ఇతర పార్టీల మద్దతు కూడగట్టి, ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై ఎందుకు పోరాటం చేయలేదని ప్రశ్నించారు. చంద్రబాబు లాంటి ఆర్థిక, సామాజిక, రాజకీయ నేరగాడిని ఇప్పటివరకూ చూడలేదన్నారు. పార్థసారథి ఇంకా ఏం చెప్పారంటే..''ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై పెట్టే అవిశ్వాస తీర్మానంపై చంద్రబాబు రోజుకో మాట, పూటకో మాట మాట్లాడుతున్నాడు. తన దొంగతనం, మోసం బయటపడిన ప్రతిసారీ చంద్రబాబు డిప్రెషన్‌కు లోనై ఉక్రోశంతో ఊగిపోతూ మాట్లాడుతుంటాడు. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టే సమయంలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ వెంట నడవాల్సి వస్తోందనే ఉక్రోశంతోనే దిక్కుతోచని పరిస్థితిలో చంద్రబాబు పూటకో మాట మాట్లాడుతూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడు. అసెంబ్లీలో చంద్రబాబు, లోకేశ్ పొగుడుకున్న తీరు చూస్తుంటే కంపరమెత్తేలా ఉంది. రూ.కోట్ల ఖర్చుతో నిర్వహించే అసెంబ్లీ సమావేశాలను వృథా చేశారు. చంద్రబాబు ఒక్కడే రాజకీయాల్లోకి వచ్చి 40 ఏళ్లు దాటిందంటూ ఘనంగా చెప్పుకుంటున్నారు. అయన పక్కనే ఉన్న బలహీనవర్గానికి చెందిన నాయకుడు కేఈ కృష్ణమూర్తి కూడా 1978లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టీడీపీకి బలహీనవర్గాల నేతలు కనిపించరా?

కోర్టులపై వైఎస్సార్‌సీపీకి గౌరవం ఉంది

న్యాయసూత్రాల ప్రకారం నిందితుడు అంటే నేరగాడు కాదు, కేవలం నేరారోపణ చేయబడిన వ్యక్తి. చంద్రబాబుకు ఇది కూడా తెలియదా? కాంగ్రెస్, టీడీపీ కుట్ర పన్ని పెట్టిన కేసుల్లో నుంచి వైఎస్ జగన్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. న్యాయస్థానాలపై వైఎస్సార్‌సీపీకి గౌరవం ఉంది కాబట్టే చంద్రబాబులా స్టేలతో తప్పించుకోవడం లేదు. వ్యవస్థలను భ్రష్టుపట్టించి నేరాలను వ్యవస్థీకృతం చేసిన చంద్రబాబు లాంటి దొంగల వల్ల దేశ ప్రతిష్టకే చేటు. చంద్రబాబు తనకు రోజులు దగ్గరపడ్డాయని ముందే గ్రహించి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నాడు. ఇప్పటికైనా ఏపీకి అన్యాయం చేయకుండా, ప్రత్యేక హోదా కోసం చిత్తశుద్ధితో పోరాటం చేయాలి'' అని పార్థసారథి హితవు పలికారు.

టీడీపీ పాలనంతా అవినీతిమయం

పీఏసీ చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



డోన్ టౌన్: నాలుగేళ్ల టీడీపీ పాలన అవినీతిమయమైందని ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. తన స్వగృహంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజధాని, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాలతో పాటు భూసేకరణ విషయంలోనూ టీడీపీ పెద్దలు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారన్నారు. సామాన్యులకు అందాల్సిన ప్రజాసంక్షేమ పథకాలు కూడా స్థానిక టీడీపీ నాయకులు గద్దల్లా తన్నుకుపోతున్నారని బుగ్గన మండిపడ్డారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిధులను సైతం టీడీపీ నాయకులు స్వాహా చేస్తుండటం దారుణమన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం వేరుశనగ, కంది, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో అధికార పార్టీ నాయకులు రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారని, గిట్టుబాటు ధర పేరుతో ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను దళారులైన అధికారపార్టీ నాయకులే దిగమింగుతున్నారని విమర్శించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, జాబ్‌కార్డులు, పక్కాగృహాలు మంజూరులో టీడీపీ నేతల పెత్తనం పెచ్చరిల్లిందన్నారు. ముడుపులు ఇవ్వనిదే పేద ప్రజలకు కూడా ఏఒక్క పథకం వర్తించడం లేదన్నారు. మరో ఐదు నెలల్లో రాష్ట్రానికి పట్టిన టీడీపీ పీడను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధమౌతున్నారన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములు, పార్టీ సీనియర్ నాయకులు ఏసీ పుల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, మల్లెంపల్లె రామచంద్రుడు, కోట్రికె హరికిషన్‌లు పాల్గొన్నారు.

బెజవాడలో వినియోగదారుల
రాష్ట్ర సమాచార కేంద్రం

వెల్లడించిన మంత్రి ప్రత్తిపాటి

విజయవాడ: బెజవాడలో త్వరలో వినియోగదారుల రాష్ట్ర సమాచార కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడించారు. శనివారం విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు అవగాహన కలిగించేందుకు రాష్ట్ర స్థాయిలో ఓ కేంద్రం ఏర్పాటు చేసి 13 జిల్లాల పరిధిలో కార్యచరణ రూపొందించనున్నామని తెలిపారు. వ్యాపారులు స్వల్పకాలిక లాభాల కోసం కక్కుర్తిపడకుండా వినియోగదారులకు నిజాయితీగా వస్తుసేవలు అందించాలన్నారు. సరైన అవగాహన లేకుండా ఆన్‌లైన్ లావాదేవీల జోలికి వెళ్లవద్దని హెచ్చరించారు. వినియోగదారుల హక్కుల కోసం 13 జిల్లాల్లో 2,522 వినియోగదారుల క్లబ్బులు, 14 జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రాలు, 258 మండల వినియోగదారుల సమాచార కేంద్రాలుపని చేస్తున్నాయని మంత్రి చెప్పారు. రాష్ట్ర ఫుడ్ కమీషనర్ చైర్మన్ జె.ఆర్.పుష్పరాజ్ మాట్లాడుతూ మార్కెట్‌లో అన్ని వస్తువులలో కల్తీలు జరుగుతున్నాయని అన్నారు. వినియోగదారులను వ్యాపారులు అడుగడుగునా మోసం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ బి.రాజశేఖర్, జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కృష్ణా జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, జిల్లా వినియోగదారుల ఫోరం గౌరవాధ్యక్షుడు ఆర్.మాధవ్‌పట్నాయక్, జాయింట్ కలెక్టర్–2 పి.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఆ థర్మల్ విద్యుత్ కేంద్రం వల్ల గాలి, నీరు కలుషితం

నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రంపై హైకోర్టులో పిల్

సాక్షి, హైదరాబాద్: కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్న నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం వల్ల గాలి, నీరు తీవ్రస్థాయిలో కలుషితమవుతున్నాయని, దీనిపై సంబంధిత అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదంటూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం నిబంధనలను ఉల్లంఘిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఈ విషయంలో జోక్యం చేసుకుని తగిన ఆదేశాలు జారీచేయాలని కోరుతూ ప్రజా సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్‌కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఇందులో కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి, నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం చీఫ్ ఇంజినీర్, ఏపీ జెన్‌కో, విద్యుత్‌శాఖ ముఖ్య కార్యదర్శి తదితరులను ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై ఈ నెల 20న ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది.

సముద్రంలో మునిగి విద్యార్థి మృతి

మరో ముగ్గురు గల్లంతు... బాపట్ల, చీరాలలో సంఘటనలు

బాపట్ల టౌన్/చీరాల రూరల్: సముద్ర స్నానం చేసి సరదాగా గడపాలనుకున్న ముగ్గురు మృత్యువాత పడ్డారు. వివరాల్లోకెళ్తే.. గుంటూరు జిల్లా నరసరావుపేటలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న 30 మంది విద్యార్థులు శనివారం సముద్రస్నానం చేసేందుకు సూర్యలంక సముద్రతీరానికి చేరుకున్నారు. వీరంతా సముద్రంలో స్నానాలు చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి అశోక్‌బాబు (21), వల్లూరి బాబు (21) కొట్టుకుపోయారు. వీరిలో వినుకొండ మండలం, శావల్యాపురంకి చెందిన అశోక్‌బాబు మృత్యువాతపడగా, ప్రకాశం జిల్లా, కొత్తపాలెంకు చెందిన వల్లూరి బాబు ఆచూకీ లభించలేదు. తాలుకా ఎస్ఐ జి.రవికృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చీరాలలో ఇద్దరు గల్లంతు

సరదాగా సముద్ర స్నానం చేస్తున్న ఇద్దరు యువకులు అలల తాకిడికి గల్లంతయ్యారు. ఈ సంఘటన శనివారం చీరాల వాడరేవులో జరిగింది. రాజస్థాన్‌కు చెందిన మన్న గిరిధర్ (26), మన్న మనోజ్ (22) అన్నదమ్ములు. వీరు కొన్నేళ్లుగా గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో నివాసం ఉంటూ కోటప్పకొండలోని ఓ గ్రానైట్ క్వారీలో కార్మికులుగా పనిచేస్తున్నారు. శనివారం క్వారీకి సెలవు కావడంతో వీరితోపాటు మరో 18 మంది యువకులు చీరాల వాడరేవు వచ్చారు. స్నానానికి సముద్రంలోకి దిగగా భారీగా వచ్చిన అలల తాకిడికి గిరిధర్, మనోజ్ గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న చీరాల డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్, రూరల్ సీఐ భక్తవత్సలరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని గల్లంతైన యువకుల వివరాలు సేకరించారు.

20 నుంచి రీసెర్చ్ మెథడాలజీపై అంతర్జాతీయ వర్క్‌షాప్

ఏఎన్‌యూ వీసీ ఎ.రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి రీసెర్చ్ మెథడాలజీ అండ్ ఆర్ ప్రోగ్రామింగ్‌పై అంతర్జాతీయ వర్క్‌షాప్ జరుగుతుందని వీసీ ఎ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. తన కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వీసీ వెల్లడించారు. పరిశోధనల్లో మెథడాలజీ ఎంపిక కీలకమని తెలిపారు. ప్రస్తుత సాంకేతిక పరిస్థితుల్లో ఆర్ ప్రోగ్రామింగ్ ద్వారా గణాంకాలు చేయడం ఎలా అనే అంశంపై ఈ వర్క్‌షాపులో దేశ విదేశాలకు చెందిన నిపుణులు అవగాహన కల్పించనున్నారన్నారు. ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ డైరెక్టర్, వర్క్‌షాప్ నిర్వాహకులు జి.వి.ఎస్.ఆర్.ఆంజనేయులు మాట్లాడుతూ వర్క్‌షాపునకు అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకుల నుంచి 325 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తులు అధికంగా రావడంతో రెండు సెషన్స్‌లో తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. తరగతులు వారం రోజులపాటు జరుగుతాయని తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈఓ డాక్టర్ ఎ.రవిశంకర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ కె.జాన్‌పాల్, ఇంటర్నేషనల్ వర్క్‌షాపు నిర్వాహకులు ఎస్.ఎం.ఖాశీం, డాక్టర్ రఘురామ్, డాక్టర్ వై.అశోక్‌కుమార్, డాక్టర్ వి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు టోకరా

- వేతనాలు పెంచుతున్నామని అలవెన్సులన్నీ కోత
- గతంలో ఇచ్చిన జీవోలన్నీ రద్దు చేస్తూ ఉత్తర్వులు
- వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులకు చుక్కెదురు

సాక్షి, అమరావతి: వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సుమారు పదిహేడు వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు సర్కార్ టోకరా వేసింది. 50 శాతం వేతనాలు పెంచుతామని చెప్పి పెంచిన వేతనాల పేరుతో ఉన్న అలవెన్సులన్నిటికీ కత్తెర వేసింది. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య ఇచ్చిన జీవో చూసి ఉద్యోగులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇకపై కాంట్రాక్ట్ పద్ధతిలో ఆరోగ్య శాఖలో పనిచేసే ఉద్యోగులెవరికీ 100 శాతం గ్రాస్ వేతనం ఉండదు. డైలీ అలవెన్సులు, ఇంటి అద్దె అలవెన్సు (హెచ్ఆర్ఏ)లు ఉండవు. ప్రతి ఏటా ఇంక్రిమెంట్లకూ తిలోదకాలిచ్చారు. క్రమబద్ధీకరణను కొండెక్కించారు. వాస్తవానికి 2015లో రెగ్యులర్ ఉద్యోగులకు వేతన సవరణ జరిగింది. అప్పుడే కాంట్రాక్ట్ ఉద్యోగులకూ పెరగాల్సి ఉంది. అయితే వేతనాలు పెంచుతామంటూ చెబుతూ వచ్చి దీనికో మంత్రివర్గ ఉపసంఘాన్ని వేశారు. దీని నివేదిక ప్రకారం 2016 ఏప్రిల్ 1 నుంచి పెరిగిన వేతనాలను ఇస్తామని ప్రకటించింది. తాజాగా ఇచ్చిన జీవో ప్రకారం 2018 ఏప్రిల్ 1 నుంచి పెరిగిన వేతనం ఇస్తామని జీవో జారీ చేశారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 2008లో పీఆర్‌సీ పెరిగినప్పుడు అరియర్స్‌తో కలిపి కాంట్రాక్ట్ ఉద్యోగులకు చెల్లించారు. కానీ తాజా జీవో ప్రకారం ఉన్న అలవెన్సులకూ కోత కోయడంతో వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉసూరుమంటున్నారు. వేతనాలు పెంచారని సంతోషపడాలో, తమకు రావాల్సిన అరియర్స్, హెచ్ఆర్ఏ, డీఏ, వార్షిక పెంపు వంటివన్నీ కోత వేసినందుకు బాధపడాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు. కాగదా, వైద్య ఆరోగ్యశాఖలో 17,894 మందికి పైగా పనిచేస్తున్నారు. గతంలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు పలు అలవెన్సులు ఇస్తూ ఇచ్చిన జీవోలన్నీ రద్దు చేస్తూ ఉత్తర్వులిచ్చారు. దీంతో త్వరలోనే ఆందోళనకు కార్యాచరణ ప్రకటిస్తామని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం పేర్కొంది.

తెలంగాణ

లేబర్ కోర్టు న్యాయాధికారిపై అవినీతి నిరోధక శాఖ కేసు

- హైదరాబాద్‌తోపాటు గోదావరి జిల్లాల్లో ఏకకాలంలో తనిఖీలు
- రూ.3.5 కోట్లకుపైగా విలువైన ఆస్తులు గుర్తింపు

సాక్షి, హైదరాబాద్: న్యాయవ్యవస్థలో శనివారం సంచలనం చోటు చేసుకుంది. హైదరాబాద్‌లో లేబర్ కోర్టు ప్రిసైడింగ్ అధికారిగా పనిచేస్తున్న మల్లంపేట గాంధీపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు చేశారు. ఓ న్యాయాధికారిపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు కావడం న్యాయవ్యవస్థ చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. సమీప బంధువు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గాంధీపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు... హైదరాబాద్‌తోపాటు ఏపీలోని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మొత్తం ఏడు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. నగదు, బంగారు, వెండి ఆభరణాలు, ఇళ్లు, స్థలాలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. రూ.3.5 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. శనివారం రాత్రి అనంతరం కూడా సోదాలు కొనసాగుతున్నాయి. కాగా గాంధీపై ఏసీబీ కేసు, దాడుల వ్యవహారం న్యాయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

సమీప బంధువు ఫిర్యాదుతో..

గాంధీ పెద్ద మొత్తంలో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆయన సమీప బంధువు ఒకరు ఇటీవల ఏసీబీ డీజీ పూర్ణచంద్రరావుకు ఫిర్యాదు చేశారు. అన్ని వివరాలు, ఆధారాలు సమర్పించారు. దీనిపై ప్రాథమిక సమాచారం తెప్పించుకున్న ఏసీబీ అధికారులు.. గాంధీ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు నిర్ధారించుకున్నారు. ఏసీబీ డీజీ పూర్ణచంద్రరావు ఇటీవల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్‌ను కలసి.. తమకు అందిన ఫిర్యాదు, తాము సేకరించిన ప్రాథమిక ఆధారాలను సమర్పించారు. పూర్తిస్థాయి ఆధారాలు ఉండటంతో గాంధీపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదుకు ఏసీజే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

ఉపాధ్యాయుడి వేధింపులకు
విద్యార్థిని బలి

- ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య
- మొయినాబాద్ మండలం చిలుకూరులో ఘటన

మొయినాబాద్ (చేవెళ్ల): ప్రైవేటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడి వేధింపులతో మనస్తాపం చెందిన ఓ విద్యార్థిని ఒంటిపై కిరోసిన్ పోసుకుని, నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరుకు చెందిన కుమ్మరి యాదయ్య, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కూతురు పూజిత ఇంటర్ చదువుతుండగా చిన్న కూతురు తేజస్విని (15) అదే గ్రామంలోని శివసాయి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. అదే స్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బొల్లు ప్రశాంత్, తేజస్వినిని వేధిస్తున్నాడు. ఐదు రోజుల క్రితం ఆమెకు ప్రశాంత్ సెల్‌ఫోన్ ఇచ్చాడు. అయితే ఆమె సెల్‌ఫోన్ తిరిగి ఇచ్చేయడంతో మరింత వేధించసాగాడు. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థిని శనివారం తెల్లవారుజామున ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా వంటగదిలోకి వెళ్లి కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. మంటలకు తాళలేక కేకలు వేయడంతో తల్లిదండ్రులు నిద్రలేచి మంటలార్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వారికి సైతం గాయాలయ్యాయి. అప్పటికే తీవ్రంగా గాయపడిన తేజస్విని ఇంట్లోనే మృతి చెందింది.

అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశాక...

తేజస్విని మృతదేహానికి అంత్యక్రియలు చేయడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఇంతలో తోటి విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడి వేధింపుల వల్లే ఆమె ఆత్మహత్య చేసుకుందన్న విషయం వెల్లడించారు. అప్పటికే పోలీసులకు విషయం తెలియడంతో సీఐ సునీత సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

గుడివాడలో వృద్ధ దంపతుల
దారుణహత్య

గొంతుకోసి చంపిన దుండగులు



బొప్పన సాయి చౌదరి దంపతులు (ఫైల్)

గుడివాడ: కృష్ణా జిల్లా గుడివాడలో వృద్ధ దంపతులను అతి కిరాతకంగా హతమార్చిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ విషయం శనివారం ఉదయం వెలుగు చూసింది. గుడివాడలోని రాజేంద్రనగర్ 4వ లైనులో బొప్పన సాయిచౌదరి(72), నాగమణి(67) దంపతులు నివాసం ఉంటున్నారు. గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి సమయంలో ఇంట్లోకి ప్రవేశించి వృద్ధ దంపతులను అతి కిరాతకంగా హత్యచేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించగా దుండగులు, సాయి చౌదరి దంపతుల మధ్య పెనుగులాట జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇద్దరినీ కత్తితో పీక కోసి చంపేశారు. అతి సౌమ్యుడిగా ఉండే సాయి చౌదరికి ఎటువంటి వ్యాపారపరమైన గొడవలు గానీ, శత్రువులు గానీ లేరని స్థానికులు చెబుతున్నారు. సొత్తు వివరాలు చెప్పాలని దొంగలు సాయి చౌదరిని బెదిరించి, శరీరం అంతా బ్లేడ్‌తో కోసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సాయి చౌదరికి చెందిన మారుతి ఆల్టో కారు తీసుకుని దుండగులు పారిపోయారు. ఉదయం 8 గంటల సమయంలో పనిమనిషి ఇంట్లోకి వచ్చి చూసేసరికి సాయి చౌదరి దంపతులు విగత జీవులుగా రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గుర్తించి వెంటనే ఇరుగు పొరుగు వారికి సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న పోలీసులు అనుమానాస్పద హత్యగా కేసు నమోదు చేశారు. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ రంగంలోకి దిగి ఆధారాలు సేకరించారు. జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుడివాడ డీఎస్పీ మహేష్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. అన్ని కోణాల్లో విచారించి దోషులను పట్టుకుంటామని చెప్పారు. కొందరు అనుమానితులను తీసుకొచ్చి పోలీసులు విచారణ చేపట్టారు.

ఎన్ఐఎస్ఎంలో పీజీ డిప్లొమా కోర్సులు


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ (ఎన్ఐఎస్ఎం).. పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఎన్ఐఎస్ఎం.. సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)కి చెందింది.

- కోర్సులు: పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (సెక్యూరిటీస్ మార్కెట్స్), పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ సెక్యూరిటీస్ మార్కెట్స్ (పీజీపీఎస్ఎం), పీజీ డిప్లొమా ఇన్ క్వాంటిటేటివ్ ఫైనాన్స్ (పీజీడీక్యూఎఫ్), పీజీ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ (పీజీడీడీఎస్), పీజీ డిప్లొమా ఇన్ ఫైనాన్షియల్ ఇంజనీరింగ్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎఫ్ఈఆర్ఎం).
- అర్హతలు: కనీసం 50 శాతం మార్కులతో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ. తుది సంవత్సరం విద్యార్థులూ అర్హులే.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్. ❖ చివరి తేదీ: పీజీడీఎం (ఎస్ఎం)కు మార్చి 31, 2018; పీజీపీఎస్ఎంకు మే 7, 2018; పీజీడీక్యూఎఫ్‌కు జూన్ 1, 2018; పీజీడీడీఎస్‌కు జూన్ 24, 2018; పీజీడీఎఫ్ఈఆర్ఎంకు జూన్ 30, 2018. ❖ వెబ్‌సైట్: http://www.nism.ac.in/



మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా

సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com



సీఎస్ఐఆర్-యూజీసీ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్)-యూజీసీ నెట్‌కు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో ప్రతిభ చూపడం ద్వారా సైన్స్ రంగంలో పరిశోధనలకు వీలుకల్పించే జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్), బోధనా వృత్తిని చేపట్టేందుకు దోహదపడే లెక్చరర్‌షిప్‌కు అర్హత లభిస్తుంది. సీఎస్ఐఆర్.. 2018, జూన్ 17న దేశవ్యాప్తంగా ఈ పరీక్ష నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ పూర్తి వివరాలు..

సీఎస్ఐఆర్-యూజీసీ నెట్‌తో ఉపయోగాలు

- సీఎస్ఐఆర్-యూజీసీ నెట్‌కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు జేఆర్ఎఫ్-లెక్చరర్‌షిప్/జేఆర్ఎఫ్‌కు మాత్రమే /లెక్చరర్‌షిప్‌కు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు.
- పరీక్షలో అభ్యర్థి చూపిన ప్రతిభ, అర్హతలతోపాటు అందుబాటులో ఉన్న ఫెలోషిప్‌లను దృష్టిలో పెట్టుకొని జేఆర్ఎఫ్-లెక్చరర్‌షిప్ లేదా జేఆర్ఎఫ్, లెక్చరర్‌షిప్‌లలో ఏదో ఒకదానికి సీఎస్ఐఆర్ ఎంపిక చేస్తుంది.
- పరీక్షకు హాజరైన అభ్యర్థుల ఫలితాల వెల్లడి సందర్భంగా సీఎస్ఐఆర్ ప్రత్యేకంగా రెండు మెరిట్ జాబితాలను రూపొందిస్తుంది. అందులో ఒకటి జేఆర్ఎఫ్ అర్హుల జాబితా, రెండోది లెక్చరర్‌షిప్ అర్హుల జాబితా.
- జేఆర్ఎఫ్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు లెక్చరర్‌షిప్‌కు కూడా అర్హులే.
- సీఎస్ఐఆర్-యూజీసీ నెట్‌లో జేఆర్ఎఫ్‌కు అర్హత సాధించి.. నిర్ణీత రెండేళ్ల గడువులోగా ఉన్నత విద్య, పరిశోధన సంస్థలు/యూనివర్సిటీలు/నేషనల్ లేబొరేటరీల్లో ప్రవేశం పొందితే సీఎస్ఐఆర్ లేదా యూజీసీ నుంచి ఫెలోషిప్ లభిస్తుంది.
- జేఆర్ఎఫ్‌కు ఎంపికై పరిశోధనలు చేసే అభ్యర్థులకు రెండేళ్లపాటు నెలకు రూ.25 వేల ఫెలోషిప్ అందుతుంది. అదనంగా ఏటా రూ.20 వేల కంటింజెంట్ కూడా ఇస్తారు.
- రెండేళ్ల వ్యవధి తర్వాత పీహెచ్‌డీకి నమోదు చేసుకున్న విద్యార్థుల జేఆర్ఎఫ్.. సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (ఎస్ఆర్ఎఫ్)కి మారుతుంది. ఎస్ఆర్ఎఫ్‌లకు ఫెలోషిప్ మొత్తంలో పెరుగుదలతో నెలకు రూ.28 వేల వరకూ అందుకునే అవకాశం ఉంటుంది.
- దేశంలోనే ప్రతిష్టాత్మక పరిశోధన సంస్థలైన సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ-హైదరాబాద్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ-హైదరాబాద్), ఇతర కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర యూనివర్సిటీల్లో చేరేందుకు సీఎస్ఐఆర్ యూజీసీ నెట్‌లో ఉత్తీర్ణత ఉపయోగపడుతుంది.
- కేంద్ర ప్రభుత్వం తాజాగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఎంపికలో కీలక మార్పులకు సన్నద్ధమవుతోంది. పీహెచ్‌డీ ఉన్న అభ్యర్థులనే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హులుగా ప్రకటించాలనే కొత్త నిబంధనను తెరపైకి తెచ్చింది. రాబోయే కాలంలో ఈ నిబంధన అమలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు తాజా అవకాశాన్ని ఉపయోగించుకొని పీహెచ్‌డీలో చేరేందుకు కృషి చేయాలి.
- రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) నిర్వహిస్తున్నా.. మొదట నెట్ అర్హులకే ప్రాధాన్యం ఇవ్వాలనే నిబంధన ఉంది.
- సీఎస్ఐఆర్-యూజీసీ నెట్‌కు సన్నద్ధమయ్యే విద్యార్థులు ఇతర పరీక్షల్లో సులువుగా రాణించొచ్చు. టీఐఎఫ్ఆర్, ఐఐఎస్సీ, జెస్ట్, ఐసీఏఆర్, ఐసీఎంఆర్, డీఆర్‌డీవో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, ఏపీపీఎస్సీ, టీఎస్‌పీఎస్సీ జూనియర్, డిగ్రీ లెక్చరర్స్ తదితర పరీక్షల్లో విజయబావుటా ఎగరవేయడానికి సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ సన్నద్ధత ఉపయోగపడుతుంది.

సబ్జెక్టులు

1. కెమికల్ సైన్సెస్
2. ఎర్త్, అట్మాస్ఫియరిక్, ఓషన్ అండ్ ప్లానెటరీ సైన్సెస్. 3. లైఫ్ సైన్సెస్
4. మ్యాథమెటికల్ సైన్సెస్ 5. ఫిజికల్ సైన్సెస్

అర్హతలు

- ఎంఎస్సీ లేదా తత్సమాన విద్యార్హత/ఇంటిగ్రేటెడ్ బీఎస్-ఎంఎస్/నాలుగేళ్ల బీఎస్/బీఈ/బీటెక్/బీఫార్మా/ఎంబీబీఎస్‌లో జనరల్ అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్సీ/ఎస్టీలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు కనీసం 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి. తుది సంవత్సరం చదువుతున్న ఎంఎస్సీ విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. వీరిని రిజల్ట్ వెయిటింగ్ కేటగిరీగా పరిగణిస్తారు.
- 55 శాతం మార్కులతో బీఎస్సీ (ఆనర్స్) లేదా ఇంటిగ్రేటెడ్ ఎంఎస్-పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌కు నమోదు చేసుకున్న విద్యార్థులూ అర్హులే. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులకు రిజర్వేషన్ నిబంధనల మేరకు సదరు కోర్సుల్లో కనీసం 50 శాతం మార్కులు ఉండాలి.

వయసు

జేఆర్ఎఫ్‌కు అర్హత సాధించాలంటే 2018, జనవరి 1 నాటికి 28 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ/మహిళా అభ్యర్థులకు అయిదేళ్లు.. ఓబీసీ (నాన్ క్రీమీలేయర్) అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. లెక్చరర్‌షిప్‌నకు గరిష్ట వయోపరిమితి నిబంధన లేదు.

పరీక్ష విధానం

పరీక్షలో ఒకే పేపర్ 200 మార్కులకు ఉంటుంది. మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలుంటాయి. సబ్జెక్టును బట్టి ప్రశ్నల సంఖ్యలో మార్పు ఉంటుంది. పరీక్ష వ్యవధి 3 గంటలు. ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్ మాధ్యమాల్లో ఉంటుంది. ప్రశ్నపత్రంలో మూడు భాగాలుంటాయి. అవి.. పార్ట్-ఎ, పార్ట్-బి, పార్ట్-సి.

- **పార్ట్-ఎ:** ఈ విభాగం అన్ని సబ్జెక్టుల అభ్యర్థులకూ ఉంటుంది. ఇందులో జనరల్ ఆప్టిట్యూడ్‌కు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. ముఖ్యంగా లాజికల్ రీజనింగ్, గ్రాఫికల్ అనాలిసిస్, అనలిటికల్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ కంపారిజన్స్, సిరీస్ ఫార్మేషన్, పజిల్స్ తదితర అంశాల్లో విద్యార్థి జనరల్ ఆప్టిట్యూడ్‌ను పరీక్షించేలా 20 ప్రశ్నలు ఉంటాయి. 15 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. ఒక్కో ప్రశ్నకు రెండు మార్కులు కేటాయించారు.
- **పార్ట్-బి:** అభ్యర్థి ఎంపిక చేసుకున్న సబ్జెక్టుపై ప్రశ్నలుంటాయి. సిలబస్‌లోని అన్ని అంశాలకూ సంబంధించిన ప్రశ్నలు ఈ విభాగంలో వస్తాయి. అభ్యర్థి ఎంపిక చేసుకున్న సబ్జెక్టును బట్టి 20 నుంచి 40 ప్రశ్నలుంటాయి.
- **పార్ట్-సి:** ఈ విభాగంలో శాస్త్రీయ భావనలపై ఉన్న పరిజ్ఞానం, వాటి అప్లికేషన్స్ ఆధారంగా సమాధానాలు రాబట్టే సమర్థతను పరిశీలిస్తారు. ఈ విభాగంలో ప్రశ్నలు విశ్లేషణాత్మకంగా ఉంటాయి. అభ్యర్థులు తమ సైంటిఫిక్ నాలెడ్జ్‌ను ఉపయోగించి సమాధానాలు కనుగొనాలి. ఒక్కో ప్రశ్నకు 4 లేదా అంతకంటే ఎక్కువ మార్కులుండే అవకాశముంది. సబ్జెక్టును బట్టి ప్రశ్నలు, మార్కుల్లో తేడా ఉంటుంది. మల్టిపుల్ చాయిస్ ప్రశ్నల్లో తప్పు సమాధానాలకు రుణాత్మక మార్కులుంటాయి.

ముఖ్య తేదీలు

- **అప్లికేషన్ ఫీజు:** జనరల్-రూ.1000, ఓబీసీ (నాన్ క్రీమీలేయర్ అభ్యర్థులకు)-రూ.500; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులకు రూ.250.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** మార్చి 26, 2018.
- **అడ్మిట్ కార్డుల జారీ:** 2018 జూన్ మొదటి వారంలో.
- **పరీక్ష తేదీ:** 2018, జూన్ 17.
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, గుంటూరు.
- **వెబ్‌సైట్:** www.csirhrdg.res.in

వెబ్‌సైట్లో గత పేపర్లు

పరీక్షలో విజయానికి గత ప్రశ్నపత్రాల పరిశీలన చాలా అవసరం. ఇవి వెబ్‌సైట్లో అందుబాటులో ఉన్నాయి. ప్రిపరేషన్‌కు అకడమిక్ పుస్తకాలతోపాటు ప్రామాణిక రిఫరెన్స్ పుస్తకాలను కూడా ఉపయోగించుకోవాలి. ప్రశ్నల శైలి కూడా మూస ధోరణిలో కాకుండా వినూత్నంగా, విభిన్నంగా ఉంటోంది. కాబట్టి లోతుగా అధ్యయనం చేయాలి. మాదిరి ప్రశ్నలను ఎక్కువగా సాధన చేస్తే అధిక మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుంది.

కేవీల్లో ప్రవేశాలు

అడ్మిషన్స్ ఇన్ఫో..

ఉత్తమ బోధన, ఒత్తిడి లేని చదువు, స్కూల్లో చేరిన రోజు నుంచే సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసే సౌకర్యాలు.. కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ప్రత్యేకతలు. నేటి కార్పొరేట్ స్కూళ్లలో చదువుకు రూ.లక్షల్లో ఖర్చుచేయాల్సిన పరిస్థితి. కానీ.. కేవీల్లో ఒకటో తరగతిలో చేరితే ప్లస్ టూ వరకూ నామమాత్రపు ఫీజుతో నాణ్యమైన విద్య అందుకోవచ్చు. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ 2018-19 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది.

కేవీల ఏర్పాటు ఉద్దేశం

కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు ప్రధాన ఉద్దేశం.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు (డిఫెన్స్, పారామిలటరీ సిబ్బంది సహా) ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ అయ్యే సందర్భంలో దాని ప్రభావం వారి పిల్లల చదువుపై పడకుండా చూడటం. దేశంలోని కేవీల్లో కామన్ ప్రోగ్రామ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (పాఠ్యపుస్తకాలు, బోధనా మాధ్యమం..) అమలు చేస్తున్నారు. దీంతో ఎక్కడికి బదిలీ అయినా విద్యార్థుల చదువుకు ఇబ్బందులుండవు. అందుకే కేవీల్లో ప్రవేశాలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు, ముఖ్యంగా డిఫెన్స్, పారా మిలటరీ కుటుంబాల పిల్లలకు అధిక ప్రాధాన్యమిస్తారు.

ప్రవేశ ప్రక్రియ

జాతీయ విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ) ప్రకారం మొదటి తరగతిలోని మొత్తం సీట్లలో 25 శాతం సీట్లను ఉచిత బోధనా పద్ధతిలో భర్తీ చేస్తారు. ఒక సెక్షన్ లో 40 సీట్లు ఉంటే అందులో 10 సీట్లను ఈ విధానానికి కేటాయిస్తారు. ఈ సీట్లకు లాటరీ ద్వారా ఎంపిక ఉంటుంది. ఈ కోటాలో ఎస్సీ/ఎస్టీ/ఆర్థికంగా వెనకబడిన/దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల పిల్లలు/ఓబీసీ (నాన్ క్రీమీలేయర్) విద్యార్థులకు అవకాశమిస్తారు.

- ఒకటో తరగతిలో ప్రవేశాలకు రిజర్వేషన్లు అమలు చేస్తారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, పీడబ్ల్యూడీకి 3 శాతం సీట్లు రిజర్వు చేశారు. మిగిలిన సీట్లు ఇతరులకు కేటాయిస్తారు.
- మొదట ఆర్‌టీఈ చట్టం ప్రకారం ఉచిత సీట్లకు భర్తీ నిర్వహిస్తారు. అనంతరం మిగిలిన సీట్లను ప్రాధాన్యాల మేరకు రెండో దశలో భర్తీ చేస్తారు.
- ఒకటి నుంచి 8వ తరగతి వరకు ప్రవేశాలు ప్రాధాన్యక్రమంలో జరుగుతాయి. ఎలాంటి ప్రవేశ పరీక్షలూ ఉండవు. దరఖాస్తులు.. సీట్ల సంఖ్య కంటే ఎక్కువగా ఉంటే అర్హుల ఎంపికకు లాటరీ పద్ధతి అనుసరిస్తారు.
- రెండో తరగతి నుంచి మిగిలిన తరగతులకు.. ఆయా స్కూళ్లల్లోని ఖాళీల ఆధారంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది (11వ తరగతి మినహా).

వయసు

- ఒకటో తరగతిలో ప్రవేశాలకు మార్చి 31 నాటికి కనిష్ట వయసు అయిదేళ్లు, గరిష్ట వయసు ఏడేళ్లు ఉండాలి. రెండో తరగతిలో ప్రవేశాలకు 6-8 ఏళ్లు, 3వ తరగతికి 7-9 ఏళ్లు, 4వ తరగతికి 8-10 ఏళ్లు, అయిదో తరగతికి 9-11 ఏళ్లు, ఆరో తరగతికి 10-12 ఏళ్లు, ఏడో తరగతికి 11-13 ఏళ్లు, ఎనిమిదో తరగతికి 12-14 ఏళ్లు, 9వ తరగతికి 13-15 ఏళ్లు, పదో తరగతికి 14-16 ఏళ్లు.

దరఖాస్తు తేదీలు

- ఒకటో తరగతిలో ప్రవేశాలకు 2018, మార్చి 19 సాయంత్రం 4 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తు రుసుం లేదు.
- ఎంపికైన విద్యార్థుల మొదటి జాబితాను మార్చి 26న; రెండో జాబితా ఏప్రిల్ 9న; మూడో జాబితాను ఏప్రిల్ 23న విడుదల చేస్తారు.
- రెండో తరగతి నుంచి 12వ తరగతి వరకు (11వ తరగతి మినహా) ప్రవేశాలకు ఏప్రిల్ 2 నుంచి ఏప్రిల్ 9 సాయంత్రం 4 గంటల వరకు ఆన్‌లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తారు.
- 11వ తరగతిలో ప్రవేశానికి పదో తరగతి బోర్డు ఫలితాలు వెలువడిన పది రోజుల తర్వాత నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.
- వెబ్‌సైట్: **www.kvsangathan.nic.in**

టీఎస్ సెట్ 2018

ఎగ్జామ్ టిప్స్..

తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్ సెట్)కు ఉస్మానియా యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలు, కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు సెట్‌లో ఉత్తీర్ణత తప్పనిసరి. తాజాగా టీఎస్ సెట్-2018 నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో.. నోటిఫికేషన్ సమాచారం, ప్రిపరేషన్ వివరాలు..



ప్రయోజనాలు

- సెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు టీచింగ్, పరిశోధన విభాగాల్లో మంచి అవకాశాలు అందుకోవచ్చు.
- సెట్ అర్హులు రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, కాలేజీల లెక్చరర్ ఉద్యోగాలకు పోటీపడొచ్చు. డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులకు ఎంపికైతే ఆకర్షణీయ వేతనాలు లభిస్తాయి.
- జూనియర్ లెక్చరర్లు పదోన్నతులు పొందేందుకు సెట్ అర్హత ఉపయోగపడుతుంది. ఉద్యోగాలు చేసే లెక్చరర్లకు పే స్కేల్ పెరగడమే కాకుండా పదోన్నతులు లభిస్తాయి.
- పీహెచ్‌డీలో ప్రవేశాలు, ఫెలోషిప్ పొందడం వంటి వివిధ అంశాల్లో సెట్ అర్హత ఉపయోగపడుతుంది.

29 సబ్జెక్టులు

టీఎస్ సెట్‌ను 29 సబ్జెక్టుల్లో నిర్వహిస్తున్నారు. జాగ్రఫీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, ఎకనామిక్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, ఎర్త్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, జర్నలిజం అండ్ మాస్‌కమ్యూనికేషన్, మేనేజ్‌మెంట్, హిందీ, హిస్టరీ, లా, మ్యాథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, తెలుగు, ఉర్దూ, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, సంస్కృతం, సోషల్ వర్క్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, లింగ్విస్టిక్స్.

అర్హత

- అభ్యర్థి టీఎస్ సెట్ రాసేందుకు ఎంపికచేసుకున్న సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. బీసీ (నాన్ క్రీమీలేయర్), ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు కనీసం 50 శాతం మార్కులు పొందాలి. చివరి సంవత్సరం చదువుతున్నవారు, ఫలితాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు కూడా పరీక్ష రాసేందుకు అర్హులే.
- అభ్యర్థులు సెట్ ఫలితాలు వెలువడిన తేదీ నుంచి రెండేళ్లలోపు నిర్దేశిత కనీస మార్కులతో పీజీలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది.
- అభ్యర్థులు పీజీలో చదివిన సబ్జెక్టునే సెట్‌లో ఎంపిక చేసుకోవాలి. ఒకవేళ సదరు సబ్జెక్టు జాబితాలో లేకుంటే.. అనుబంధ సబ్జెక్టులో సెట్‌కు హాజరుకావచ్చు.
- సెట్ రాసేందుకు గరిష్ట వయోపరిమితి లేదు.

పరీక్ష విధానం

టీఎస్ సెట్ పరీక్ష రెండు పేపర్లలో నిర్వహిస్తారు. ఈ పేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. రెండు వేర్వేరు సెషన్లలో పరీక్ష జరుగుతుంది.

పేపర్	ప్రశ్నలు	మార్కులు	సమయం
పేపర్-1	50	100	గంట (ఉదయం 10- 11 వరకు)
పేపర్-2	100	200	2 గం. (ఉదయం 11:15-1:15 వరకు)

- పేపర్ 1 అన్ని సబ్జెక్టుల అభ్యర్థులకు కామన్‌గా ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు 2 మార్కుల చొప్పున 50 ప్రశ్నలకు 100 మార్కులు ఉంటాయి. పేపర్ 1లో రీసెర్చ్/టీచింగ్ ఆప్టిట్యూడ్, జనరల్ అవేర్‌నెస్, రీజనింగ్ ఎబిలిటీ, కాంప్రెహెన్షన్‌లను పరీక్షించే విధంగా ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1 తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో ఉంటుంది.పేపర్-2 అభ్యర్థి ఎంచుకున్న సబ్జెక్టుపై ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు 2 మార్కుల చొప్పున 100 ప్రశ్నలకు 200 మార్కులు ఉంటాయి.
- అభ్యర్థులు తప్పనిసరిగా రెండు పేపర్లకు హాజరుకావాలి. పేపర్-1, 2ల్లో జనరల్ కేటగిరీ అభ్యర్థులు కనీసం 40 శాతం, రిజర్వేషన్ విభాగం అభ్యర్థులు కనీసం 35 శాతం మార్కులు పొందాలి. ఈ రెండు పేపర్లలో పొందిన మార్కుల ఆధారంగా.. కేటగిరీలను అనుసరించి అర్హత సాధించిన వారి జాబితాను ప్రకటిస్తారు.

ముఖ్య తేదీలు

- **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం:** మార్చి 14, 2018. ■ **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** ఏప్రిల్ 14, 2018.
- **దరఖాస్తు రుసుం:** జనరల్ అభ్యర్థులకు రూ.1000; ఓబీసీలకు రూ.800; ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ, ట్రాన్స్‌జెండర్లకు రూ.500.
- రూ.1500ల ఆలస్య రుసుంతో ఏప్రిల్ 24 వరకు, రూ.2000ల ఆలస్య రుసుంతో మే 4 వరకు, రూ.3000 ఆలస్య రుసుంతో మే 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
- **హాల్ టికెట్ డౌన్‌లోడ్:** 2018, జూన్ 25 నుంచి.
- **పరీక్ష తేదీ:** జూలై 15, 2018.
- **వెబ్‌సైట్:** **www.telanganaset.org**

ప్రిపరేషన్

- పేపర్ 1లో అభ్యర్థుల రీజనింగ్ సామర్థ్యాన్ని, గ్రహణ శక్తిని, ఆలోచనా సామర్థ్యాన్ని, సాధారణ పరిజ్ఞానాన్ని పరీక్షించే ప్రశ్నలు ఉంటాయి. బోధన పద్ధతులు, విద్యా మనో విజ్ఞానశాస్త్రం, డేటా అనాలిసిస్, మ్యాథమెటికల్ రీజనింగ్, లాజికల్ రీజనింగ్, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, రీడింగ్ కాంప్రెహెన్షన్, పరిశోధన ఆప్టిట్యూడ్ , పీపుల్ అండ్ ఎన్విరాన్‌మెంట్, ప్రభుత్వం, పాలిటీ, అడ్మినిస్ట్రేషన్‌లకు సంబంధించిన ఉన్నత విద్య వ్యవస్థల గురించి తెలుసుకోవాలి. ■ గంట సమయంలో 50 ప్రశ్నలకు జవాబులు గుర్తించాల్సి ఉంటుంది కాబట్టి వేగం ముఖ్యమని అభ్యర్థులు గమనించాలి.
- పేపర్ 2లో ప్రశ్నలు పూర్తిగా సబ్జెక్ట్‌పైనే ఉంటాయి. అభ్యర్థులు తమ సబ్జెక్ట్‌కు సంబంధించి పీజీ పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి. ప్రాథమిక అంశాలు మొదలు.. వివిధ కోణాల్లో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాచింగ్, అనువర్తిత అంశాలపై ప్రశ్నలుంటాయి. పీజీ స్థాయిలో అకాడమీ పాఠ్యపుస్తకాల్లోని అంశాలను విశ్లేషణాత్మకంగా చదివి.. సబ్జెక్టుపై పట్టుసాధించాలి. సొంత నోట్స్ రాసుకొని ప్రిపేరవ్వాలి. గత ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది. మాక్‌టెస్ట్‌లు రాయాలి. నెగెటివ్ మార్కింగ్ లేదు. కాబట్టి అన్ని ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి!!



‘విళంబి’ ఉగాదికి మొక్కలతో స్వాగతం

కడియం: విళంబి నామ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ తూర్పు గోదావరి జిల్లా కడియంలోని పల్లా వెంకన్న నర్సరీలో రూపొందించిన పువ్వులు, మొక్కల కూర్పు కనువిందు చేస్తోంది. కోయల, మామిడి, వేపపువ్వు ఆకృతులలో మొక్కల కూర్పు సందర్శకులను ఆకట్టుకుంటోంది.

వి ఫిజియోస్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ కీర్తి, ఓలాస్‌గోరా, ప్రవీణ్

లబ్బీపేట(విజయవాడ తూర్పు): ఆంధ్రప్రదేశ్ ఫిజియోథెరపిస్ట్స్(వి ఫిజియోస్) అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. విజయవాడలో శనివారం జరిగిన ఈ ఎన్నికలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫిజియోథెరపిస్టులు పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ వీబీ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షునిగా డాక్టర్ ఓలాస్‌గోరా, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కీర్తిప్రియ, ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా డాక్టర్ ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా అశోక్‌నాథ్ వ్యవహరించారు.

బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- వైఎస్సార్‌సీపీ రాజకీయ శిక్షణ తరగతుల్లో నేతలు
- పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
- చంద్రబాబు అనుకూల మీడియా జగన్‌పై అసత్యప్రసారాలు చేస్తోంది
- అబద్ధాలతో ప్రజలను నమ్మించాలని చంద్రబాబు చూస్తున్నారు



సభలో మాట్లాడుతున్న వైఎస్ జగన్ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి. చిత్రంలో ఎంపీ మేకపాటి, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి తదితరులు

నెల్లూరు (సెంట్రల్): ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో రెండు రోజులు జరిగిన వైఎస్సార్ సీపీ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై అధికార టీడీపీ నేతలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అనుకూల మీడియా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అసత్యప్రచారం చేస్తోందన్నారు. గంటగంటకూ మాటలు మారుస్తున్న చంద్రబాబు లాంటి ఊసరవెల్లికి ప్రజల చేతిలో శిక్ష తప్పదన్నారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రం బాగుపడాలంటే ప్రత్యేక హోదా ఉండాలని మొదటి నుంచి వైఎస్ జగన్ పోరాటాలు చేస్తున్నారన్నారు. దివంగత నేత వైఎస్సార్ మరణానంతరం ప్రజలకు ఇచ్చిన మాట కోసం అప్పట్లో దేశాన్ని శాసిస్తున్న సోనియాగాంధీనే ఎదిరించిన నేత జగన్ అన్నారు. ప్రతి ఒక్కరం సైనికుల్లాగా పనిచేసి జగన్‌ను గెలిపించుకుందామన్నారు.

ప్రజాస్వామ్యం ఖూనీ: ఎంపీ మేకపాటి

నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. తమ ప్రత్యర్థి క్షుద్ర విద్యలు తెలిసిన వ్యక్తని అన్నారు. ప్రతిపక్షానికి చెందిన ఓటర్లను తొలగించే దుర్మార్గపు చర్యలకు చంద్రబాబు పాల్పడుతున్నారని విమర్శించారు. బీజేపీతో వైఎస్సార్ సీపీ లోపాయకారీ ఒప్పందం చేసుకుందంటూ చంద్రబాబు అసత్య ప్రసారాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. 2014లోనే వైఎస్ జగన్ మద్దతు కోసం బీజేపీ ఎదురు చూసినా.. ఏ పార్టీకి మద్దతు ఇవ్వబోనని, ఒంటరిగానే పోరాటం చేస్తానని చెప్పారన్నారు. ఆతర్వాతే చంద్రబాబు బీజేపీ తలుపుతట్టి ఒప్పందం కుదుర్చుకున్నారనే విషయం గుర్తు చేశారు.

చంద్రబాబు మోసగాడు: భూమన

పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు లాంటి మోసగాడు దేశచరిత్రలో ఉండబోరన్నారు. చదువుకునే రోజుల్లో వేరుశనగకాయలు, స్నేహితుని జేబులో నగదు దొంగిలించిన చంద్రబాబు తమ పార్టీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌పై నిందలు వేసే చంద్రబాబు.. అప్పట్లో వైఎస్ ప్రవేశపెట్టిన రూ.50 సబ్సిడీ గ్యాస్‌తోనే ఆయన ఇంట్లో గ్యాస్ వాడుకున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. వైఎస్సార్‌ది ప్రజారంజకపాలన అని కొనియాడారు. ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్షనేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బూత్‌కమిటీలు పటిష్టంగా ఉండాలన్నారు. సాధికారమిత్ర పేరుతో డ్వాక్రా మహిళలను చంద్రబాబు పార్టీ ప్రచారాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటన్నారు. పార్టీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. అందరం పార్టీకి సైనికుల్లా పనిచేసి వైఎస్ జగన్‌ను సీఎం చేయాలని పిలుపునిచ్చారు. నెల్లూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. జగన్‌కు అందరం అండగా ఉందామన్నారు. ఎమ్మెల్యేలు మేకపాటి గౌతమ్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పి.అనిల్‌కుమార్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరిగ మురళీధర్ ఐటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చల్లా మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయపాలన తెలుగులోనే జరగాలి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ రమణ

పార్వతీపురం: తెలుగు భాషలో న్యాయపరిపాలన జరిగితేనే న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. విజయనగరం జిల్లా పార్వతీపురంలో నూతన న్యాయస్థాన భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలకు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయ సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల మనసులో న్యాయ వ్యవస్థపై ఉన్న అపోహ తొలగించాలంటే.. మాతృభాషలోనే న్యాయ సేవలు అందించాల్సిన అవసరముందన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.రజని మాట్లాడుతూ.. విలువలతో కూడిన న్యాయ సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు రిజిస్ట్రార్ మానవేంద్రనాథ్‌రాయ్, జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్, న్యాయమూర్తులు హెచ్.చంద్రశేఖర్, సాధుబాబు, గంగరాజు, మధుబాబు, జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజు, పార్వతీపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తమిళనాడులో రోడ్డు ప్రమాదం

- నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతి
- మృతుల్లో ఒంగోలుకు చెందిన యువకుడు కూడా..



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు



గుర్రం మెహర్ సుకుమార్ (ఫైల్)

సాక్షి ప్రతినిధి, చెన్నై: చెన్నై-తిరుచ్చిరాపల్లి జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు దుర్మరణం చెందారు. చెన్నైలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్న ఆరుగురు శుక్రవారం రాత్రి పుదుచ్చేరిలో సహోద్యోగి పుట్టినరోజు వేడుకలు జరుపుకుని శనివారం కారులో చెన్నైకి పయనమయ్యారు. ఉదయం చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై కాంచీపురం జిల్లా మధురాంతకం సమీపంలో మరమ్మతులకు గురైన ఓ లారీ రోడ్డుపై ఆగి ఉంది. ఆ లారీని కారు ఢీకొనడంతో కేరళకు చెందిన ఐశ్వర్య(23), తమిళనాడుకు చెందిన ప్రశాంత్(25), దీపన్(22), ఒంగోలుకు చెందిన గుర్రం సుకుమార్(25) మృతిచెందారు.

నేరాంధ్రప్రదేశ్!

- గత ఏడాది 15,374.. ఈ ఏడాది ఇప్పటికే 21,052 నేరాలు
- మహిళలపై 15,173 నేరాలు.. 1,057 రేప్‌లు.. 967 హత్యలు
- ప్రభుత్వ గణాంకాల్లో వెల్లడి

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నేరాల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. రాష్ట్రం హత్యలకు నిలయంగా, మానభంగాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి, నేరాంధ్రప్రదేశ్‌గా తయారవుతోంది. మహిళలపై నేరాలు శ్రుతిమించాయి. మహిళల రక్షణ కోసం సర్కారు చర్యలు శూన్యమనే విషయం ప్రభుత్వ గణాంకాల్లోనే విస్పష్టమవుతోంది. సాంకేతిక పరిజ్ఞానంతో సీసీ కెమెరాలు పెట్టి ముందస్తు చర్యలతో నేరాలు నియంత్రిస్తున్నామన్న ప్రభుత్వం చెబుతున్నా.. వాస్తవ గణాంకాలు పరిశీలిస్తే అదంతా ఉత్తదేనని తేలిపోతోంది. రాష్ట్రంలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్న ఉభయ గోదావరి జిల్లాల్లోనే నేరాల సంఖ్య అత్యధికంగా ఉందని ఇటీవల జరిగిన సమీక్షలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లో హత్యలు, మానభంగాలు, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు అధికమయ్యాయని ముఖ్యమంత్రి చెప్పారు. గతేడాది ఇదే సమయానికి అన్ని రకాల నేరాలూ కలిపి 15,374 జరిగితే ఈ ఏడాది ఇప్పటికే 21,052 నేరాలు జరిగాయి. పశ్చిమగోదావరి జిల్లా తలసరి ఆదాయం రూ.1.52 లక్షలుండగా ఈ జిల్లాలో గతేడాది ఇదే సమయానికి 1,604 నేరాలు జరిగితే ఈ ఏడాది ఇప్పటికే 2,578 నేరాలు నమోదయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా తలసరి ఆదాయం రూ.1.18 లక్షలుండగా ఈ జిల్లాల్లో గతేడాది ఇదే సమయానికి 1,595 నేరాలు జరిగితే ఈ ఏడాది ఇప్పటికి 1,920 నేరాలు జరిగాయి. కృష్ణా జిల్లాలోనూ నేరాల సంఖ్య భారీగా పెరిగింది. గతేడాది ఈ జిల్లాలో ఈ సమయానికి 1,056 నేరాలు జరిగితే ఈ ఏడాది ఇప్పటికే 2,262 నేరాలు జరిగాయి. అలాగే గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో గతేడాదికి మించి నేరాలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీకి సమర్పించిన అవుట్ కమ్ బడ్జెట్‌లో పేర్కొన్న గణాంకాల్లో మహిళలపై నేరాలు, ఎస్సీ, ఎస్టీల అత్యాచారాలు, హత్యలు, కిడ్నాప్‌లు, మానభంగాలు అత్యధికంగా జరిగినట్లు స్పష్టమైంది.

జిల్లాల వారీగా నేరాల సంఖ్య

జిల్లా పేరు	ఈ ఏడాది	గతేడాది
తూర్పుగోదావరి	1,917	1,595
పశ్చిమగోదావరి	2,578	1,604
కృష్ణా	2,262	1,056
గుంటూరు	2,103	632
చిత్తూరు	602	536
వైఎస్సార్	2,126	783
తిరుపతి అర్బన్	424	364
ప్రకాశం	960	786

వివిధ నేరాల వివరాలివీ..

అంశం	నేరాల సంఖ్య
మహిళలపై	15,173
ఎస్సీ, ఎస్టీలపై	2,585
పిల్లలపై	1,738
హత్యలు	967
కిడ్నాపులు	908
మానభంగాలు	1,057
తగాదాలకు చెందిన నేరాలు	17,688
సైబర్	1,131
రోడ్డు ప్రమాదాలు	22,856
రోడ్డు ప్రమాదాల్లో మృతులు	8,259

అల్పపీడనంతో రాష్ట్రంలో అకాల వర్షాలు

- ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షం
- 13 సెం.మీల వర్షపాతం నమోదు
- నేడూ తేలికపాటి జల్లులు



వైఎస్సార్ జిల్లా రెడ్డివారిపల్లెలో నేలకొరిగిన అరటి చెట్లు

సాక్షి, విశాఖపట్నం/అమరావతి/గుంటూరు : రాష్ట్రంలో పలుచోట్ల అకాల వర్షాలు కురిశాయి. పడమర నుంచి తూర్పు వైపు పశ్చిమ ఆటంకాలు పయనించడం, లక్షద్వీప్ వద్ద ఏర్పడ్డ అల్పపీడనం తూర్పు వైపునకు కదలడంవల్ల కేరళ నుంచి ఒడిశా వరకు మేఘాలు ఏర్పడడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో గడచిన 24 గంటల్లో దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా అనంతపురం జిల్లా లేపాక్షి, ప్రకాశం జిల్లా వెలిగండ్లలో 13 సెం.మీల చొప్పున భారీ వర్షపాతం నమోదైంది. శనివారం నాటికి అల్పపీడనం బలహీనపడింది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4-7 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 4-9 డిగ్రీల వరకు క్షీణించాయి. కాగా, ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతానికి ఆనుకుని భూమధ్య రేఖాప్రాంతంపై అల్పపీడన ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షంగానీ, జల్లులుగానీ కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం రాత్రి నివేదికలో వెల్లడించింది. కాగా, గడచిన 24 గంటల్లో వెలిగండ్ల, లేపాక్షిల్లో 13, రాయచోటి 10, చాపాడు, పెనగలూరుల్లో 9, రాజంపేట, చిలమత్తూరుల్లో 8, వల్లూరు, గోరంట్ల, దువ్వూరు, ముద్దనూరు, చిన్నమండెం, కమలాపురం, కడపల్లో 7, సాంబేపల్లి, తొట్టంబేడు, దర్శిల్లో 6, చిత్తూరు, పుంగనూరు, రాజుపాలెం, శ్రీకాళహస్తి, బద్వేల్, వింజమూరు, రాపూరు, కొనకమిట్లల్లో 5 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైంది.

వైఎస్సార్ జిల్లాలో దెబ్బతిన్న తోటలు

ఇదిలా ఉంటే.. శనివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి, ఈదురు గాలులతో వైఎస్సార్ జిల్లాలోని పలు మండలాల్లో పండ్ల తోటలు నేల వాలాయి. జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు పరిధిలో 700 ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నట్లు అనధికారిక అంచనా. మరోవైపు.. వర్షాలకు ఎర్రగుంట్ల-ప్రొద్దుటూరు మధ్య రైల్వేట్రాక్ దెబ్బతినడంతో కడప-నంద్యాల ప్యాసింజర్ ఆలస్యంగా నడిచింది. అలాగే, తిప్పలూరు-ఎర్రగుడిపాడు మధ్య కూడా రైల్వే బ్రిడ్జి దెబ్బతిన్నది. ఇదిలా ఉంటే.. గుంటూరు జిల్లాలో కూడా శనివారం పలుచోట్ల వర్షం కురిసింది. మాచర్ల, పిడుగురాళ్ళ, రేపల్లె, నగరం, కొల్లూరు, భట్టిప్రోలు, సత్తెనపల్లి, పెదకూరపాడు తదితర చోట్ల చిరుజల్లులు కురిశాయి.

బీజేపీతో పొత్తుకు ఆస్కారం లేదు

- ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి
- టీడీపీయే బీజేపీతో పొత్తు పెట్టుకుంటోంది
- 2014 మోదీ హవా కలిసొస్తుందని జట్టుకట్టారు
- ప్రజల ఆగ్రహం గ్రహించి ఎన్డీఏ నుంచి బయటకి వచ్చారు
- చంద్రబాబుకు ఒక సిద్ధాంతం అంటూ లేదు



కడప కార్పొరేషన్: ప్రత్యేక హోదా ఇచ్చేదిలేదని చెప్పిన బీజేపీతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొత్తుపెట్టుకునే ఆస్కారమే లేదని రాయచోటి శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. శనివారం కడపలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీతో వైఎస్సార్‌సీపీ పొత్తు పెట్టుకుంటోందని, అందుకే ఆ పార్టీని తిట్టడంలేదని టీడీపీ తమపై దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదా ఇచ్చే ఏపార్టీకైనా మద్దతు ఇస్తామని తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారన్నారు. హోదా ఇచ్చే ఏ పార్టీకైనా మద్దతు అంటే బీజేపీకి ఇస్తామని కాదన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబేనని తెలిపారు. కార్గిల్‌వార్ సానుభూతిని సొంతం చేసుకోవాలని 1999లో బీజేపీతో జట్టుకట్టారని, 2004లో బీజేపీతో కలిసి పోటీ చేసి ఓడిన తర్వాత మతతత్త్వ పార్టీతో పొత్తు పెట్టుకొని తప్పు చేశానని లెంపలేసుకున్నారని గుర్తుచేశారు. 2014లో మోదీ హవా కలిసొస్తుందని పొత్తు పెట్టుకున్నారని, ఇప్పుడు హోదా ఇవ్వనందుకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత చూసి ఎన్డీఏ నుంచి వైదొలిగారని విమర్శించారు. దీన్నిబట్టి చంద్రబాబుకు ఒక సిద్ధాంతమంటూ లేదని మండిపడ్డారు. అరుణ్‌జైట్లీ 2016 సెప్టెంబర్‌లో చెప్పిన విషయాలనే 2018 మార్చిలో కూడా చెప్పారని, ఆనాడు సన్మానాలు చేసిన చంద్రబాబు ఇప్పుడు అన్యాయం జరిగిందని చెబుతున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలను వంచించడానికి చంద్రబాబు అనేక కుట్రలు చేశారని, రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా నాలుగేళ్ల కళ్లుమూసుకొని ఉన్నారని ధ్వజమెత్తారు. వైఎస్సార్ సీపీకి మైలేజీ రాకూడదనే ఎన్డీఏకు మద్దతు ఉపసంహరించుకున్నారని, రాత్రి 9 గంటలకు అవిశ్వాసంపై నిర్ణయం తీసుకొని 10 గంటలకల్లా అన్ని పార్టీలు తమకే మద్దతు ఇస్తున్నాయని చెప్పడం హాస్యాస్పదమన్నారు.

- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఒడిశా రాష్ట్ర పర్యటనకు శనివారం విచ్చేశారు. ఆయనకు బిజూ పట్నాయక్ విమానాశ్రయంలో ఒడిశా గవర్నర్ జమీర్, సీఎం నవీన్ పట్నాయక్ స్వాగతం పలికారు.

పోలవరం అవినీతిపై సీబీఐ విచారణ

- మాజీ ఐఏఎస్ ఈఏఎస్ శర్మ డిమాండ్
- పోలవరం మరో ఐదేళ్లు పడుతుంది
- ప్రాజెక్టుల ద్వారా వచ్చే ఎన్నికలకు టీడీపీ నిధుల సమీకరణ
- ఏపీలో నీటిపారుదల ప్రాజెక్టులపై జనచైతన్య వేదిక రాష్ట్ర సదస్సులో వక్తలు



సదస్సులో ప్రసంగిస్తున్న మాజీ ఐఏఎస్ శర్మ

సాక్షి, విశాఖపట్నం: నాలుగేళ్లుగా పోలవరం ప్రాజెక్టు పనుల్లో జరిగిన అవినీతిపై సీబీఐతో విచారణ జరిపించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ డిమాండ్ చేశారు. పోలవరానికి ఇచ్చిన నిధుల్లో రూ.4వేల కోట్లు పక్కదారి పట్టించి పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలను నిర్మించారని ఆయన ఆరోపించారు. ఏపీలో నీటిపారుదల ప్రాజెక్టుల అమలు తీరుతెన్నులు–అవినీతి అనే అంశంపై జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో శనివారం విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు. పెద్ద ప్రాజెక్టులను ప్రారంభించేటప్పుడు అందులో ఉండే చట్టాలను అమలుచేయాలని, జాతీయ హోదా కల్గిన పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడంవల్లే కేంద్ర ప్రభుత్వం దానిని పట్టించుకోవడంలేదన్నారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ యు.నారాయణమూర్తిరాజు మాట్లాడుతూ, ఏపీలో ఇరిగేషన్ ప్రాజెక్టులు ఓ క్రమ పద్ధతిలో జరగడంలేదన్నారు. ఈపీసీ పద్ధతిని అనుసరించకుండా పోలవరం ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ.10వేల కోట్ల నుంచి రూ.58వేల కోట్లకు పెంచారని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తికావడానికి మరో ఐదేళ్లు పడుతుందని.. రెండేళ్లలో పూర్తిచేస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. మాజీ చీఫ్ ఇంజినీరు సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రాజెక్టుల నిర్మాణాల్లో ప్రస్తుతం అవినీతి పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

టీడీపీకి ఆదాయ వనరుగా సాగునీటి ప్రాజెక్టులు

సదస్సుకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ, పోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి కేంద్ర ప్రభుత్వమే నిర్మాణ బాధ్యతలు చేపట్టి, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఏపీలో సాగునీటి ప్రాజెక్టులను అధికార పార్టీ నేతలు ఆదాయ వనరుగా చూస్తున్నారే తప్ప రాష్ట్ర భవిష్యత్‌గా భావించడం లేదన్నారు. రానున్న ఎన్నికలకు అవసరమైన నిధుల సమీకరణకు నీటి ప్రాజెక్టులను వేదికగా చేసుకున్నారన్నారని ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయాన్ని అనేకసార్లు రెట్టింపు చేయడం, విపరీత కాలయాపన, కాంట్రాక్టర్లను మార్చడం, నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించడం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు వారి బినామీలకు కాంట్రాక్టులు అప్పగిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సూపరిండెంటు ఇంజినీర్ బ్రాహ్మణయ్య తదితరులు పాల్గొన్నారు.

నలుగురిని మింగిన సెప్టిక్ ట్యాంకు


అప్పారావు (ఫైల్)


రాజశేఖర్ (ఫైల్)


కృష్ణ (ఫైల్)


నాగేశ్వరరావు (ఫైల్)

నక్కపల్లి (విశాఖ జిల్లా): సెప్టిక్ ట్యాంకులో పడి నలుగురు వ్యక్తులు మృతిచెందిన సంఘటన విశాఖ జిల్లా నక్కపల్లి మండలం ఉపమాకలో చోటుచేసుకుంది. ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన కాండ్రకోట అప్పారావు (55), కాండ్రకోట రాజశేఖర్ (28) (తండ్రీ కొడుకులు), కాండ్రకోట కృష్ణ (22), కాండ్రకోట నాగేశ్వరరావు (30) మృత్యువాతపడ్డారు. ఉపమాక ఎస్సీ కాలనీలో శనివారం జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన కాండ్రకోట నూక రాజు, కాండ్రకోట మరిణియ్య, కాండ్రకోట అప్పా రావు అన్నదమ్ములు. వీరంతా ఎస్సీ కాలనీలో పక్క పక్కనే ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారు. కాండ్రకోట అప్పారావు ఇంటి వద్ద నిర్మించిన సెప్టిక్ ట్యాంకు నిండిపోయింది. దీంతో పక్కనే మరో ట్యాంకు నిర్మించి నిండిన ట్యాంకులోని వ్యర్థాన్ని కొత్త ట్యాంకు లోకి పంపించేందుకు అప్పారావు ట్యాంకులోకి దిగి గునపంతో పాత ట్యాంకుకు రంధ్రం పెట్టాడు. ఇంతలో పాత ట్యాంకులోని మురుగంతా కొత్త ట్యాంకులోకి వచ్చిపడింది. అప్పారావు ఊపిరాడక కుప్పకూలిపోయాడు. ఈ ఘటనను పైనుంచి చూస్తున్న అతని కుమారుడు రాజశేఖర్ (28) తండ్రిని రక్షించేందుకు ట్యాంకులోకి దిగాడు. వెంటనే అతను కూడా అపస్మారక స్థితికి చేరుకుని కుప్పకూలాడు. ఇది చూసి చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో అప్పారావు సోదరుడి కుమారుడు సత్తిబాబు వచ్చి వీరిని రక్షించేందుకు ట్యాంకులోకి దిగాడు. ఇది గమనించిన అతని సోదరుడు కృష్ణ (22)వచ్చి ముందుగా సత్తిబాబును పైకి లాగి రాజశేఖర్‌ను రక్షించేందుకు ట్యాంకులోకి దిగాడు. అతను కూడా ట్యాంకులో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో మరో చిన్నాన్న కుమారుడు నాగేశ్వరరావు (30) వచ్చి ట్యాంకులో ఉన్న వారిని రక్షించే ప్రయత్నంలో అతను కూడా ట్యాంకులో మునిగిపోయాడు. సెప్టిక్ ట్యాంకులో విషపూరితమైన వాయువులు పీల్చడంవల్ల నలుగురూ మృత్యువాత పడ్డారు. చుట్టుపక్కల వారువచ్చి వీరిని బయటకు తీయగా.. అప్పటికే అప్పారావు, రాజశేఖర్, కృష్ణ, నాగేశ్వరరావు మరణించారు. కొన ఊపిరితో ఉన్న సత్తిబాబును నక్కపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. బాధితులను నక్కపల్లి ఆస్పత్రికి తరలించగా వారు మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. జాయింట్ కలెక్టర్ సృజన, ఎమ్మెల్యే అనిత మృతదేహాలను పరిశీలిం చారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. రూ. పది లక్షల ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వీసం రామకృష్ణ కోరారు.


కోరుకొండ సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

విజయనగరం రూరల్ : విజయనగరం జిల్లాలోని కోరుకొండ సైనిక పాఠశాలలో 2018–19 విద్యా సంవత్సరానికిగాను ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష తుది ఫలితాలు శనివారం వెలువడ్డాయి. ఫలితాల జాబితాను సైనిక పాఠశాల వెబ్‌సైట్‌లో పొందుపరిచామని ప్రిన్సిపాల్, కల్నల్ రుద్రాక్ష అత్రి తెలిపారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ, వైద్య పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు కాల్‌లెటర్స్ పంపించనున్నట్లు తెలిపారు. కాల్‌లెటర్ అందని విద్యార్థులు ఈ నెల 26 లోగా 08922–246168, 246119 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. వచ్చే నెల 2, 3 తేదీల్లో పాఠశాలలో ప్రవేశాలు కల్పిస్తామన్నారు.

విమానాశ్రయం టాయిలెట్లో 4 కేజీల బంగారం

మంగళూరు (సాక్షి, బెంగళూరు): మంగళూరు విమానాశ్రయంలోని ఓ మరుగుదొడ్డిలో భారీగా బంగారం బయటపడింది. వివరాలిలా ఉన్నా యి.. శనివారం ఉదయం దుబాయ్ నుంచి వచ్చి న ఒక ప్రయాణికుడు అక్రమంగా 4 కేజీల బంగా రు బిస్కెట్లను తీసుకొచ్చాడు. అయితే విమా నాశ్రయంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వ హిస్తుండడాన్ని గమనించిన నిందితుడు వాటిని శౌచాలయంలో ఉంచి వెళ్లిపోయాడు. శౌచాల యంలో బంగారు బిస్కెట్లును గమనించిన ప్రయాణికులు కస్టమ్స్ అధికారులకు తెలిపారు. అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు.

నేడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం


ఉగాది సందర్భంగా విద్యుత్ వెలుగులతో కాంతులీనుతున్న శ్రీవారి ఆలయం

సాక్షి,తిరుమల: నేడు శ్రీ విళంబి నామ ఉగాది పర్వదినం సందర్భంగా తిరుమల ఆలయంలో ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు. వేకువజామున సుప్రభాతం, తోమాల, అర్చన సేవలు వైదికంగా పూర్తి చేసి, ఉదయం 7 నుంచి 9 గంటల వరకు బంగారు వాకిలి వద్ద ఆస్థానం నిర్వహించనున్నారు. సర్వభూపాల వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి, మరోపీఠంపై విష్వక్సేనులవారిని వేంచేపు చేసి, ప్రత్యేక పూజలు చేస్తారు. ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం శాస్త్రోక్తంగా ఆస్థాన కైంకర్యాలు నిర్వహిస్తారు. స్వామివారి పాదాల వద్ద ఉంచిన తెలుగు నూతన సంవత్సర పంచాంగాన్ని ఆస్థాన సిద్ధాంతి శ్రవణం చేస్తారు. ఉగాది సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

నేడు విశాఖ శారదాపీఠం స్వర్ణమండపంలో ఉగాది ఆస్థానం

సాక్షి, విశాఖపట్నం: ఉగాది సందర్భంగా విశాఖలోని శారదా పీఠం స్వర్ణమండపంలో ఆదివారం ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పీఠంలో కొలువైన దేవతా మూర్తులకు విశేష అభిషేకార్చనలు చేయనున్నట్లు విశాఖ శ్రీ శారదాపీఠం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 8:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాలు జగద్గురు శంకరాచార్య, శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామివారి పర్యవేక్షణలో జరగనున్నాయి. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి బంగారు శారదకు, నూతన పంచాంగాలకు ప్రత్యేక పూజలు జరుపుతారు. అనంతరం ఆస్థాన సిద్ధాంతి శ్రీ పంతుల రామలింగస్వామికి పంచాంగాన్ని అందచేస్తారని శారదాపీఠం పేర్కొంది. కార్యక్రమంలో భాగంగా శ్రీ చరణులు భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణం చేస్తారని అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి, పంచాగం, శ్రీశారదాచంద్రమౌళీశ్వరుల ప్రసాదాన్ని అందజేయనున్నట్లు పీఠం వర్గాలు వెల్లడించాయి.

మీ వైఫల్యాలను బీజేపీపై రుద్దుతారా?

సీఎం చంద్రబాబుపై బీజేపీ నేత జమ్ముల శ్యాంకిశోర్ ధ్వజం


మాట్లాడుతున్న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: మీ వైఫల్యాలను బీజేపీపై రుద్దుతారా అంటూ సీఎం చంద్రబాబుపై ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జమ్ముల శ్యాంకిశోర్ ధ్వజమెత్తారు. శనివారమిక్కడి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా ఎదగడం కోసం బీజేపీని బూచిగా చూపిస్తారా? అని మండిపడ్డారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన చంద్రబాబు.. ఆ వ్యతిరేకతను బీజేపీపైకి మళ్లించే యత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్ గతంలో బీజేపీపై విమర్శలు చేసినప్పుడు స్వాగతించిన టీడీపీ నేతలు.. ఇప్పుడెందుకు స్వాగతించలేకపోతున్నారని ప్రశ్నించారు. పవన్ వెనుక బీజేపీ హస్తం ఉందని ఆరోపించడం అర్థరహితమని వ్యాఖ్యానించారు.

2019లో టీడీపీ భూ స్థాపితమే..

కడప కోటిరెడ్డి సర్కిల్: 2019 ఎన్నికల్లో టీడీపీ గెలుపు అసాధ్యమని.. ఆ పార్టీ భూ స్థాపితం కాక తప్పదని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్ జిల్లా కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. మొన్నటివరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఎంతో సాయం అందించిందన్న చంద్రబాబు.. ఇప్పుడు మాట మార్చడంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రాయలసీమ వాసుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం తగదని సీఎం, మంత్రులకు సూచించారు. నిరుద్యోగ భృతి ఇస్తామని, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీలు చేస్తామన్న చంద్రబాబు.. వాటిని ఎంతవరకు అమలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బీజేపీ నేతలు శ్రీనాథరెడ్డి, అంకాల్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, సరస్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐఐ ఏపీ చాప్టర్ చైర్మన్‌గా రుద్రరాజు ఎన్నిక


ఆర్‌వీఎస్ రుద్రరాజు

సాక్షి, అమరావతి: భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ చైర్మన్‌గా ఆర్‌వీఎస్ రుద్రరాజు ఎన్నికయ్యారు. అమరరాజ గ్రూప్ సంస్థల ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్న గల్లా విజయనాయుడు వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. శనివారం విజయవాడలో జరిగిన సీఐఐ రాష్ట్ర కమిటీ వార్షిక సమావేశంలో 2018–19 సంవత్సరానికి గాను కొత్త కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. ప్రస్తుతం కొత్త కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన రుద్రరాజు గతంలో వైస్ చైర్మన్‌గా పనిచేశారు.

2022 నాటికి అందరికీ సొంతిల్లే లక్ష్యం

కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్

బెంగళూరు (శివాజీనగర): దేశంలో 2022 నాటికి ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేరేలా కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందని కేంద్ర పట్టణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి తెలిపారు. శనివారం బెంగళూరులో జరిగిన స్వచ్ఛభారత్ అభియాన్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 2020 నాటికి దేశంలో 1.10 కోట్ల ఇళ్ల నిర్మాణం జరగనుందని, ఇప్పటికే 43 లక్షల ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు.

చిలగడదుంపల సాగుతో లాభాలు

అంతర్జాతీయ శాస్త్రవేత్తల సూచన

సాక్షి, అమరావతి: చిలగడ దుంపల సాగుతో రైతులు లాభాలు ఆర్జించవచ్చని పెరు దేశానికి చెందిన శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ బంగాళా దుంప పరిశోధన సంస్థ (పెరు, దక్షిణ అమెరికా) చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ బార్బరా వెల్స్, డైరెక్టర్ జనరల్, ఆసియా రీజినల్ డైరెక్టర్ సమరౌద్ మొహంతి తదితరులు శనివారం విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిశారు. రాష్ట్రంలో వివిధ రకాల దుంపల సాగుపై చర్చ జరిగింది. చిలగడ దుంపలలోని పోషకాల దృష్ట్యా ప్రపంచ వ్యాప్తంగా గిరాకీ పెరుగుతోందని శాస్త్రవేత్తలు వివరించారు. బంగాళాదుంపను 100 కోట్ల మంది ఆహారంగా తీసుకుంటున్నారని, ఈ దుంప సాగుతో రైతులకు అదనపు ఆదాయం తెచ్చే వీలుందని మంత్రి దృష్టికి తెచ్చారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.



ఫోటోలు: శివ మల్లాల

అన్ని రోజులూ ఒకలా ఉండవు.
అలా అని ప్రతిరోజూ
పండగలా ఉండకూడదని కాదు.
నిజానికి ప్రతిరోజూ ఉగాది కావాలి.
అన్ని భావోద్వేగాలనూ
షడ్రుచులలా ఆస్వాదించాలి.
సిరిలాంటి మాటలు..
వెన్నెల్లాంటి భావాల
'సిరివెన్నెల' సీతారామశాస్త్రి
ఇంటర్వ్యూను ఆస్వాదించండి.

ఎడిటర్, ఫీచర్స్

సాక్షి ఎక్స్‌క్లూజివ్

అదే కదా ఉగాది

- **సిరివెన్నెలగారిది అచ్చ తెలుగు సాహిత్యం. ఉగాది అంటే మన తెలుగు సంవత్సరాది. ఈ సందర్భంగా బాల్యంలో మీరు జరుపుకున్న ఉగాదిని గుర్తు చేసుకుంటారా?**

సాధారణంగా బాల్యానికి శ్రమను, ఉత్సాహాన్ని, ఇష్టాన్ని కలిగించేవి వినాయక చవితి, దీపావళి, దసరా, సంక్రాంతికి భోగి మంట. వినాయక చవితి పత్రి కోసం అడవిలోకి వెళ్లేవాళ్లం. దీపావళికి నెల ముందు నుంచీ మందుగుండు సామగ్రి తయారు చేస్తూ చేతులు కాల్చుకునేవాళ్లం. భోగి మంట అంటే ఇంట్లో ఉన్న సామాన్లన్నీ ఎక్కడ నిప్పుల్లో పడేస్తామేమో అని పెద్దవాళ్లు కంగారుపడేవాళ్లు. ఉగాది గురించి పెద్ద పెద్ద జ్ఞాపకాలు లేవు. ఉగాది అంటే ఉదయాన్నే పచ్చడి తినటం. ఏ పండగైనా సరే పులిహోర, గారెలు, పాయసం అన్నీ ఉంటాయి. ఆ వయసులో తిండి యావ ఉంటుంది. నా బాల్యంలో ఆటపాటలు ఎక్కువగా లేవు. నా జీవితం ఎక్కువగా లైబ్రరీలోనే గడిచింది.



- **వేపపూత కోసం చెట్టెక్కిన సందర్భం**

మిగతా రోజుల్లో అయితే చెట్టెక్కితే కాళ్లు విరగ్గొట్టే వారు. ఆరోజు మాత్రం చెట్టెక్కితే ఏమీ అనేవాళ్లు కాదు.

- **ఉగాది రుచుల్లో మీకు ఏది ఇష్టం?**

ఆరు రుచులు కలిసిన ఒక కొత్త రుచితో ఉగాది పచ్చడి తయారవుతుంది. ఆ రుచి ఇష్టం. మా చిన్నప్పుడు చేసిన పచ్చడిలాగా ఇప్పుడు చేయడం లేదు. మా అప్పుడు చిక్కగా ఉండేది. ఇప్పుడు పల్చబడిపోయింది. ఏం లోపించిందో చెప్పలేను కానీ కచ్చితంగా తేడా వచ్చింది.

- **మీకు పచ్చడి చేయడం వచ్చా? వంటలో ప్రవేశం ఉందా?**

వంట మీద ఆసక్తి లేదు. ఉద్యోగంలో చేరిన కొత్తలో పప్పు, చారు నేర్చుకున్నాను. వంకాయ, బంగాళ దుంప, టమాటా.. మూడూ కలిపి కూర చేయడంవచ్చు. ఇప్పుడు ఇటు పుల్ల అటు పెడదామనుకున్నా అదేదో అపరాధం అనుకుంటారు నా భార్య, పిల్లలు. తన వల్లే నేను వంట మర్చిపోయాను. నాకు ఏ మూడు కూరలు ఇష్టమో తను అందులో స్పెషలిస్ట్. నేను వండుకున్న రోజుల్లో గ్యాస్ స్టౌ లేదు. అందుకే గ్యాస్ స్టౌ అంటే తెలియని ఫోబియా. అది ఎటు తిప్పితే ఆన్ అవుతుందో కూడా తెలియదు.

- **ఉగాదికి మీరు తీసుకోబోయే కొత్త సంకల్పం ఏంటి?**

ఏమీ లేదు. అందరికీ నేను చెప్పదలచుకున్నది కొత్త సంకల్పం ఏమీ తీసుకోవద్దని. 'మనో వాక్కాయ కర్మణే' అంటారు. ముందు మనసులో సంకల్పించాలి. తర్వాత దాన్ని మాటతో అనాలి. ఆ తర్వాత చేత. ఒకసారి సంకల్పించుకుంటే ఆ పని మొదలైనట్లే. సంకల్పించుకోవటానికి ఒక రోజు ఎందుకు? తలచుకుంటే ప్రతిరోజూ యుగాది. యుగాది అంటేనే అంతకు ముందు యుగంలో లేనిది ఆ రోజుతోనే మొదలయ్యేది అనే అర్థం వస్తుంది. ప్రతిరోజూ సూర్యుడితో పాటు మళ్లీ పుట్టాను అనుకో. నిత్యం శుభాన్నే సంకల్పించుకుందాం. దీని కోసం జనవరి ఒకటి నుంచి, ఇంకెప్పుడో అని అనుకోవక్కర్లేదు.

- **ప్రపంచం పరిగెడుతోంది. ఈ పరుగులో ఉద్వేగాలు కోల్పోతున్నాం. పోటీ తప్ప మరోటి లేదు. ఈ పరిస్థితి గురించి?**

ఓ ఇరవై, ఇరవై ఐదేళ్ల నుంచి కొంచెం విపరీతాలు.. పైత్యం ఎక్కువ చేస్తున్నాం. జీవితం గురించి ఏమీ మాట్లాడుకోవడంలేదు. జీవితం నుంచి తప్పించుకు పారిపోయేవే చేస్తున్నాం. అసలు కొట్టుకోవడమేంటి? కొట్టుకోవడం అనే కాన్సెప్ట్ విచిత్రమైన విషయం. గట్టిగా తిట్టుకోవాలంటే అవమానంగా అనిపిస్తుంది. మన అందరిలోనూ సున్నితత్వాలు పోతున్నాయి. అందుకే సినిమాల్లో కూడా ఒక్కడే పదీ ఇరవై మందిని కొట్టేస్తున్నాడు. సమాజంలో ఉన్న సంక్లిష్టత అంతా చిక్కు పడిపోయిన దారపు ఉండలా ఉండిపోయింది. దీన్ని బాగు చేయాలంటే ఎక్కడ మొదలు పెట్టాలి? అనే తెలియని కంగారులో ఎవరికి వాళ్లు ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అని చూస్తూ కలలు కంటూ కూర్చుంటాం. 'ఒక్కడు' సినిమాలో హీరో క్రీడాకారుడు. 'పసిడి పతకాల హారం కాదురా విజయ తీరం. ఆట అనే మాటకు అర్థం నిన్ను నువ్వే గెలుచు యుద్ధం' అని పాట రాశాను. అలాగే 'గోల్కొండ హైస్కూల్'లో 'మొదలెట్టక మునుపే ముగిసే నడక కాదే మన పయనం, సమరానికి సై అనగలిగే సంసిద్ధత పేరే యుద్ధం' అని రాశా. పాట అంటే మనసుకు ఆనందాన్నిచ్చేది, ఆహ్లాదాన్ని కలిగించేది. ఇవాళ పాటల పోటీ అని పెట్టి, 'మీరు ఓడిపోయారు.. మీరు గెలిచారు' అని చెప్పటం మూలానే అసలు గెలుపనే మాటకు అర్థం తీసేశారు. పోటీలు పెట్టకండి. ఇలాంటి దౌర్భాగ్యపు భావాల్ని పెంపొందించకండి. యుద్ధం అంటే గెలిచాడు.. ఓడిపోయాడని కాదు. యుద్ధానికి నేను సిద్ధం అన్నప్పుడే గెలిచినట్టు. మన జీవితంలోకి ఇది అన్వయించుకుంటే ఏ కష్టం కష్టంలా తోచదు.

- **బడి చదువుకి, జీవితపు చదువుకి తేడా చెబుతారా?**

బడి చదువులు సులభమైనవి. జవాబులు చెప్పి, తర్వాత ప్రశ్నలు వేస్తుంది. కానీ జీవితపు చదువు ముందు ప్రశ్నేసి తర్వాత సమాధానం నేర్పుతుంది. జీవితం అక్కడ గొయ్యి ఉందని చెప్పదు. ముందు పడేస్తుంది. ఆ పడటం మనకు జీవితాన్ని నేర్పిస్తుంది. జీవితాన్ని మనం ఎలా తీసుకుంటున్నామనేది ముఖ్యం. శివరాత్రి రోజు భక్తితో పస్తుంటాం. ఒకరోజు అన్నం లేకా పస్తుంటాం. అప్పుడు భక్తితో ఊగిపోయాం, ఇప్పుడు ఆకలితో తల్లడిల్లిపోయాం. ఆకలి పస్తును భక్తి పస్తే అనుకుంటే ఇష్టంగా పస్తుంటాం.

> **ఎవరో పోయారని అదే పనిగా తలుచుకుంటే వాళ్లు మళ్లీ రారు. వాళ్లు మనల్ని ఎంతగా ప్రేమించారో గుర్తుపెట్టుకుంటే వాళ్లు మనతోనే బ్రతికి ఉన్నట్టు లెక్క. మన తల్లిదండ్రులు ఎప్పుడూ పోరు అని మనం గుర్తుపెట్టుకోవాలి. వయసు వాళ్ల శరీరాల్ని తీసుకువెళ్తుంది. వాళ్లే వాళ్ల ప్రాణాల్ని, ఆత్మల్ని మనలో పెట్టారు. ఆ సంగతి గ్రహిస్తే వాళ్లు పోయినట్టు లెక్క కాదు.**

- **'తెలుగు పాట'లో పరభాష పదాల తాకిడి ఎక్కువైందనే వాదన ఉంది. ఈ పరిస్థితి మారాలంటే మీరిచ్చే సలహా?**


ఈరోజుల్లో అందరి సంస్కృతులు అందరికీ పరిచయం అవుతున్నాయి. చచ్చేలోపు కాశీకి పోకపోతే పుణ్యం రాదనుకుంటాం. ఇప్పుడు అమెరికాకు వెళ్లకపోతే బతుకు లేదనుకుంటున్నాం. ఇలా దేశవిదేశాల తాలూకు వివిధ సంస్కృతుల కలబోతలలో స్వీయ సంస్కృతులను, మనం పుట్టి పెరిగిన మూలాలను మర్చిపోయి ఎదుగుతున్నాం. అక్కడి నుంచి ఇక్కడి నుంచి తీసుకోవద్దు అనటం లేదు. కానీ పాట అనగానే షకీరా పాడిన పాటను తీసుకువచ్చి ఇక్కడ పెడతానంటే నువ్వు ఏ భావాన్నీ కలిగించలేవు. సినిమా పాటలలో చాలా ప్రయోజనం ఉంది. ఆ ప్రయోజనం పరిపూర్ణంగా విస్మరించబడుతోందని నా అభిప్రాయం, అభియోగం కూడా. దీనికి కారకులు ఎవరంటే ఇచ్చేవాళ్లూ.. పుచ్చుకునేవాళ్లు. ఈ మధ్య సినిమాలు ఎంత పెద్ద హిట్ అయినా కూడా పట్టుమని ఒక్క పాట కూడా నిలబడలేదు. నిర్మాతలకు నేను చెప్పేది ఏంటంటే పాట అంటే ఆరు లక్షల నుంచి ఆరు కోట్లు వరకు ఖర్చు అయ్యే ప్రొడక్ట్. అలాంటి పాట పట్ల అంత అశ్రద్ధ ఏంటి? సినిమా బావుంటే పాట లేక పోయినా చూస్తారు అనే స్థితికి ప్రేక్షకులు వెళితే పాటలు తీసేయ్. డబ్బులు మిగులుతాయి కదా. లేదా ఈ పాటలు మాకు కావాలని వాళ్లు తహతహలాడాలి. పూర్వం తహతహలాడేవారు. సాహిత్యం కాకపోయినా ఆ సంగీతం అయినా చాలా కమ్మగా ఉండేది. ఆ రోజుల్లో విశ్వనాథ్‌గారి సినిమాల్లో ఒక పాట కూడా మిస్ అయ్యేవారు కాదు. ఆ పాట ఏదో చెబుతుంది. ఈరోజుల్లో తెలుగు పాట నిద్రావస్థ స్థితిలో ఉంది. నేను ఆశావాదిని. నిద్ర అంటే లేస్తాం. నిదనం అంటే చావు. ఇది నిద్ర తప్ప నిదనం కాదు. ఈ ఉగాది సందర్భంలో అయినా మంచి పాట కావాలని మీరు, చేయాలని నటులు అనుకుంటే సరిపోతుంది.

- **'చేదైనా గాని ఇష్టంగానే తింటున్నామంటే ఉగాది అనుకోమా..' అని 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'లో 'మరీ అంతగా మహా చింతగా..' పాటలో రాశారు. ఎంతో అర్థం ఉన్న ఆ వాక్యం గురించి వివరంగా చెబుతారా?**

మనకు అవకాశం ఉందని చేదు లేకుండా పచ్చడి చేస్తే ఏదో లోపించినట్టు ఫీలవుతాం కదా. చేదును కోరుకుంటున్నాం. అదీ ఎప్పుడు? జీవితానికి మరో కొత్త ప్రారంభం (కొత్త సంవత్సరం) అనుకుంటున్న రోజు. అదే కదా ఉగాది. ఉగాది పచ్చడి ఆరు రుచులలో చేదు, కారం ఉంటాయి. అవి ఇష్టంగా తీసుకుంటున్నాం. ఆ రుచులను మన జీవితానికి అన్వయించుకుంటే కష్టాలు వచ్చినప్పుడు అవసరమైన దానికంటే ఎక్కువ తల్లడిల్లిపోము. తల్లడిల్లకూడదని కాదు. ఎక్కువ తల్లడిల్లకూడదంటున్నాను. అలా రాయడానికి ఆ సినిమాలో అవకాశం దొరికింది. ఎంతో ఇష్టంగా రాశానా పాట. సంగీతప్రియులకు నచ్చింది. నంది అవార్డు గెలుచుకున్నాను.

- **కుటుంబ విలువలను శ్లాఘించే పాటలెన్నో రాశారు. ఇవాళ తెలుగు కుటుంబాలు ఎలా ఉన్నాయని మీకనిపిస్తోంది?**

మా చిన్నతనంలో ఉన్నవి కొన్ని డిగ్రీలే. ఏదో గుమస్తా ఉద్యోగమో.. మహా అయితే బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగమో. ఎప్పుడైతే అవకాశాలు తక్కువ అనుకున్నామో అప్పుడు చదువుకుని, ఓ ఉద్యోగం చూసుకునేవాళ్లం. త్వరగా పెళ్లి చేసుకుని, వంశం నిలబడాలి కాబట్టి, పిల్లల్ని కనేవాళ్లం. ఇప్పుడలా కాదు. 40 ఏళ్ల వయసు వచ్చేవరకూ చదువుతూనే ఉంటారు. సెటిల్ కాలేదని పెళ్లి చేసుకోవడం లేదు. ఇప్పుడంతా 40ఏళ్ల పెళ్లికొడుకులు, 35 ఏళ్ల పెళ్లి కూతుళ్లు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలకు వెళ్లిపోతున్నారు. వారి స్పర్శ తాలూకు వెచ్చదనం పిల్లలకు ఎక్కడ తెలుస్తుంది? తెలుగు కుటుంబాలు అనేకన్నా ఇవాళ కుటుంబం అనేది భారతదేశంలో విచ్ఛిన్నం అవుతోంది. అనేక రకాల ఆరాటాలు, సమస్యలతో జీవితాన్ని క్లిష్టమయం చేసుకుని ఏం సాధిస్తున్నావ్? ఇవాళ ప్రతి ఒక్కరికీ కారు ఉంది. నా చిన్నతనంలో ఒక్క సైకిల్ ఉండేది. నలుగురైదుగురు సర్దుకునేవాళ్లం. మాకది బాగుండేది. మేం జీవితంలో ఒక్కసారైనా కారు ఎక్కాలని కల కన్నాం. ఇవాళ కళ్లల్లోంచి కలలు కూడా రాలిపోయాయి. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ రెండేసి కార్లు ఉన్నాయి. కారు ఉంది కాబట్టి 250 మైళ్ల దూరంలో ఆఫీసు ఉన్నా వెళుతున్నారు. కారు అనేది పరిగెత్తడానికి పనికొస్తోంది... సౌకర్యానికి కాదు. ఈరోజు సాంకేతిక ప్రగతి అనేది మనకు సుఖం ఇవ్వడంలేదు. అంటే వికాసం వద్దనను. 1995లో వచ్చింది సెల్‌ఫోన్. ఇప్పుడు సెల్ఫీలు తీసుకుని చనిపోయే పరిస్థితికి రావడం అనేది ఏ రకమైన సాంకేతిక వికాసం. ఇది అడిగేవాళ్లు లేరు. అడిగితే చెప్పేవాళ్లు లేరు. చెబితే వినేవాళ్లు లేరు. 'నువ్వంటే నువ్వు కాదు. ఒక వ్యవస్థవి. ఈ వ్యవస్థకి పునాది ఒక కుటుంబం. నీ కుటుంబంలోను, పక్క కుటుంబంలోనూ నీతో పొంతనలేనివాళ్లు ఉంటారు. వాళ్ల కోసం నీ ఇష్టాలను వదులుకుని గడపడమే కుటుంబం, పక్క కుటుంబం. పక్క కుటుంబం ద్వారానే ఊరు, ఊరు ద్వారా రాష్ట్రం, రాష్ట్రం ద్వారా దేశం. ఇలా అయితేనే ఎప్పటికైనా నిలబడగలుగుతాం. లేకపోతే క్రమంగా విచ్ఛిన్నం తప్పదు.



- **మీరు అనేక దేశాల్లోని తెలుగువాళ్లను కలుస్తుంటారు. తెలుగుదనాన్ని కాపాడుకోవడంలో అక్కడివాళ్ల చిత్తశుద్ధికి, ఇక్కడివాళ్ల చిత్తశుద్ధికి ఎలాంటి తేడా గమనించారు?**

నిస్సంశయంగా ఇక్కడికంటే అక్కడే బాగుంది. వాళ్లు ఎందుకు వెళ్లినప్పటికీ కూడా ఒక 'నోస్టాల్జిక్' ఫీలింగ్ ఉంటుంది. అది మానవ సహజం. మనం ఒక ఊరి నుంచి ఇంకో ఊరికి మారేటప్పుడు మొత్తం సామానంతా పట్టుకెళ్లలేం. నా చిన్నప్పటి సంగతి చెబుతున్నా. ఒక ఊరి నుంచి ఇంకో ఊరికి వెళ్లేటప్పుడు అయిష్టంగా రుబ్బు రోలు ఇచ్చేస్తాం. ఆ బరువు తీసుకెళ్లలేక (నవ్వుతూ). వాళ్లు ఇక్కడ ఉంటే చేసుకుంటారో లేదో చెప్పలేం. ఇక్కడ ఉన్నప్పుడు చేసుకున్నవి అక్కడికెళ్లాక చేసుకోలేకపోతున్నాం అనే బెంగ ఉంటుంది. ఆ బెంగ వల్ల చేసుకుంటున్నారు. కష్టపడి వేప పువ్వు సంపాదించుకుని పచ్చడి చేసుకుంటున్నారు. వాళ్ల దేశాలు ఒప్పుకోకపోతే ఇంట్లో గుట్టుగా ఎలక్ట్రికల్ భోగి మంటైనా వేసుకుంటున్నారు. అక్కడికెళ్లినప్పుడు నేనేం చెప్పానంటే... ''పండగ పరమార్థం తెలుసుకుని చేయండి. అమెరికాలో పేడతో పనులు చేయడం అనేది శుభ్రం కాదని వాళ్లు ఒప్పుకోరు. మీరు అమెరికాకు పోవద్దు. వెళితే అమెరికాకు తగ్గట్టే ఉండాలి. సంక్రాంతి వచ్చినప్పుడు ఏదో చట్టవిరుద్ధమైన పని చేస్తున్నట్లు రహస్యంగా పేడ సేకరించి తలుపులేసుకుని, గొబ్బెమ్మలు పెట్టి, ఇంగ్లిషు మాట్లాడే మీ పిల్లలకు పట్టు లంగాలు తొడిగి,'బొహియల్లో బొహియల్లో' అని తిప్పకండి. మీకు సంక్రాంతి కావాలంటే సంక్రాంతి తాలూకు అర్థాన్ని చెప్పండి. పుష్యమాసంలో పంట ఇంటికి వస్తుంది. నేను తినడానికి ముందు సమాజంలో ఉన్నవాళ్లకు నా వంతుగా ఇస్తా అనే సంప్రదాయం ఏదైతే ఉందో అదీ సంక్రాంతి అంటే. సమైక్య క్రాంతి అని అంటాం. ఆ రోజు తెలుగువాళ్లందరూ ఒకచోట కలవండి. అవసరమైన వాళ్లకు ఇవ్వండి. అంతేకానీ పేడ చుట్టూ తిరగక్కర్లేదు.

- **తెలుగువారి ఖ్యాతికి జాతీయ స్థాయిలో న్యాయం జరుగుతోందని మీకనిపిస్తోందా? 'పద్మ' అవార్డుల విషయంలో మీ అభిప్రాయం ఏంటి?**

అవార్డులనేవి ఎప్పుడూ వివాదాస్పదంగానే ఉంటాయి. ఎందుకంటే ఒక ఐదారుగురు కూర్చుని, ఇవ్వబడిన తక్కువ సమయంలో అనేకమైన సినిమాలు చూసి, గబగబా నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయంలో, ఇంకా ఇతరత్రా పైరవీలు.. ఇలా చాలా కారణాలు ఉంటాయి. ఒక అవార్డు ద్వారా నీ విలువను నిరూపించకూడదు. ఒక విలువని గుర్తించి, గౌరవించడం కోసమే అవార్డు పుట్టింది కానీ అవార్డుల కోసం విలువ పుట్టలేదు. ఏనాడైతే నువ్వు రాసిన పాట పది మంది పెదాల మీద కూనిరాగాలు తీస్తుందో అదే పెద్ద అవార్డు కింద లెక్క. అది కాకుండా చెక్కముక్క మీద పద్మశ్రీ రాసి ఇస్తే, అది నా గోడకు తగిలించుకుంటే ఏం ప్రయోజనం? అంటే.. రాక ఏడుస్తున్నావా? అని మీరు అనొద్దు. నాకన్నా అవార్డులు పొందినవాళ్లు తెలుగులో ఎవరూ లేరు. అవార్డులు తీసుకుంటున్నప్పుడు నేను ఒకటే చెబుతా... మనం పెట్టుకున్నటువంటి, మనం విధించుకున్నది ప్రభుత్వం. తప్పూ తేడా ఉంటే సరిదిద్దుకుందాం. మనం ఏర్పాటు చేసుకున్న మన వ్యవస్థను గౌరవించుకోవడానికి సంకేతం కోసమే అవార్డులను స్వీకరిస్తాను తప్ప అవార్డు వచ్చిన ఆ పాట మాత్రమే గొప్పది అని కాదు. దాని విలువను జడ్జి చేయడానికి అక్కడ కూర్చున్న కమిటీ సరిపోదు.. సమయమూ సరిపోదు. అసలు నేను 'పద్మశ్రీ' తెచ్చుకునే ఇండస్ట్రీకి వచ్చాను అని ఆ మధ్య ఓ సందర్భంలో అన్నాను. నా భార్య పేరు 'పద్మ' (నవ్వుతూ). నా జీవితాన్ని ఇవాళ మీరొచ్చి ఇంటర్వ్యూ అడిగేదాకా తీసుకొచ్చింది ఆవిడే. ఈ వెన్నెల్లో 'సిరి' ఆవిడే.

- **తెలుగు సంప్రదాయాల్ని మీ ఇంట్లో ఎలా మార్గదర్శకత్వం చేస్తుంటారు?**

నేను నమ్మేది ఒక్కటే. పిల్లలకు ఏమీ చెప్పడానికి ప్రయత్నించొద్దు. పిల్లలు చాలా చురుకైన మేధస్సు కలిగినవాళ్లు. వాళ్ల మెదడు ఖాళీగా ఉంటుంది. గబగబా నింపుకోవడానికి సిద్ధంగా ఉంటుంది. రెండు కళ్లతో ప్రపంచాన్ని తాగేయడానికి చూస్తుంటారు. వాళ్లకు ఏం కనిపించాలి? వాళ్ల చెవులు ఏం వినాలి? వాళ్ల చేతులు ఏం పుచ్చుకోవాలి? అన్నది మొట్టమొదట వేసుకోవాల్సిన ప్రశ్న. అమ్మా నాన్న ఇద్దరూ ఏం మాట్లాడుకుంటే వీళ్లేం వింటారు. సో.. ఇంట్లో జీవించండి. ఆడదాని నుంచి ఇల్లాలివై, ఆ తర్వాత అమ్మ అయ్యావు. ఒక మగాడివై భర్త అయ్యి, తండ్రి అయ్యావు. దానికి తగ్గట్టు ఇద్దరూ జీవించాలి. మీలో అంతవరకూ ఏమైనా లోపాలుంటే దిద్దుకుని ఇంతకు మునుపు లేని విలువలు తెచ్చిపెట్టుకోవాలి. అంతకు ముందు లక్ష్యం లేకుండా తిరిగితే లక్ష్యం పెట్టుకో. నా పాటల్లో ఇదే రాశాను. నా పాటల్లో ఒకలా జీవితంలో ఒకలా నేను లేను. పాటల్లో చెప్పే నీతినే ఆచరిస్తున్నాను.

- **భారతీయులంతా ఒక్కటే అనే భావనతో బతకాలి అంటుంటాం. కానీ నీ ప్రాంతం.. నా ప్రాంతం.. నీ భాష.. నా భాష అంటూ గొడవలు పడుతున్నాం. దీనిపై మీ అభిప్రాయం?**

ఇటీవల కాలంలో భారతీయత అనే కాన్సెప్ట్ మరుగునపడిపోయి తమ తమ ప్రాంతాలతో తోటి, తమ తమ యాసలతోటి, భాషలతోటి ఉనికిని ప్రదర్శించుకోవడానికి ఉత్సాహపడుతున్నారు. చెట్టు మూలాలను నరుక్కుంటూ బయటికొచ్చేస్తున్న పరిస్థితి. భారత మాత ఒక్కటే. తెలుగు తల్లి, తమిళ తల్లి అని లేదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అందరం మన తల్లిదండ్రులను దేవతలుగా పూజించాలి అని విశ్వసిస్తాం. మన పుట్టుక ముందు నుంచీ ప్రయాణం ఉంది. చనిపోయాక కూడా మన ప్రయాణం ఉంది. ఇలాంటి ఆలోచనలతో ఉన్న మనం ఇవాళ మన భాష ద్వారా మనం వేరుపడుతున్నాం. 'నేను బెంగాలీవాణ్ణి కాదు.. నేను తమిళీయుణ్ణి' అంటున్నారు. మొన్నటికి మొన్న కర్ణాటకవాళ్లు జెండా తయారు చేసుకున్నారు. ఇది వినాశకర ఆలోచన. ఇప్పుడు కూడా మనం తెలంగాణ, ఆంధ్రాగా విడిపోయింది పరిపాలనా సౌలభ్యం కోసం, భౌగోళికంగానూ, భౌతికంగానూ, రాజకీయంగానూ మారాం. అది తప్పు లేదు. రెండు తెలుగులు లేవు. ఒకటే తెలుగు ఉంది. మనము, తమిళులం, అందరం.. ఈ భారతదేశపు వివిధ శాఖలం అనుకోవాలి. సమైక్యంగా ఉండాలి.



- డి.జి. భవాని

సంస్కృతి

కవి పలికిన ఉగాది

చిన్నప్పుడు వీధిబడిలో చదివిన పిల్లలకు తెలుగు ఋతువులు, వాటి ధర్మాలు నోటి మీద వుంటాయ్. సాయంత్రం పూట అన్ని తరగతుల్ని ఒకచోట మళ్లేసి, చైత్ర వైశాఖాలు, ప్రభవ విభవలు చెప్పించేవారు. అందులో జ్ఞాపకమే – 'చైత్ర వైశాఖాలు వసంత ఋతువు, చెట్లు చిగిర్చి, పూలు పూయును' అనే మాటలు. తెలుగు నెలల్లో ఫాల్గుణం పన్నెండోది. చైత్రం మొదటిది. మొదటి నెల మొదటి రోజునే ఉగాది అని, యుగాది అని అన్నారు.

ప్రాచీన సాహిత్యంలో వసంత శోభలు వెల్లివిరుస్తాయి గాని, ఉగాది పండుగ ప్రస్తావనలు రావు. కవులు ప్రకృతిని అక్షరాలలో నిక్షిప్తం చేయడానికి తమ శక్తి సామర్థ్యాలను ధార పోశారు. కొత్త చిగుళ్లతో పొటమరించే మొగ్గలలో ప్రతి చెట్టూ ...

యాలు ఏడిస్తే అప్పుడు ... లుండేవి. ఆయన కార... మార్క్స్ అభిప్రాయా... పట్టుకు వేలాడుతున్నా... నేను శంకరాచార్యని ప... అఘోరిస్తున్నా' అనగా... నిలబడి కరతాళ ధ్వను... చేసింది.

ఒక్కసారి ప్రాచీన ... ర్వంలో వసంతకాలాన్ని... రామరాజ భూషణుడి ... వసంత వర్ణనలో–'లల...

తులనాభిగాభంగ దోప్రసంగ
మలయానిల విలోలదళ సాసవరసాల
ఫలసాదర' అని సాగే ఈ పద్యాన్ని వీణ...

జానపదుల జీవన స్రవంతిలో ఉగాది ... ప్రసక్తి కనిపించదు, వినిపించదు. సంకురాత్రి...

పర్వదినం

విళంబికి స్వాగతం



తెలుగువారు ఉత్సాహంతో, ఉల్లాసంతో, ప్రేమతో జరుపుకునే పండుగలలో ముఖ్యమయినది ఉగాది. ఈ రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి దీనికే సంవత్సరాది అని కూడా పేరు. ఈ వేళ ఉదయాన లేచి తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, దైవారాధన చేసి ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభించడం సంప్రదాయం. గుడికి వెళ్లి, దేవుణ్ణి సందర్శించి, కొత్త సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతుల వంటివి జరిపించుకొని సుఖంగా ఉండటానికి పంచాంగ శ్రవణం చేయడం ఆచారం.

ఈ పండుగ ఒక్క తెలుగు సాంప్రదాయంలోనే కాక మరాఠీలు గుడి పడ్వాగానూ, తమిళులు పుత్తాండు అనే పేరుతోనూ, మలయాళీలు విషు అనే పేరుతోను, సిక్కులు వైశాఖీ గానూ, బెంగాలీలు పొయ్‌లా బైశాఖ్ గానూ జరుపుకుంటారు. నిజానికి ఉగాది అనేది పూర్తి తెలుగుమాట కాదు. దీనికి సంస్కృత మూలం 'యుగాది'. అలా పలకలేక, ఉగాది అనే వికృతి రూపం సంతరించుకుంది. (ప్రకృతి– వికృతిలలో వికృతి. అంతేకాని, వికృత కాదు). బ్రహ్మ కల్పం ఆరంభమయే మొదటి యుగాది అంటే మొదటి సంవత్సరం (ప్రభవ) లో మొదటి ఋతువు వసంత ఋతువులో మొదటి మాసం (చైత్ర ...

సృష్టి ఆరంభమైన శుభదినం

ఉగాది సంప్రదాయాలు

పంచాంగ శ్రవణం

ఉగాది పూజ

ఉగాది పచ్చడి

ఒక్కో రుచీ ఒక్కో అనుభవం

మీకు తెలుసా?




– డి.వి.ఆర్.

ఇంటింటి హాస్యం

పండగా మా ఆవిడా

రాజకీయాల గోల మధ్య విళంబి కొంచెం భయం భయంగానే వచ్చింది. విళంబి అంటే ఆలస్యమని అర్థమట. ఆలస్యానికి మనం బ్రాండ్ అంబాసిడర్లం. లేట్‌ని లైట్‌గా తీసుకుంటాం. మన నాయకులు సభలకి ఆలస్యంగా వచ్చి సమయపాలన గురించి స్పీచులిస్తారు. స్పిరిచ్యుయాలిటీ తప్ప పంక్చువాలిటీ మనకెక్కదు.

ఆలస్యం అమృతం విషం అంటారు కానీ, ఇప్పుడు అమృతం ఎక్కడుంది అంతా విషమే కదా! పురుగుల మందులు వాడి వాడి మనుషులు పురుగులుగానూ, పురుగులు మనుషులుగానూ మారిపోతున్నాయి. ఉగాది అంటే వేప పచ్చడి, పంచాంగ శ్రవణం, కోయిల కూత, కవిత్వం మోత. మా బాబాయి ఒకాయన ఉగాది కవిత్వాల కోసం మూడు రోజుల ముందు నుంచే కత్తి నూరుతూ వుంటే, ఆయన బారి నుంచి కవిత్వాన్ని కాపాడ్డానికి గదిలో బంధించి హౌస్ అరెస్ట్ చేశారట. 'మనిషి మంచాడే కానీ, కవిత్వమే మంచిగా వుండదు' అని ఆయన మీద కామెంట్. 'ఆలస్యంగానైనా అవశ్యంగా వచ్చావా విళంబి' అని ఆయన కవిత్వపాదం స్టార్ట్ చేయగానే ఇంట్లోవాళ్ల ఫ్యూజులు ఎగిరిపోయి చేతులు కట్టేశారట. కవిత్వంతో కట్టిపడేయలేనప్పుడు కవిత్వాన్నే కట్టేయడం ఉత్తమం.



– జి.ఆర్.మహర్షి

రుచుల స్వరాలు

వందే ఉగాది కోకిలమ్

వందే వాల్మీకి కోకిలమ్. వాల్మీకి కోకిలకు వందనం అని అర్థం. త్రేతాయుగం నాడు వాల్మీకి మహర్షి ఆలపించిన రామాయణ కథా గానాన్ని ఆలకించిన భారతీయులు ॥ కూజంతం రామరామేతి మధురం మధురాక్షరం ॥ ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్॥ అని ఆయనను కోకిలగా అభివర్ణించారు. కోకిల కారణంగా ఆయనకు గౌరవం దక్కిందా, ఆయన కారణంగా కోకిలకు ప్రాధాన్యత వచ్చిందా అనే సందేహం కలిగింది షడ్రుచులకి. మనలో మనం తర్కించుకోవడం ఎందుకు, నేరుగా వాల్మీకి దగ్గరకు వెళ్లి, ఆయననే ప్రశ్నిద్దాం అని బయలుదేరాయి.. వేపపువ్వు, మామిడికాయ, చెరకుగడ, చింతపండు.. ఉప్పును వెంటబెట్టుకుని. అప్పటికే పుంస్కోకిల అక్కడకు చేరుకుని, మహర్షితో తీయగా సంభాషిస్తోంది.

'మహర్షీ! నువ్వు ఎంతో అందంగా, తీయగా రామాయణ గానం చేశావు. రామ రామ అంటూ మధురంగా, మధురమైన ...

... ర్యంలా నా కవిత్వం ఉందన్నారే కాని, నా కవిత్వంలా నీ కంఠం ఉంది అనలేదు, గమనించావా. నీ తీయని స్వరం ఈ సృష్టిలో లేకపోతే, నాకు అంతటి మధురమైన ఉపమానం వచ్చి ఉండేది కాదు' అంటూ కోకిలను ఆప్యాయంగా నిమిరి, మళ్లీ, 'కోకిలమ్మా. నువ్వు కుహూకుహూ అని పలకగానే, వసంతం వచ్చిందని, ఉగాది సంబరాలు జరుపుకోవాలని ఒక్కసారిగా అందరూ సంసిద్ధులవుతారు. నీకు అంత ప్రత్యేకత ఉంది' అంటుంటే కోకిల తన కుహూరవాలకు ఇంత ప్రాధాన్యత ఉందా అనుకుంటూ బిడియపడిపోయింది.

అక్కడే ఉన్న మావి చిగురు, 'చెరుకుబావా. ఈ మహర్షి మాటలు విన్నావా. కేవలం కోకిల వల్లే వసంతం వచ్చిందని తెలుస్తుందట. అసలు ఆ కోకిల నా చిగుళ్లు తినకుండా గొంతు విప్పగలదా. మండుటెండలు ప్రవేశిస్తుంటే, నేను ఎర్రటి చిగుళ్లను చిగురించి, కోకిలను ఆకర్షిస్తాను. తన పదునైన ముక్కుతో నన్ను పొడిచి పొడిచి తింటుంది. నేను ఏ మాత్రం బాధ పడకుండా, నా బిడ్డకు ఆహారం పెడుతున్నట్టు భావిస్తాను. అలాంటి ...

'కోకిలమ్మా. నువ్వు కుహూకుహూ అని పలకగానే, వసంతం వచ్చిందని, ఉగాది సంబరాలు జరుపుకోవాలని ఒక్కసారిగా అందరూ సంసిద్ధులవుతారు. నీకు అంత ప్రత్యేకత ఉంది' అంటుంటే కోకిల బిడియపడిపోయింది.

– పురాణపండ వైజయంతి

తెర వినోదం

స్టార్ పంచాంగం



చిరంజీవి

మహేశ్‌బాబు

... హీరోలు ఒక అడుగు వెనకేసినా రెండడుగులు ముందుకే లంఘిస్తారని కలెక్షన్ల కోకిలలు కొమ్మెక్కి మరీ కూస్తున్నాయి. ఈ విరాట్ ఆంజనేయుని నీడలో వారంతా ఆడుతూ పాడుతూ బతికేస్తారని శుక్రవారం పూట రిలీజయ్యే ప్రతి సినిమాతో శుక్రమహాదశ అనుభవిస్తారని ...

... 'భరత్ అను నేను'తో అసెంబ్లీ యోగం పట్టనున్నదని, సి.ఎం కాన్వాయ్ ప్రాప్తించనున్నదని ఇంటెలిజెన్స్ రిపోర్ట్ అందిస్తోంది కిళాంబి. ఎలక్షన్లలో విజయదుందుభి మోగించి విలన్‌ల వీపులు కూడా మోగించనున్నాడని నైజాం–సీడెడ్ గ్రూప్ సంస్థలు చేపట్టిన సర్వేలు చెబుతున్నాయి.

నాని

ఇంతింతై వటుడింతై నాని అంతై అన్నట్టుగా ఈ నాచురల్ స్టార్ నేచర్ ఇచ్చే హిట్స్‌తో మరింత ఎదిగిపోతాడని గ్రహఫలాలు గర్వంగా చెబుతున్నాయి. ఇతడు అజాత శత్రువుగా అందరి ఆదరణ పొందుతాడని ముఖ్యంగా మహిళా ప్రేక్షకులు ఇతడి పక్షంలో శాశ్వత సభ్యత్వం తీసుకుంటారని విళంబి విలాసంగా చెబుతున్నది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో విడుదల కానున్న 'కృష్ణార్జున యుద్ధం' సక్సెస్ బాణాన్ని సూటిగా కొట్టనుందని విళంబి ఇస్తున్న ప్రధాన సంకేతం. చిత్తూరు యాస ప్రేక్షకుల మనసుల్ని చిత్తుచిత్తుగా గెలుచుకుంటుందని కూడా బజ్ అందుతోంది. తెలుగు ప్రాంతాన్ని జయించిన ఈ హీరో త్వరలో తమిళంలో కూడా మరోసారి జెండాను పాతుతాడని ఉగాది పచ్చడి మెచ్చి చెబుతున్న జోస్యం.

ప్రభాస్

రామ్‌చరణ్

అల్లు అర్జున్

... ఈ జులాయి డిజెగా చేసిన అసైన్‌మెంట్ పూర్తిగా సంతృప్తినివ్వక ఈసారి ఏకంగా దేశ సరిహద్దులో శత్రువు తూటాకు ఛాతీని అడ్డుపెట్టే స్థాయికి ఎదగడం అభిలషణీయమని కూడా విళంబి హర్షం వ్యక్తం చేస్తోంది. కన్యారాశిలో పుట్టిన హీరోయి...

... రెండు ఫలితాలు పోటాపోటీగా ఉంటాయని కూడా విళంబి తను అంచనాలతో ఖరారు చేస్తోంది.

ఎన్టీఆర్

ఈ బిగ్‌బాస్ మీద ప్రేక్షకులు వేయి కెమెరాలతో నిఘా పెట్టి ఉన్నారని, తర్వాతి సినిమా విశేషాల కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నారని మేషం మిథునంతో చెప్పగా తెలుస్తూ ఉంది. కొత్త లుక్కుతో, డైలాగ్ కిక్కుతో ఈ యంగ్ టైగర్ తెర మీద గర్జించనున్నారని వృషభం రంకె వేసి మరీ చెబుతోంది. ఈ హీరో కోసం త్రివిక్రమ్ కొత్త పిందెలు, కొత్త పూతలు, సరికొత్త పెన్నులూ వెతుక్కుంటూ అన్వేషణ సాగిస్తున్నాడని కూడా తులా తెచ్చిన తాజా సమాచారం. తంతే గారెల బుట్టలో పడటం ఆనవాయితీయే అయినా ఈ హీరో ఈసారి రెండు గారెల బుట్టల్లో పడ్డాడని త్రివిక్రమ్ తర్వాత రాజమౌళి సినిమాలో నటించబోవడం చిల్లి గారెతో చికెను నంచుకు తిన్నంత మంచి వార్తగా అభిమానులు భావించనున్నారని కూడా ఫలితాలు వెల్లడి చేస్తున్నాయి. ఆరోహణే తప్ప అవరోహణ లేనట్టుగా విళంబి ఈ నందమూరి అందగాణ్ణి అందలం ఎక్కించనున్నదనే వార్త అభిమానులకు నూతన ఉత్సాహం ఇస్తోంది.

సినిమా
సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం
18-3-2018



మూడు కోకిలలు.. ఆరు పాటలు

ప్రతిరోజూ పండగలానే...

– శ్రీరామచంద్ర

ఉగాది అనగానే నాకు గుర్తొచ్చేది ఉగాది పచ్చడి, పిండివంటలు. ఇప్పటివరకు నేను ఎనిమిది భాషల్లో మూడు వందలకు పైగా పాటలు పాడాను. బాలీవుడ్‌లో కూడా చాలా మంచి పాటలు పాడి పేరు సంపాదించాను. ఉగాది అని ప్రత్యేకంగా చెప్పను కాని ప్రతి రోజూ పండగ లాగానే ఉంటుంది. మన తెలుగువారందరూ విళంబి నామ సంవత్సరంలో మంచి విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. రోజూ అందరూ చాలా కష్టపడి పని చెయ్యాలి. నా విషయానికొస్తే నాకైతే ఇంకా అన్ని భాషల్లో పాటలు పాడాలి అని ఉంటుంది. అలాగే నేను నటిస్తానని కూడా అందరికీ తెలుసు. ఇప్పటివరకు మూడు తెలుగు సినిమాల్లో నటించాను. ఇప్పుడు తెలుగులో 'ఉగ్రం' అనే సినిమాలో జేడీ చక్రవర్తి, నేను కలిసి నటిస్తున్నాం. ఈ ఉగాదికి స్పెషల్ ఏంటంటే అమెజాన్ ప్రైమ్‌లో నా కెరీర్‌లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిన 'ద రీమిక్స్' అనే షో ప్రసారమౌతుంది. నాకు చాలా పేరొస్తుందనే గట్టి నమ్మకముంది. వారానికి ఒక షో రిలీజవుతుంది. ఇప్పటివరకు రెండు ఎపిసోడ్స్ ప్రసారం అయ్యాయి. ఇందులో సింగింగ్, డాన్సింగ్‌కి చాలా స్కోప్ ఉంది. హిందీలో మంచి ఆల్బమ్స్ చేస్తున్నాను. వచ్చే ఉగాది లోపు నటుడిగా మంచి అవకాశలొస్తాయని ఆశిస్తున్నా.

బాలీవుడ్‌లో ఎంటరవుతా

– రేవంత్

2017 సంవత్సరానికి సంబంధించిన ఇండియన్ ఐడల్ ట్రోఫీని సొంతం చేసుకున్నా. ఈ టైటిల్‌ను సొంతం చేసుకున్న తర్వాత వచ్చిన మొదటి ఉగాది ఇది. మాది మధ్యతరగతి కుటుంబం. కంబైన్డ్ ఫ్యామిలీ. ఉగాది అనగానే ఉగాది పచ్చడి గుర్తొస్తుంది. ఈసారి పచ్చడి మిస్సవుతానేమో అనుకొన్నాను. కాకపోతే ఈ సంవత్సరం మీ అందరికంటే ముందే నేను ఉగాది పచ్చడి రుచి చూశాను. ప్రస్తుతం నేను అమెరికాలో ఉన్నాను. అమెరికా వెళ్లే ముందే మా అమ్మగారు నాకు ఉగాది పచ్చడి ఇష్టమని ముందే తయారు చేసి రుచి చూపించారు. గతేడాది ఉగాదికి నేను మన రాష్ట్రంలోని తెలుగువారికి మాత్రమే తెలుసు. ఈ ఉగాదికి భారతదేశం మొత్తం తెలుసు. ఎప్పుడైతే నా పేరు పక్కన 'ఇండియన్ ఐడల్' అని చేరిందో అది నా జీవితాన్ని మార్చేసింది. ఉగాది పండగ స్పెషల్ ఏంటంటే మన జీవితంలో ఉన్న అన్ని రుచులు ఈ ఉగాది పచ్చడిలో ఉంటాయి. మనం జీరోలో ఉన్నప్పుడు మనల్ని ఎవరూ పట్టించుకోరు. అలాగే మనం ఏదైనా సాధించగానే అందరూ మనవాళ్ల లాగే మన దగ్గరికి వస్తారు. ఒక్కటి మాత్రం కచ్చితంగా చెప్పగలను. మన కష్టం, మన యాటిట్యూడ్ మాత్రమే మనల్ని మనలా నిలబెడతాయి. అవే మనకెప్పుడూ మనతో పాటు తోడుంటాయి. ఈ ఉగాది సందర్భంగా నేను కొన్ని అనుకొంటున్నాను. అవేంటంటే.. నా సింగింగ్‌తో బాలీవుడ్‌లోకి ఎంటర్ అయ్యి మంచి పేరు తెచ్చుకుంటాను. అలాగే ఇండియన్ మైఖేల్ జాక్సన్ అవుతా. అందరికీ ఉగాది శుభాకాంక్షలు.

అప్పుడే తీపి విలువ తెలుస్తుంది


– కారుణ్య

ఉగాది అనగానే మొదట గుర్తొచ్చేది ఉగాది పచ్చడే. ఎందుకంటే నేను భోజన ప్రియుణ్ణి. అందరూ బతకటం కోసం తింటే నేను మాత్రం తినడం కోసమే బతుకుతాను. కోటి విద్యలు కూటి కొరకే అనే సామెత కూడా ఉంది కదా. మా ఇంట్లో అందరం కలిసి భోజనం చేసేటప్పుడు కనీసం ఫోను కూడా క్యారీ చెయ్యం. ఒక్క ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌ను కూడా మేం డైనింగ్ టేబుల్ దగ్గరికి తీసుకురాం. భోజనం చేసేటప్పుడు మనకు ఇష్టమైన మనుషులతో మంచిగా కబుర్లు చెప్పుకుంటూ భోజనం చెయ్యాలి. ఎందుకు ఫుడ్ గురించి ఇంత మాట్లాడుతున్నానంటే ఉగాది పండగలోని ఆరు రుచులు మన లైఫ్ ఫిలాసఫీని గుర్తు చేస్తాయి. అందులో చేదు రుచిని చూస్తేనే కదా మనకు తర్వాత వచ్చే తీపి విలువ తెలుస్తుంది. 2006 సంవత్సరంలో నేను మొదట ఇండియన్ ఐడల్ గెలిచిన ఉగాదిని ఎప్పటికీ మరచిపోలేను. ఆ ఉగాది నా కెరీర్‌కే మైల్‌స్టోన్ లాంటిది. ఆ తర్వాత ఎన్నో బెస్ట్ ఉగాదులు నన్ను పలకరించినా 2017 ఉగాది మాత్రం చాలా స్పెషల్. ఎందుకంటే ప్రస్తుతం నాకు సింగింగ్ అనేది వృత్తికాదు, ప్రవృత్తి మాత్రమే. నేను గతేడాది నా సొంత యూట్యూబ్ చానల్ని ప్రారంభించింది ఉగాది రోజునే. అదిప్పుడు పదిలక్షల మంది సభ్యులకు చేరువలో ఉంది. నా చానెల్ కోసం యస్పీ బాలసుబ్రమణ్యం లాంటి వారు వీడియోలు చేయటం నా పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నాను. అలాగే గతేడాది ఉగాది నుండి ఈ ఏడాది ఉగాదికి నేను మూడు పెద్ద పనులు ప్రారంభించాను. అవేంటంటే మొదటిది నాకు నేనుగా నా యూట్యూబ్ చానల్ కోసం సంగీతం తయారు చేసుకోవటం, రెండోది మా పెద్దనాన్న వాళ్లు చాలా గొప్ప సంగీత విద్వాంసులు. వారు సొంతంగా తయారు చేసుకున్న లలిత సంగీతాన్ని ఇప్పటివరకు మా ఇంట్లో మేం మాత్రమే పాడుకున్నాం. అవి బయట వారికి తెలియవు. ఇప్పుడు వాటిని యూట్యూబ్ చానల్ ద్వారా ప్రజలకు అందజేయటం. ఇక మూడోది కర్ణాటక సంగీత కచేరీలను కూడా మొదలెట్టాను. సినిమాలు కాకుండా ముచ్చటగా ఈ మూడు పనులను ఉగాది నుండి ఉగాది వరకు అన్నట్టు చేసుకున్నాను. ఈ ఉగాదికి 'సాక్షి' పాఠకులందరూ ఆరు రుచులతో హాయిగా ఉండాలి.


– శివ మల్లాల

నేల టిక్కెట్టు... నంబర్ 420

క్లాసు.. మాసు...ఆడియన్స్ ఎవరైనా రవితేజ సినిమాకు రెడీనే బాసూ! నేల, కుర్చీ, బెంచ్, బాల్కనీ ఇలా వరస పెట్టి టిక్కెట్లు తెగాల్సిందే. థియేటర్స్‌లో ఎంటర్‌టైన్మెంట్ డబుల్.. ట్రిపుల్ అవ్వాల్సిందే. రవితేజ హీరోగా కల్యాణ్ కృష్ణ దర్శకత్వంలో ఎస్‌ఆర్‌టీ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్న సినిమాకు 'నేల టిక్కెట్టు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇందులో మాళవిక శర్మ కథానాయిక. తెలుగువారి తొలి పండగ ఉగాది సందర్భంగా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరి సినిమాలో ఆల్ ఎమోషన్స్ గ్యారంటీ. ఏడాది పిల్లల నుంచి అందరూ ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను చూసి ఫుల్‌గా ఎంటర్‌టైన్ అవుతారని చిత్రబృందం చెబుతోంది. కానీ ఫస్ట్ లుక్‌లో టిక్కెట్ ఖరీదు పది రూపాయాలు అని ఉంది. టిక్కెట్ నంబర్ ఏమో 420 అని ఉంది. మరి.. ఈ 420 బ్యాగ్రౌండ్ ఏంటో తెలియాలంటే ఆడియన్స్ థియేటర్స్‌కి వెళ్లాల్సిందే. ఆల్మోస్ట్ 60 శాతం చిత్రీకరణ పూర్తైంది. ఈ చిత్రాన్ని మే 24న రిలీజ్ చేయాలనుకుంటున్నారు.


రవితేజ

వరుడు అర్జున్.. వధువు?


సుశాంత్

సుశాంత్ కథానాయకుడిగా సిరుని సినీ కార్పొరేషన్ పతాకంపై జస్వంత్ నడిపల్లి నిర్మిస్తున్న చిత్రం 'చి॥ ల॥ సౌ'. ఈ చిత్రం ద్వారా నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రుహాని శర్మ కథానాయిక. ఇవాళ సుశాంత్ పుట్టిన రోజు సందర్భంగా 'వరుడి పేరు అర్జున్.. మరి వధువు పేరేంటి?' అంటూ ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. నిర్మాత మాట్లాడుతూ– ''సుశాంత్ హీరోగా చేస్తున్న ఈ సినిమాతో నిర్మాతగా పరిచయం కావడం ఆనందంగా ఉంది. దర్శకుడు రాహుల్ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. షూటింగ్ కంప్లీట్ చేసుకొని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుతున్నాం. మే 11న ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం'' అన్నారు. ఈ సినిమాకు కెమెరా: యం.సుకుమార్, సంగీతం: ప్రశాంత్ ఆర్. విహారీ.